ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

ర్యాగింగ్‌కు పాల్పడ్డ ఐదుగురు మెడికోలు సస్పెన్షన్ 2

గాజా ఆస్పత్రిపై ఇజ్రాయెల్ మళ్లీ భారీ దాడులు 5

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 206 పేజీలు: 10+4 వెల: 6.50

## ఆక్స్‌ఫర్డ్ స్థాయికి ఉస్మానియా

### వర్సిటీ అభివృద్ధికి నిధులిచ్చేందుకు సిద్ధం

### తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఒయు

### చదువులకే గాక పరిశోధనలకూ వేదిక కావాలి

### కోదండరామ్‌ను 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేస్తా

### రూ.90 కోట్లతో నిర్మించిన వర్సిటీ భవనాలను ప్రారంభించిన సిఎం రేవంత్



సోమవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 25 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీని ఆక్స్ఫర్డ్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామినిచ్చారు. ఉస్మానియా వర్సిటీ అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రెండు అవిభక్త కవలలు లాంటివన్నారు. సోమవారం ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "పీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, జైపాల్ రెడ్డి, ఉస్మానియా వర్సిటీ నుంచి వచ్చిన వారే అన్నారు. తెలంగాణలో ఏదైనా సమస్య వచ్చినా, ఉద్యమానికి పురిటిగడ్డ ఉస్మానియా వర్సిటీయే అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పింది ఉస్మానియానే అన్నారు. శ్రీకాంతాచారి, యాదయ్య తెలంగాణ >>2

## యాచారంలో భూదాన్ భూముల అన్యాక్రాంతంపై సిఎం సీరియస్

### నిజానిజాలపై నివేదిక అందించాలని రెవెన్యూ సెక్రటరీకి ఆదేశం


7

## బిసి కోటాపై ఢిల్లీలో 'న్యాయ సమరం'

### సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో రేవంత్ బృందం భేటీ

### మరికొందరు న్యాయకోవిదులను సంప్రదించే యత్నాలు

### 29న కేబినెట్ భేటీకి నివేదిక: డి.సిఎం భట్టి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి పలువురిని కలిసి కీలక అంశాలపై చర్చించారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది,రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీతో సమావేశం అయ్యారు. సింఘ్వీతో భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు భట్టి విక్రమార్క వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు న్యాయపరంగా ఎటువంటి చిక్కులు లేకుండా చూసేందుకు సలహాలు తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చామన్నారు. అంశంపై అభిషేక్ సింగ్వీతో సమావేశం అయ్యామని తెలిపారు. దేశంలోని అత్యున్నతమైన న్యాయ కోవిదుల ఆలోచనలు తీసుకొని బీసీ రిజర్వేషన్లపై ముందుకు వెళ్లాలని భావిస్తున్నామని చెప్పు కొచ్చారు. అన్ని విషయాలు అభిషేక్ మనుసింఘ్వీకి వివరించామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అభిషేక్ మనుసింఘ్వీ తమకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి వద్ద కూడా న్యాయ సలహా తీసుకుంటామన్నారు. ఈ నెల 29వ తేదీన జరిగే కేబినెట్ >>2





## ప్రధాని మోడీ డిగ్రీ వివాదం

### 'సిఐసి' ఆదేశాలను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ప్రధాని నరేంద్రమోడీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ ఢిల్లీ విశ్వవిద్యాలయానికి కేంద్ర సమాచార కమిషన్ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు పక్కన పెట్టింది. ఈ మేరకు ఫిబ్రవరి 27న రిజర్వ్ చేసిన తీర్పును జస్టిస్ సచిన్ దత్తా నేడు వెలువరించారు. నీరజ్ అనే వ్యక్తి ప్రధాని మోడీ డిగ్రీ వివరాల కోసం సమాచార హక్కు చట్టం కింద సిఐసికి దరఖాస్తు పెట్టారు. ప్రధాని 1978లో బిఏ పూర్తి చేశారు. దీంతో ఆ ఏడాది బిఏ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి రికార్డుల తనిఖీకి 2016 డిసెంబర్‌లో ప్రధాన సమాచార కమిషనర్ అనుమతించారు. దీన్ని డియు సవాల్ చేయగా 2017 జనవరిలో ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. తెలుసుకునే హక్కు కన్నా వ్యక్తిగత గోప్యతా పరిరక్షణ హక్కు మిన్న కాబట్టి సిఐసి ఉత్తర్వును >>2



## అనుమతిలేని కేబుల్‌వైర్లు తొలగించండి

### -హైకోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు25:** అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఇంటర్నెట్, కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్‌టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ క్రమంలో జిహెచ్‌ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. >>2

## విఠల్‌బాయి పటేల్ బాటలో సాగుదాం



### సెంట్రల్ అసెంబ్లీ నిర్వహణలో నేటికీ ఆయనే మార్గదర్శకం

### సుభాష్ చంద్రబోస్‌కు మద్దతుగా అప్పట్లో మేనిఫెస్టోను ఆవిష్కరించిన పటేల్

### ఢిల్లీలో జరిగిన స్పీకర్ల సదస్సులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** భారతదేశ లెజిస్లేటివ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేరు విఠల్ బాయి పటేల్‌ది. 1925 లో భారతదేశ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికైన ప్రథమ భారతీయుడు విఠల్ బాయి పటేల్ అని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు.1925 లో భారతదేశ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్ గా ఎన్నికైన మొదటి భారతీయుడు కీ.శే విఠల్ బాయి పటేల్ సంస్మరణ సందర్భంగా ఢిల్లీ అసెంబ్లీలో జరిగిన రెండు రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో భాగంగా సోమవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రసంగించారు. గుజరాత్‌లోని నడియాడ్‌లో 1873లో జన్మించిన విఠల్ బాయి పటేల్ న్యాయవాద వృత్తిలో కొనసాగి, తదుపరి భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1925లో బ్రిటీష్ వలస పాలనలో భారతీయుడైన విఠల్ బాయి పటేల్ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికవడం మామూలు విషయం కాదన్నారు. విఠల్ బాయి పటేల్ ధైర్యంగా తీసుకున్ననిర్ణయాలు, సెంట్రల్ అసెంబ్లీని సమర్థవంతంగా నడిపించిన తీరు నాటి నుండి నేటి వరకు అసెంబ్లీ స్పీకర్లకు మార్గదర్శకంగా ఉన్నదన్నారు. విఠల్ బాయి స్పీకర్ గా ఉన్నప్పుడే 1929లో భగత్ సింగ్, భటుకేశ్వర్ దత్ వలస పాలనను వ్యతిరేకిస్తూ సెంట్రల్ అసెంబ్లీలో బాంబులు విసిరిన సంఘటన జరిగింది. ఆ సమయంలో చైర్‌లో ఉన్న విఠల్ బాయి పటేల్ సభ్యులు ఆందోళనకు గురవ్వకుండా సమయ స్ఫూర్తిగా వ్యవహరించారని గుర్తు చేశారు. తన నిర్ణయాలను తెలియజేయడంలో విఠల్ బాయి పటేల్ నిక్కచ్చిగా వ్యవహరించేవారు. ప్రపంచ దేశాలనాయకులతో కలిసి నేతాజీసుభాష్ చంద్రబోస్‌కు మద్దతుగా బోస్ పటేల్ మేనిఫెస్టో >>2

## జాతీయ అవార్డులకు తెలంగాణ, ఎపి టీచర్ల ఎంపిక

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 25:** సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో అందజేసే జాతీయ ఉపాధ్యాయ అవార్డులను కేంద్ర విద్య శాఖ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 45 మందిని జాతీ ఉపాధ్యాయ అవార్డులకి ఎంపిక చేశారు. వారిలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన వారు ఇద్దరూ కూడా మహిళలే కావడం విశేషం. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ ఉపాధ్యాయ అవార్డుకి మారం పవిత్రను ఎంపిక చేశారు. మారం పవిత్ర సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులో స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ)గా విధులు నిర్వహిస్తున్నారు. తన బోధనా సామర్థ్యంతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశేష ప్రతిభను కనబరచడంతో.. జాతీయ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపిక చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి విశాఖపట్నం జిల్లాకఇ పండిట్ నెహ్రూ ఎంపిఎల్ హైస్కూల్‌లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ మాడబత్తుల తిరుమల శ్రీదేవిని జాతీయ ఉపాధ్యాయ అవార్డుకి >>2

## సిట్ నోటీసులిస్తే హాజరుకావాల్సిందే..

### ప్రభాకర్‌రావుకు 'సుప్రీం' ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇస్తే సిట్ ముందు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు హాజరు కావాల్సిందేనని, విచారణకు సహకరించాలని ఆదేశించింది. మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకరరావు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టుకుతెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూత్ర, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు చెప్పారు.అయితే ఎన్నిసార్లు పిలిచినా తన క్లయింట్ దర్యాప్తునకు హాజరైనట్లు ప్రభాకరరావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు కోర్టుకు వెల్లడించారు. ఇదిలావుంటే ప్రభాకర్‌రావు ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని ప్రభుత్వ తరపు న్యాయవాది లూత్ర చెప్పారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని తెలిపారు. ప్రభాకరరావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, అందులో ఎలాంటి డేటా లేకుండా చేశారని చెప్పారు. వాదనలు విన్న జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం కేసు విచారణను నాలుగు వారాలపాటు వాయిదా వేసింది. ప్రభుత్వం మారిన తర్వాత ఇవన్నీ బయటకు వచ్చాయి కదా అని జస్టిస్ నాగరత్న అన్నారు. ప్రభాకరరావు దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని మరోసారి ఆదేశించారు. దర్యాప్తు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మరో నాలుగు వారాల సమయం ఇచ్చారు

## కొండాపూర్‌లో రేవ్ పార్టీ భగ్నం

### గచ్చిబౌలి పోలీసులు, ఈగల్ టీమ్ దాడుల్లో ఆరుగురి అరెస్టు

### 20 గ్రాముల కొకైన్, 20 గ్రాముల ఎసాస్టీ పిల్స్, 3 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం

### డ్రగ్స్ సరఫరాదారులను పరిచయం చేసిన రాజమండ్రి డిప్యూటీ తహశీల్దార్





అరెస్టు చేసిన రేవ్ పార్టీ నిందితులు. మీడియాతో డిసిపి వినీత్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 25 ప్రభాతవార్త:** నగరంలో మరో డ్రగ్స్ పార్టీ గుట్టు రట్టయ్యింది. తెలంగాణ ఈగల్ టీమ్, గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి కొండాపూర్‌లో ఓ రేవ్ పార్టీని భగ్నం చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి నగరంలో ఓ సర్వీస్ అపార్టుమెంటులో నిందితులు రేవ్ పార్టీ నిర్వహిస్తున్నారు. ఈ రేవ్ పార్టీ మీద దాడులు చేసిన పోలీసులు మొత్తం 6గురిని అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 20 గ్రాముల కొకైన్, 20 గ్రాముల ఎసాస్టీ పిల్స్, 3 గ్రాముల ఎండిఎంఏను స్వాధీనం చేసుకున్నారు. వీరికి బెంగళూరుకు చెందిన రాహుల్ అనే సరఫరాదారుడు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించగా, రాహుల్ పరారీలో ఉన్నాడు. రాజమండ్రికి చెందిన ఓ డిప్యూటీ తాహశీల్దార్ నిర్వహించిన రేవ్ పార్టీలతో ఈ రాహుల్ వీరికి పరిచయం అయినట్లు పోలీసులు గుర్తించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు >>2



## హ్యామ్ రోడ్లకు సత్వర చర్యలు

### వెనుకబడిన జిల్లాలకు తొలి ప్రాధాన్యం

### వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకోసం సిఎంను రూ.100 కోట్లు అడుగుతా

### ట్రిబులార్‌కోసం భూమికోల్పోయిన వారి ఖాతాల్లో వెంటనే డబ్బు జమ

### సమీక్షలో ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 25,ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాల వారీగా తుది హ్యామ్ ప్రపోజల్స్ రూపొందించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.సోమవారం నాడు ఎర్రమంజిల్ ఆర్ అండ్ బి కార్యాలయంలో శాఖపై సుదీర్ఘంగా నాలుగు గంటలకు పైగా మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,ఆర్ అండ్ బి సి.ఈ లు జయ భారతి,మోహన్ నాయక్, రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్ అన్ని జిల్లాల ఎస్.ఈ లు,ఈ.ఈ లు పాల్గొన్నారు.గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన వెనుక బడిన జిల్లాలకు హ్యామ్ లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. హ్యామ్ రోడ్ల కోసం కొత్తగా భూ సేకరణ అవసరం లేదు కాబట్టి అదనపు భారం ఏమి ఉండదని మంత్రి పేర్కొన్నారు.ట్రాఫిక్ ఉన్న రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. హ్యామ్ ప్రపోజల్స్‌లో 10కి.మీ పైగా ఉన్న రోడ్లను తీసుకోవాలని.. కనెక్టివిటీ కారిడార్‌ను డెవలప్మెంట్ చేసే విధంగా ఉండాలని సూచించారు.దీంతో రూరల్ తెలంగాణ సోషియో ఎకనామిక్ యాక్టివిటీ >>2



## రూర్కీ ఐఐటికి 'మేడిగడ్డ' కొత్త డిజైన్ బాధ్యత!

### రేడియో సెన్సారింగ్‌తో ప్రాజెక్టు పునాదుల్లోని గోతులపై అధ్యయనం

### పర్యవేక్షణ నుంచి తప్పుకొన్న సిడిఒ

### ఇక మరింత క్షుణ్ణంగా పరీక్షలు చేసే అవకాశం

**హైదరాబాద్ ఆగస్టు 25,ప్రభాతవార్త:** నిజాంసాగర్ వంటి ప్రాజెక్టులకు డిజైన్లు ఇచ్చిన సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ ప్రతిష్ఠ కాళేశ్వరం ప్రాజెక్టువైఫల్యం కారణంగా మసకబారడంతో మేడిగడ్డ పునర్వ్యస్థీకరణ రూపరచన (రీహాబిలిటేషన్ డిజైన్) ఐఐటీ రూర్కీకి ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఐఐటీ రూర్కీతో గతంలో ఎల్అండ్‌టి ఇన్వెస్టిగేషన్ చేయించగా ఎన్‌డిఎస్ఎ దానిని ప్రామాణికంగా తీసుకోలేదు.ఐఐటీ రూర్కీకి పునర్వ్యస్థీకరణ రూపరచన అప్పగిస్తూ లేఖ రాయాలని నిర్ణయించడంతో ఎన్‌డిఎస్ఎ వైఖరి ఎలా ఉంటుందో అని నీటిపారుదలశాఖ ఇంజనీర్లు అనిశ్చితి నెలకొంది. రూర్కీ ఐఐటీతో కలిసి సిడిఒ కూడా పనిచేస్తుందని ప్రభుత్వంలోని ఒక అధికారి తెలిపారు. తొలుత ఎన్‌డిఎస్ఎ >>2



న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహించిన కిసాన్ మహాపంచాయత్‌కు హాజరైన రైతులు

## సిఎంతో అభిప్రాయ భేదాలు నిజమే: రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 25,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు కొన్ని విషయాల్లో అభిప్రాయ భేదాలు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, పార్టీలో చీలిక తీసుకువచ్చే ఆలోచన తనకు లేదని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు చెందిన ఇరువైఐదు మంది ఎమ్మెల్యేలతో రహస్యంగా సమావేశమయ్యానంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలు తనను మామూలుగానే కలిశారని, దానిని ఒక సమావేశంగా చిత్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ వార్తలను ఆయన పూర్తిగా ఖండించారు. పార్టీకి నష్టం కలిగించే పనులు తాను చేయబోనని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో రేవంత్ రెడ్డి పనితీరుపై రాజగోపాల్ రెడ్డి బహిరంగంగానే కొన్ని విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన రహస్య భేటీ నిర్వహించారనే వార్తలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపాయి.
మరోవైపు, బిజెపి నేత ఈటల రాజేందర్‌తో కలిసి రాజగోపాల్ రెడ్డి కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ఊహాగానాలు కూడా మీడియాలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యేలతో సమావేశం వార్త బయటకు రావడంతో ఆ ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్టయింది. అయితే, రాజగోపాల్ రెడ్డి స్వయంగా ఈ ప్రచారాన్ని కొట్టిపారేయడంతో ప్రస్తుతానికి ఈ చర్చకు తెరపడినట్లయింది. అయినప్పటికీ, అధికార పార్టీలో ఒక సీనియర్ ఎమ్మెల్యేపై ఇలాంటి వార్తలు రావడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

## తెలంగాణ, ఎపి టీచర్ల ఎంపిక

>> కేంద్రం ఎంపిక చేసింది. జాతీయ ఉపాధ్యాయ అవార్డులు-2025కి ఎంపికైన వారి అవార్డు ప్రదానోత్సవాన్ని సెప్టెంబర్ 5న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అందించనున్నారు. ప్రతి అవార్డుకు మెరిట్ సర్టిఫికెట్‌తోపాటు రూ. 50,000/ నగదు బహుమతి, వెండి పతకం ఇవ్వనున్నారు. జాతీయ ఉపాధ్యాయ అవార్డుక ఎంపికైన వారు సెప్టెంబర్ 3న ఢిల్లీ చేరుకోవల్సి ఉంటుంది. వారికి 5న అవార్డును ప్రధానం చేస్తారు. తిరిగి వారు సెప్టెంబర్ 6న తమ స్వస్థలకు వెళ్లడానికి అనుమతి ఇస్తూ కేంద్ర విద్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ ఉపాధ్యాయ అవార్డులు 2025 విజేతలను ప్రకటించింది. ప్రతి సంవత్సరం ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులు దేశ వ్యాప్తంగా ఉన్న విశిష్ట ఉపాధ్యాయులకు ప్రధానం చేయబడతాయి. పాఠశాల విద్యలో అసాధారణ కృషి, బోధనా విధానాలలో ఆవిష్కరణలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విశేషంగా సహకరించిన ఉపాధ్యాయులను ఈ అవార్డుల ద్వారా గౌరవిస్తారు. తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా, రాష్ట్రం నుండి ఎంపికైన 6 నామినేషన్లలో మారం పవిత్ర ఉపాధ్యాయురాలు జాతీయ ఉపాధ్యాయ అవార్డు 2025 కోసం ఎంపికయ్యారు. మారం పవిత్ర, జెడ్పీహెచ్ఎస్, పెన్పహాడ్, సూర్యాపేట జిల్లా వారి అంకితభావం, సృజనాత్మకత, నాణ్యమైన విద్యపట్ల కట్టుబాటుతో రాష్ట్రానికి గౌరవం తెచ్చినందుకు, తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తోంది. ఈ అవార్డులు అధికారికంగా 2025 సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానం చేయబడతాయి. భారత రాష్ట్రపతి అవార్డులను అందజేస్తారు. ఉపాధ్యాయురాలి ఎంపిక, రాష్ట్రం నాణ్యమైన విద్యను బలోపేతం చేయాలనే కట్టుబాటును ప్రతిబింబిస్తుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## బిసి కోటాపై ఢిల్లీలో 'న్యాయ సమరం'

>> సమావేశంలో తమ నివేదికను కేబినెట్ ముందు పెడతామని వెల్లడించారు. అలాగే కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమ్యారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కోశాధికారి అజయ్ మాకెన్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ ఈ నెల 26న(మంగళవారం) బీహార్‌లో పాదయాత్ర చేపట్టనున్నారు. ఓట్ చోర్ .. గద్దీ చోడ్ పేరిట ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు మంగళవారం ఢిల్లీ పర్యటన ముగించుకుని బిహార్‌కు వెళ్లనున్నారు. బిసి రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి సోమవారం ఢిల్లీలో ప్రముఖ న్యాయనిపుణులతో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా న్యాయ కోవిదులతో చర్చించేందుకే వెళ్లారు.
కాగా, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబరు మొదటి వారంలో షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉంది. ఆగస్టు 29న మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించే వీలుంది. ఈ నిర్ణయం ఆధారంగా ఎన్నికల సంఘం సెప్టెంబరు తొలి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి, నెలాఖరులోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. శనివారం నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) భేటీలో మూడు ప్రత్యామ్నాయాలపై చర్చించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు లేదా తర్వాత తెచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఇది జరిగే అవకాశం తక్కువగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు సీట్లు కేటాయించేలా నిర్ణయం తీసుకొని ఎన్నికలకు వెళ్లేందుకు న్యాయ నిపుణులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సిఎం రేవంత్ 3 ప్రత్యామ్నాయాలను నేతల ముందుంచినట్లు తెలిసింది. బిల్లుకు, ఆర్డినెన్‌కు ఆమోదం లభించే అవకాశం కనిపించనందున కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించి ఎన్నికలకు వెళ్లడం, రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లడం లేదా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేవరకు ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేయడం అనే ప్రతిపాదనలు కమిటీ ముందు ఉంచారు. కాగా రిజర్వేషన్లపై జీవో ఇస్తే ఎవరు కోర్టుకు వెళ్లినా ఆగిపోయే అవకాశం ఉందని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే వరకు ఆగాలంటే స్థానిక సంస్థలకు నిధుల సమస్య, పాలకవర్గాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. దీనిపై మంత్రులు, ముఖ్యనాయకులు తమఅభిప్రాయాలుచెప్పినట్లు తెలిసింది.

## ప్రధాని మోడీ డిగ్రీ వివాదం

>> కొట్టివేయాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ప్రధాని మోడీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించడానికి యూనివర్సిటీ సిద్ధంగానే ఉన్నా ఆర్టిఐ కింద ఈ వివరాలను అపరిచితులతో పంచుకునేందుకు సుముఖంగా లేదని తెలిపారు. విద్యార్థుల రికార్డులకు తాము సంరక్షణదారులమని ఇతరుల ఆసక్తిని తృప్తి పరిచేందుకు ఆ రికార్డులను ఆర్టిఐ కింద బయటపెట్టాల్సిన అవసరంలేదని డియు పేర్కొంది.

## హ్యామ్ రోడ్లకు సత్వర చర్యలు

>> పెరుగుతుందన్నారు. హ్యామ్ లో సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్..డబుల్ లేన్ నుండి పేవుడ్ షోల్డర్స్ (10 మీటర్ల) రోడ్డు..ట్రాఫిక్ ఎక్కువ ఉన్న ఫోర్ లేన్ రోడ్స్ కొన్ని హ్యామ్ లో తీసుకుంటామన్నారు. దాదాపుగా 4వేల కి.మీ రోడ్లు రెన్యువల్ చేస్తామన్నారు. కొత్త ఇన్ఫ్రా పెంచడంతో పాటు పాత రోడ్ల మెయింటెనెన్స్, బలోపేతం చేస్తామని వివరించారు. దీంతో పాటు అధిక వర్షాల వల్ల పూర్తిగా దెబ్బతిన్న రోడ్ల కోసం అత్యవసరంగా 100కోట్లు రిలీజ్ చేయమని సిఎం రేవంత్ రెడ్డి నీ కోరుతానని మంత్రి చెప్పారు. ఫీల్డ్ నుండి పూర్తి వివరాలు తెప్పించాలని సి.ఈ మోహన్ నాయక్ ను మంత్రి ఆదేశించారు. వచ్చే రెండు సంవత్సరాలలో హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి, ప్రధాన బిల్డింగ్స్ అన్ని పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు నార్త్ పార్ట్ భూ సేకరణలో భూమి కోల్పోయిన వారి ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు.

## అనుమతిలేని కేబుల్‌వైర్లు తొలగించండి

>> దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరఫు న్యాయవాది కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

26-08-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
తదియ మ.1.57
హస్త పూర్తి
వర్జ్యం : మ.1.01-2.46
దు.ఉ.8.24-9.14, 2) రా.11.27-12.17
శుభసమయం:ఉ.5.30-9.30, సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. కుటుంబసమస్యల నుండి బయటపడతారు.

**వృషభం:** ఉద్యోగంలో మార్పుల వెను వెంటనే ఫలితాలు ఇవ్వకపోయినా భవిష్యత్తులో కలిసివస్తుంది.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. సోదరుల నుండి విలువైన సమాచారం.

**కర్కాటకం :** సంతాన విద్యా విషయంలో బాధ్యతాయుతంగా మసలుతారు. వస్తు లాభం.

**సింహం:** ఊహించని పరిణామాలు కుటుంబంలో కలతలు సృష్టిస్తాయి. వాహన సౌఖ్యం.

**కన్య :** సన్నిహితులతో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలు మినహా ఇతర వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** ఉద్యోగపరంగా కొన్ని ఒడిదుడుకులు సంభవం. ఋణాలు తీరి కొంత ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** పెద్దల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుదతారు. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

**మకరం:** జీవిత భాగస్వామి సహకారం మీకు మనోధైర్యాన్నిస్తుంది. వాహనయోగం.

**కుంభం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలను శ్రమించి సాధిస్తారు.

**మీనం :** అయిష్టంగా కొన్ని కార్యక్రమాలు చేయవలసి రావడం కొంత ఇబ్బందికి లోనుచేస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూర్కీ ఐఐటికి 'మేడిగడ్డ' కొత్త డిజైన్ బాధ్యత!

>> సూచనలకు అనుగుణంగా మేడిగడ్డ బ్యారేజి పునరుద్ధరణకు సిడిఓ బాధ్యత అప్పగించగా క్షేత్రస్థాయి నుంచి అవసరమైన డేటా, ఇతర సమాచారం రాదని, డిజైన్లలో సమస్యలు వస్తాయని భావించిన సిడిఓ బ్యారేజీల పునర్వ్యవస్థీకరణ రూపరచన తాము చేయలేమని అశక్తత వ్యక్తం చేస్తూ వచ్చింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సిడిఓ నే డిజైన్లు రూపొందించాలని స్పష్టం జూలై 14న జరిగిన సమీక్షలో ఆదేశాలు జారీచేశారు. కొద్ది రోజుల క్రితం సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీఓ) మాత్రమే బ్యారేజీల పునరావాస డిజైన్ బాధ్యత తీసు కోవాలని నీటిపారుదలశాఖ ఉన్నతస్థాయిలో నిర్ణయం తీసుకుంది. దీనితో విధిలేక సిడిఓ బాధ్యతలు తీసుకొనడానికి దిగివచ్చింది. మేడిగడ్డ బ్యారేజికి సంబంధించి పదిరకాల సమాచారం అడిగింది. ఏడో బ్లాక్ పునరుద్ధరణకు వీలుకానీ, నష్టం వాటిల్లిందని గేట్ల నిర్వహణ ఏడోబ్లాకును వాడరాదని ఎన్‌డిఎస్ఎ సూచనలు చూపుతూ సిడిఓ సిఇ ఉటంకిస్తూ ఈ బ్లాకును సురక్షితంగా తొలగించడానికి అనుభవంకలిగిన ఏజన్సీతో బాగుచేయాలని సూచించింది. దీనికి తగ్గట్లుగా పునరావాస డిజైనర్ కోసం ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీరించడానికి ముసాయిదాను సీడీవో తయారు చేసింది. ఇన్వెస్టిగేషన్స్, ఫీల్డ్ డేటా, ఇలా అన్నింటికీ రిహాబిలిటేషన్ డిజైనర్ ఉండాలని, దీనికి తగ్గట్లుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన హైడ్రాలిక్‌స్ట్రక్చరల్, హైడ్రాలిక్ మెకానికల్, జియోటెక్నికల్, జియో ఫిజికల్ హైడ్రాలిక్ మోడలింగన ఆధారంగా పరీక్షలు చేయడానికి వివరాలు ఇవ్వాలని కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్‌ను కోరడంతో పాటు డిజైనర్‌కు ఉండాల్సిన అర్హతలతో ముసాయిదా తయారుచేసి ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు పంపింది. ఈ నెల 5న నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ కు సిడిఓ చీఫ్ ఇంజినీర్ లేఖ కూడా రాశారు. దీని ప్రకారం సిడిఓ పర్యవేక్షణలోనే రిహాబిలిటేషన్ డిజైన్ ను ఎంపికైన సంస్థ రూపొందించాల్సి ఉంటుంది. దీని ప్రకారం సీడీఓ పర్యవేక్షణలోనే పునరావాస డిజైన్ ను ఎంపికైన సంస్థ రూపొందించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ జరుగుతున్న సమయంలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మేడిగడ్డ సహా కాళేశ్వరం బ్యారేజీల విషయంలో సిడిఓ విశ్వసనీయత దెబ్బతినింది. వీలైనంత త్వరగా ఈ విభాగంలో సంస్కరణలు తీసుకురావాలి. అధునాతన సాంకేతికత, మానవ వనరులను సమకూర్చుకోవాలి. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసుకోవాలి. ఐఐటీలు, ఎన్ఐటీల నుంచి నీటిపారుదల శాఖలోకి వచ్చిన ఇంజినీర్లను ఈ విభాగంలోకి తీసుకోవాలి. సర్వీసులో ఉన్న, పదవీ విరమణ చేసిన నిపుణులనూ నియమించుకోవాలి అని అనడం తో నీటిపారుదలశాఖ సిడిఓకు బదులు మరో నిర్ణయం తీసుకుంది. రిహాబిలిటేషన్ డిజైనర్ సంబంధం లేకుండా నేరుగా ఐఐటీ రూర్కీకి ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయాన్ని తెరపైకి తీసుకొచ్చినట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగి ఏడో బ్లాక్ దెబ్బతిన్నప్పుడు ఐఐటీ రూర్కీతోనే నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ అధ్యయనం చేయించింది. బ్యారేజీ గేట్ల నుంచి దిగువకు నీరు దూకి ఎగిరిపడే వేగంలో తేడా ఉందని పేర్కొన డంతో పాటు దిగువన స్టిల్లింగ్ బేసినన్ను విస్తరించాల్సి ఉందని ఐఐటీ రూర్కీ సూచించింది. అయితే నీటిపారుదల శాఖతో సంబంధం లేకుండా నిర్మాణ సంస్థ చేయించిన అధ్యయనాన్ని పరిగణనలోకి తీసుకోవడా నికి నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీనిరాకరించింది. ఆ తరువాత ఎన్డీఎస్ఏ సూచించిన సంస్థలతో నీటిపారుదల శాఖ అధ్యయనం చేయించింది. ఆ ఫలితాల ఆధారంగా ఇన్వెస్టిగేషన్, డిజైన్, నాణ్యత, నిర్వహణ ఇలా అన్నింటిలోనూ లోపాలు జరిగినట్లు ఎన్డీ ఎస్ఏ తుదినివేదికలో వివరించింది. మరికొన్ని పరీక్షలు చేయాలని, ప్రత్యేకంగా రిహాబిలిటేషన్ డిజైనర్‌ను ఎంపిక చేసి కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని సూచించింది. దీనిపై కాంట్రాక్టర్లతో నీటిపారుదలశాఖ చర్చించినపుడు తొలుత డిజైనర్ను ఎంపిక చేయాలని సూచించారు. ఎన్డీఎస్ఏ సూచించిన ఇన్వెస్టిగేషన్ కు అయ్యే వ్యయం, పునరుద్ధరణ పనులతో తమకుసంబంధం లేదని వారు పేర్కొనడంతో నీటిపారుదల శాఖే నిధుల్ని విడుదల చేసింది. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుపై ఎవరికీ స్పష్టత లేకుండా పోయింది. మేడిగడ్డ పునాదుల కింద అనేక గోతులు ఉన్నాయని ఎన్‌డిఎస్ఎ నివేదికలో ఉన్నాయి. రేడియో సెన్సారింగ్ విధానంతో పునాదుల్లో కయ్యలపై అధ్యయనం చేయకుండా పునర్వ్యవస్థీకరణరూపకల్పనలు ఎన్ని ఇచ్చినా వ్యర్థమని అంటున్నారు. మరికొంతమంది కేవలం ఏడవ బ్లాక్ మాత్రమే బలహీనంగా ఉందని మిగితా బ్లాక్స్ బాగున్నాయని చెబుతూ ప్రజలను అనిశ్చితికి గురిచేస్తున్నారు.

## ఆక్స్‌ఫర్డ్ స్థాయికి ఉస్మానియా

>> కోసం అమరులయ్యారు. ఈ వర్సిటీ ఐపీఎస్, ఐఏఎస్లను అందించిన గొప్ప చరిత్ర ఉందన్నారు. వందేళ్లలో ఓయూకు వీసీగా దళితుడిని నియమించింది తానేనన్నారు. గత పాలకులు కుట్రపూరితంగా ఓయూను నిర్వీర్యం చేయాలని చూశారని ఆరోపించారు. యువ నాయకత్వం రాష్ట్రానికి అవసరం ఉందన్నారు. దేశానికి అతిపెద్ద సంపద యువతే అన్నారు. యువత డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడొద్దన్నారు. విద్యార్థులకు నేను ఇచ్చేది నాణ్యమైన విద్య మాత్రమే. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. నేను సీఎం అయ్యాక సామాజిక బాధ్యతగా వర్సిటీలకు వీసీలను నియమించానని చెప్పారు. ఉస్మానియా వర్సిటీ చదువులకే కాకుండా పరిశోధనలకు వేదిక కావాలన్నారు. విద్యార్థుల కోసం పని చేయని వారిని వ్యతిరేకించండన్నారు. డిసెంబర్ లో ఆర్ట్స్ కళాశాల వద్ద సభ పెడితే నేను వస్తా. అన్ని మంజూరు చేస్తానని చెప్పారు. తాను వచ్చే సమయంలో ఓ.యూలో ఒక్క పోలీసును కూడా క్యాంపస్ లో ఉంచొద్దని ఇప్పుడే డీజీని ఆదేశిస్తున్నట్లు చెప్పారు. ఒక వేళ విద్యార్థులు నన్ను అడ్డుకొని ప్రశ్నిస్తే చిత్తశుద్ధితో సమాధానం చెబుతానన్నారు. ఉస్మానియా వర్సిటీని ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. సకల వసతులు చేకూర్చేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయండని అధికారులను ఆదేశించారు. అందుకోసం నిపుణులతో కమిటీ వేయాలని, నిధులు సమకూర్చేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కొంత మంది నాయకులకు పదవులు పోయాయన్న అవేదన ఉందన్నారు. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది వాళ్ల ఉచ్చులో మీరు పడొద్దని సమస్య ఉంటే మాకు చెప్పాలను సూచించారు. కోదండరాంపై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవితొలగించారని ఆరోపించారు. ఆయనకు తిరిగి 15 రోజుల్లో ఎమ్మెల్సీగా చేస్తానన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారని ఆరోపించారు. ఇక్కడ సింహాలు, ఏనుగులు లేవని మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయన్నారు. వారు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారన్నారు. వారు మల్లి వస్తే ఓ.యూను ఉండనివ్వరని ఆరోపించారు. ఓ.యూను అభివృద్ధి చేసే భాధ్యత నాది అన్నారు. విసి.ప్రొ.కుమార్ మొలుగరం మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా సీఎం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రాకతో అక్కడ కాస్తంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పనులను కొందరు వ్యతిరేకిస్తున్న క్రమంలో పోలీసులు అక్కడ భారి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకటర్, అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, నగర పోలీస్ కమీషనర్ సీవీ.ఆనంద్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణ, కమాషనర్ కాలేజీయేట్ ఆఫ్ ఎడ్యూకేషన్ దేవసేనాతో పాటు పలువురు విద్యార్థులు, అద్యాపకులు పాల్గొన్నారు.



న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సోమవారం ఫిజి ప్రధాన మంత్రి సితివేని లిగమమడ రబుక, ప్రధాని మోడీ సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకొంటున్న ఇరు దేశాల అధికారులు

## కొండాపూర్‌లో రేవ్ పార్టీ భగ్నం

>> సంబంధించిన వివరాలను సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ డిసిపి వినీత్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈస్ట్ గోదావరి జిల్లా రావులపాలెంకు చెందిన తేజ(28) నగరంలోని ప్రగతినగర్‌లో క్లౌడ్ కిచెన్ బిజినెస్ చేస్తున్నాడు. ఈస్ట్ గోదావరి పరిధిలోని జొన్నాడకు పౌల్ట్రీ ఫాం వ్యాపారి విక్రం నగరానికి వచ్చి శేరిలింగంపల్లిలో నివాసం ఉంటున్నాడు. రాజమండ్రికే చెందిన మన్నే నీలిమా(41) నగరానికి వచ్చి నార్సింగిలో నివాసం ఉంటుంది. కాగా వీరు ముగ్గురు స్నేహితులు. వీరు గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న సమయంలో అక్కడ రేవ్ పార్టీలకు వెళ్లి డ్రగ్స్ తీసుకోవడం అలవాటు చేసుకున్నారు. రాజమండ్రిలో ఉన్న మణిదీప్ అనే డిప్యూటీ తాహాశీల్దార్ అక్కడ తరచూ నిర్వహించే రేవ్ పార్టీలకు వీరు వెళ్లే వారు. మణిదీప్ బెంగళూరు, గోవాలలో సైతం డ్రగ్స్ పార్టీలు నిర్వహించగా, గోవాలో 2023లో నిర్వహించిన డ్రగ్స్ పార్టీకి వీరు ముగ్గురు వెళ్లారు. అక్కడ వీరికి డ్రగ్స్ సప్లయర్ రాహుల్ పరిచయం అయ్యాడు. రాహుల్‌తో పరిచయం పెంచుకున్న వీరు నేరుగా డ్రగ్స్ తెప్పించుకునే వారు. ఈ క్రమంలో తేజ, విక్రమ్, నీలిమాలు నగరానికి మకాం మార్చి ఇక్కడ పలు ప్రాంతాల్లో సర్వీస్ అపార్టుమెంట్లలో గదులు తీసుకున్నారు. అందులో తరచూ డ్రగ్స్ పార్టీలు చేసుకునే వారు. చర్మం ప్రకాశించేందుకు వాడే గ్లుటాథోన్ విటమిన్ ఇంజక్షన్లు వాడే అలవాటు తేజాకు ఉంది. నగరంలో వీటి ధర 40వేలు ఉండగా, బెంగళూరులో 11వేలకే దొరుకుతున్నాయి. దీంతో గ్లుటాథోన్ ఇంజక్షన్లను ఆర్డర్ చేసి వాటి మాటున బెంగళూరులో ఉండే రాహుల్ డ్రగ్స్‌ను తేజాకు సరఫరా చేసేవాడు. ఈ క్రమంలో కొండాపూర్‌లోని రాజేశ్వరీ నిలయం సర్వీసు అపార్టుమెంటులో గదులు తీసుకున్న వీరు రేవ్ పార్టీ కోసం పథకం వేశారు. వీరికి బెంగళూరులో ఉంటూ ఇంజనీరింగ్ చదువుతున్న చందన్(20)తో డ్రగ్స్ ఇచ్చి రాహుల్ పంపించాడు.
అనంతరం ఈనెల 24వ తేదీన తేజ, విక్రమ్, నీలిమలతో పాటు కొండాపూర్‌లో వైన్ షాపు యజమాని పురుషోత్తంరెడ్డి(36), సైబర్ మిడోస్‌లో నివాసం ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భార్గవ్(31)లు కలిసి సర్వీసు అపార్టుమెంటులో రేవ్ పార్టీ చేసుకుంటున్నారు. వీరికి రాహుల్ పంపించిన డ్రగ్స్‌ను చందన్ సరఫరా చేశాడు. ఈ రేవ్ పార్టీ మీద సమాచారం అందుకున్న తెలంగాణ ఈగల్ టీమ్, గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి పార్టీని భగ్నం చేశారు. పార్టీలో ఉన్న తేజ, విక్రమ్, నీలిమా, పురుషోత్తంరెడ్డి, భార్గవ్‌లతో పాటు డ్రగ్స్ రవాణా చేసిన చందన్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరిని అరెస్టు చేసి 20 గ్రాముల కొకైన్, 20 గ్రాముల ఎసాస్టీ పిల్స్, 3 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ పరఫరా చేసిన రాహుల్, రాహుల్‌ను పరిచయం చేసిన డిప్యూటీ తాహశీల్దార్ మణిదీప్‌లుపరారీలో ఉన్నారు. పట్టుబడిన విక్రమ్ మీద గతంలో పలు కేసులు నమోదయ్యాయని డిసిపి తెలిపారు. సమావేశంలో ఏసిపి శ్రీధర్, గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ హాబీబుల్లాఖాన్‌లు పాల్గొన్నారు.

## విఠల్‌బాయి పటేల్ బాటలో సాగుదాం

>> ను ధైర్యంగా ఆవిష్కరించారు. రాష్ట్రాల శాసన సభాపతులుగా విఠల్ బాయి పటేల్ ఘనమైన వారసత్వాన్ని, విలువలను మనం కొనసాగించాలని చెప్పారు. విఠల్ బాయిని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సంక్షమానికి అనుగుణంగా పనిచేస్తున్నదన్నారు. అధికార పక్షంతో పాటుగా ప్రతిపక్షాల సభ్యులు కూడా స్వేచ్ఛగా మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. విఠల్ బాయికి ఘనంగా నివాళులర్పిస్తూ వారి బాటలో మనమందరం పునరంకితం అవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ భవనంలో జరిగిన రెండు రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా రాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విందులో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తా దంపతులు కూడా పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడ్డ ఐదుగురు మెడికోలు సస్పెన్షన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కు పాల్పడిన హౌస్ సర్జన్లు ఐదుగురిపై ఆరు నెలలపాటు సస్పెన్షన్ వేటు పడింది. ఇప్పటికే ర్యాగింగ్‌కు పాల్పడిన వైద్య విద్యార్థులపై బాధితులు రాహుల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజామాబాద్ వన్ టౌన్ లో పోలీస్ కేసు నమోదు అయింది. ర్యాగింగ్ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో దిద్దుబాటు చర్యలో భాగంగా యాంటీ ర్యాగింగ్ కమిటీ భేటీ అయింది. అదనపు కలెక్టర్ అంకిత్, అదనపు డీసీపీ బస్వారెడ్డి , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఈ మేరకు సమావేశం జరిగింది. ఇందులో ర్యాగింగ్‌కు పాల్పడిన ఐదుగురు మెడికోలను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంనుంచి శాశ్వతంగాబయటకు పంపించేందుకు చర్యలు చేపట్టారు. పోలీసుల నివేదికఆధారంగా భవిష్యత్తులో తుదినిర్ణయాన్ని తీసుకుంటామని ప్రిన్సిపల్ కృష్ణమోహన్ పేర్కొన్నారు.

## రేవంత్‌పై ఈగ వాలకుండా బిజెపి కాపాడుతోంది: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** రాష్ట్రంలో యూరియా కొరత ఒకవైపు ఉంటే, రేవంత్ రెడ్డి మరోవైపు సినిమా వాళ్లతో సమావేశాలు పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. యూరియా కొరతకు ఆపరేషన్ సింధూర్ కారణమని బీజేపీ ఎంపీలు చెబుతున్నారు. అందుకే చైనా నుంచి ఎరువులు రాలేదని అంటున్నారట. అసలు మనకు చైనాతో యుద్ధం జరిగిందా? రేవంత్‌పై ఈగ వాలకుండా బీజేపీ కాపాడుతోంది అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆర్మూరు బీజేపీ నాయకురాలు ఆలూరు విజయభారతి, పలువురు బీజేపీ నాయకులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి, నరేంద్ర మోదీల మధ్య అనేక పోలికలు ఉన్నాయని, ఇద్దరూ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఒకరు బడా మోదీ, మరొకరు చోటా మోదీ. ఇద్దరూ కలిసి పని చేస్తున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహార శైలి చూస్తుంటే, ఆయన రేపో మాపో మోదీతో కలిసిపోవడం ఖాయం అనిపిస్తోంది. దీనివల్ల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకే పెద్ద దెబ్బ తగులుతుంది అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా ఎనిమిది చొప్పున ఎంపీ స్థానాలను పంచుకున్నారని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి హామీల వైఫల్యాలపై బీజేపీ ఎంపీలు ఏనాడు ప్రశ్నించడం లేదని, కానీ రేవంత్‌కు రక్షణగా కేసీఆర్‌పై మాత్రం విమర్శలు చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. కేన్స్, మైక్రాన్ వంటి సంస్థల రూ. 10 వేల కోట్లకు పైగా పెట్టుబడులను కూడా గుజరాత్‌కు తరలించారని ఆయన వివరించారు. పారిశ్రామిక రంగంలో అన్యాయం, విద్యా, సాగునీటి రంగాల్లో బీజేపీ తీవ్ర మోసం చేసిందన్నారు. తెలంగాణకు ఒక్క నవోదయ పాఠశాల, మెడికల్ కాలేజీ, ఐఐఎం వంటి విద్యా సంస్థలను కూడా బీజేపీ ఇవ్వలేదని కేటీఆర్ గుర్తు చేశారు. అలాగే, పసుపు బోర్డును చిన్న రూమ్‌కు పరిమితం చేసిందని, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు జాతీయ హోదా ఇవ్వలేదని విమర్శించారు.

## 30న జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ బహిరంగ సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థి విజయం కోసం కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే ఈ నెల 30న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్ చోర్..గద్దీచోడ్ పేరిట బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఆ నియోజకవర్గంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, వివేక్ వెంకటస్వామి పలువురు కార్పోరేషన్ల చైర్మన్లు విస్తృతంగా తిరుగుతున్నారు. మరోవైపు ఓట్ చోర్ .. గద్దీ చోడ్ పేరిట ప్రస్తుతం ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ దేశంలోని వివిధ ప్రాంతాల్లో పాదయాత్రలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోనూ ఓట్ చోర్..గద్దీ చోడ్ పేరిట ఈ నెల 30న బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కూడా ఆహ్వానించాలని వారు నిర్ణయించారు. ఈ ఉప ఎన్నికను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నది. జూబ్లీహిల్స్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని పట్టుదలగా ఉన్నది. బిఆర్ఎస్ కూడా తమ సీటును ఎట్టిపరిస్థితుల్లో కాపాడుకోవాలని యత్నిస్తున్నది. మరణించిన ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన సంగతి తెలిసిందే. ఇరు పార్టీల మధ్య బిజెపి ఈ సీటుపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. త్రిముఖ పోటీ ఏర్పడుతుందేమోనన్న భావనతో కాంగ్రెస్ తమ ప్రచారాన్ని మరింత వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే ఓట్ల చోరీ పేరిట బహిరంగ సభ నిర్వహణకు సిద్ధమైంది.



## సిఎం రేవంత్‌ను ఆహ్వానించిన బాలాపూర్, ఖైరతాబాద్ గణేశ ఉత్సవ సమితులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని బాలాపూర్ గణేశ ఉత్సవ సమితి కలిసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బాలాపూర్ గణేశ నవరాత్రి వేడుకలకు గణేశ ఉత్సవ సమితి ఆహ్వా నించింది. కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నర సింహారెడ్డి, బాలాపూర్ గణేశ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేశ అడ్‌హాక్ కమిటీ కలిసింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో అడ్‌హాక్ కమిటీ శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి-2025 నవరాత్రి ఉత్సవాలకు సిఎంను ఆహ్వానించింది.

## నేటి నుంచి పిఇసెట్ ఫేజ్-2 కౌన్సెలింగ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిపిఇడి, డిపిఇడి కాలేజీల్లో చేరడానికి నిర్వహించి ఫిజికల్ ఎడ్యుకేషన్(పిఈ) కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా నేటి(మంగళవారం) నుంచి ఫేజ్-2 కౌన్సెలింగ్‌ను ప్రారంభిం చనున్నారు. ఈ నెల 26 నుంచి 29 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులతోపాటు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా ఈ నెల 29 వరకు నిర్వహించనున్నారు. ఈ నెల 30న అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటిస్తారు. ఈ నెల 30, 31 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. సెప్టెం బర్ 1న వెబ్‌ఆప్షన్ల ఎడిట్ సౌకర్యం కల్పించారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 3న సీట్లు కేటాయించనున్నారు. సీటు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు కాలేజీల్లో చేరాలని కన్వీనర్ పాండురంగారెడ్డి తెలిపారు.


FORM NO. 3
[ See Regulation - 15 (1)(a)/16(3) ]
BEFORE DEBTS RECOVERY TRIBUNAL II, HYDERABAD FIRST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD- 500001
Case No. OA/595/2025
Summons under Sub-Section (4) of Section 19 of the Act, read with Sub-rule (2A) of Rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993
ICICI Bank Limited
VS
Citizenplus Pharmaceuticals Pvt. Ltd.

To,
1. Citizenplus Pharmaceuticals Private Limited, Having its office at Flat No. FF-5, Fourth Floor Empire Square Road No. 36, Jubilee Hills, Hyderabad - 500033 represented by its Directors
2. Mr. Annamraju Venkata Radhakrishna Kishore S/o. Mr. Annamraju Gopala Rao, aged about 49 years, occupation Director Citizenplus Pharmaceuticals Private Limited, Flat No. FF-5, Fourth Floor, Empire Square Road No. 36, Jubilee Hills, Hyderabad - 500033
3. Mr. Annamraju Sreehari Kumar, S/o. Sri Annamraju Gopala Rao, aged about 47 years, occupation Director Citizenplus Pharmaceuticals Private Limited, Flat No. FF-5, Fourth Floor, Empire Square Road No. 36, Jubilee Hills, Hyderabad - 500033.

Whereas, O.A. No. 595 of 2025 was listed before Hon'ble Presiding officer on.............
Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons, notice on the said application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts Rs. 27,31,887.94/- (Rupees Twenty Seven Lakhs Thirty One Thousand Eight Hundred and Eighty Seven and Paise Ninety Four Only).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) to show cause within thirty days of the service of summons as to why relief Prayed for should not be granted;
(ii) to disclose particulars of properties, or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 19.09.2025 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 19th day of August, 2025.
Signature of the Officer
Authorised to issue summons

FORM NO. 3
[(See Regulation - 15 (1)(a)/16(3)]
BEFORE DEBTS RECOVERY TRIBUNAL II, HYDERABAD FIRST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD- 500001
Case No. OA/ 588/2025
Summons under Sub-section (4) of Section 19 of the Act, read with Sub-rule (2A) of Rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993
ICICI BANK LIMITED
VS
DHARANI BABU

To,
Mr. Dharani Babu S/o. Sri Subramanian, aged about 48 years, Occupation Private Sector Employee, R/o. Flat No. 601, Topaj Block, Sri Sairam Manor, Phase 2, Pragathi Nagar Yousufguda, Khairatabad, Hyderabad- 500045
Also at-
Others Optimum Infosystems Private Limited, V Work Rajapushpa Samithan, Nanakramguda Road, Gachibowli, Hyderabad- 500032.

Whereas, O.A. No. 588 of 2025 was listed before Hon'ble Presiding officer on...............................
Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons notice on the said application under section 19(4) of the Act (OA) filed against you for recovery of debts Rs. 58,81,384.30 (Rupees Fifty Eight Lakhs Eighty One Thousand Three Hundred Eighty Four and Paise Thirty only).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(I) to show Cause within thirty days of the service of summons as to why relief Prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale; lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 19.09.2025 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 19th day of August, 2025.
Signature of the Officer
Authorised to issue summons


# నక్సలిజాన్ని సమర్థించినట్టు 'సుప్రీం' తీర్పులో ఎక్కడా పేర్కొనలేదు

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తప్పుగా అర్థం చేసుకోవడం దురదృష్టకరం

### సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రముఖ విశ్రాంత న్యాయమూర్తులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** సల్వాజుడుం రద్దు కేసులో సుప్రీం కోర్టు తీర్పును వక్రీకరించి మాట్లాడటం సరికాదని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సుప్రీం తీర్పును తప్పుగా అర్థం చేసుకుంటున్నారని సుప్రీంకోర్టు, హైకోర్టులకు చెందిన ప్రముఖ విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ బెనర్జీ, జస్టిస్ అంజనా ప్రకాష్, జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ కైలాష్ గంభీర్, జస్టిస్ మదన్, జస్టిస్ జేసీ, జస్టిస్ కురియన్, జస్టిస్ విక్రమ్, జస్టిస్ ఏకే పట్నాయక్, జస్టిస్ గోపాల్ గౌడ, జస్టిస్ మురళీ ధర్, జస్టిస్ గోవింద్ మథుర్, జస్టిస్ చంద్రు, జస్టిస్ గోపాల్ రెడ్డి, జస్టిస్ కన్నన్, జస్టిస్ చంద్రకుమార్, జస్టిస్ మోహన్ గోపాల్, జస్టిస్ సీహెచ్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ రఘురామ్ ఓ ప్రకటనలో అమిత్ షా వ్యాఖ్యలను ఖండించారు.

సల్వాజుడుం తీర్పు కేసులో నక్సలిజాన్ని గానీ, దాని భావజాలాన్ని గానీ ఎక్కడా సమర్థించినట్లు పేర్కొనలేదని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తరపున ప్రచారం కోసం అమిత్ షా అటువంటి వ్యాఖ్యలు చేయడం సహేతుకం కాదని తప్పుబట్టారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు గౌరవ ప్రదంగా, భావజాల కేంద్రీకృతంగా జరగాల్సిన ఎన్నికలని తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు వ్యక్తుల మధ్య జరగవని, అయినప్పటికీ అత్యున్నత పదవిలో ఉన్న హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు దేశ న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఇది సుప్రీంకోర్టు న్యాయమూర్తులపైనా ప్రభావం పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉపరాష్ట్రపతి ఎన్నికను గౌరవప్రదంగా భావించాలని, వ్యక్తిగత దూషణలు, పేరుపెట్టి అవమానించడం వంటి సరికాదని పేర్కొన్నారు.

# ఎంబిఎలో 25,991 సీట్లు.. ఎంసిఎలో 6,404

### ప్రారంభమైన వెబ్‌ఆప్షన్లు

### ఇప్పటివరకు 22,563 మంది దరఖాస్తు

**హైదరబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబిఏ, ఎంసిఏ సీట్ల సంఖ్యను ప్రభుత్వం ప్రకటించింది. ఎంబిఏలో 25,991 సీట్లు అందుబాటులో ఉండగా.. ఎంసిఏలో 6404 సీట్లు ఉన్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంబిఏలో యూనివర్సిటీ కాలేజీలు 26 ఉండగా వాటిలో 1490 సీట్లున్నాయి. 279 ప్రైవేటు కాలేజీల్లో 24,501 సీట్లు ఉన్నాయి. మొత్తం 305 కాలేజీల్లో 25,991 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎంసిఏకి సంబంధించి 18 యూనివర్సిటీ కాలేజీలు ఉండగా వాటిలో 1020 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 72 ప్రైవేటు కాలేజీల్లో 5384 సీట్లు ఉన్నాయి. మొత్తం 90 కాలేజీల్లో 6404 ఎంసిఏ సీట్లు ఉన్నట్టు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్రంలోని ఎంబిఏ, ఎంసిఏ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఎంబిఏ, ఎంసిఏ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ఐసెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా సోమవారం నుంచి వెబ్ ఆప్షన్లు ప్రారంభం మయ్యాయి. ఈ నెల 20 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమైన విషయం తెలిసిందే.

ఇప్పటి వరకుకు 22,563 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. ఈ నెల 28 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 22 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం కాగా.. ఇప్పటి వరకు 14301 మంది హాజరయ్యారు. ఈ నెల 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరగనుంది. అయితే ఈ నెల 27న వినాయక చవితి ఉండటంతో ఆ రోజు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించబోమని అధికారులు ప్రకటించారు. సోమవారం నుంచి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. ఈ నెల 30 వరకు ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 2న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు

### కాంగ్రెస్ చేస్తున్నది తప్పుడు ప్రచారం

### బిసి రిజర్వేషన్లు బిసిలకే ఇవ్వాలి

### నిజామాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు చెందాల్సిన రిజర్వేషన్లు బిసిలకే దక్కాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. సోమ వారం నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఇందూర్‌లో బూత్ స్థాయి సభ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు యూరియా కొరత అంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, బిజెపి ఎక్కడా కూడా యూరియా పంపిణీని ఆపలేదు. తెలంగాణకు అవసరమైనంత మేరకు యూరియా సరఫరా చేసిందన్నారు. తెలంగాణలో నడుస్తోంది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కృత్రిమ యూరియా కొరత మాత్రమే అన్నారు. తాను పలు జిల్లాల్లో పర్యటించి కలెక్టర్లతో మాట్లాడాడనని, ఎక్కడా కూడా యూరియా కొరత లేదని వారు చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటగా రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, రైతుల ఆత్మ హత్యలు ఎక్కువగా జరిగినది కూడా బిఆర్ఎస్ పాలనలోనే. అందుకే రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదన్నారు. ఈ సందర్భంగా ఎంపి ధర్మపురి అర్వింద్ జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభా కాంక్షలు తెలిపిన ఆయన రూ.25 లక్షల వరకు ధర్మపురి అర్వింద్ ట్రస్ట్ ద్వారా కార్యకర్తల సంక్షేమం కోసం వితరణ చేశారు. కార్యకర్తల పట్ల అర్వింద్‌కి ఉన్న ప్రేమ గొప్పది అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు రావడం ప్రధాని నరేంద్ర మోడీ గొప్పతనం, అర్వింద్ అలుపెరుగని ప్రయత్నం అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణలో 32 లక్షల మంది రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద మూడు విడతల్లో రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. తెలంగాణలో రైతుబంధు బంద్ అయిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో అనేక వాగ్ధానాలు చేసి మాట తప్పిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని, రైతు భరోసా సరిగ్గా ఇవ్వలేదన్నారు. 19 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇండ్ల చొప్పున పేదలకు ఇళ్లు కడతామని చెప్పారు, కానీ అమలు చేయలేదన్నారు. అన్నీ అబద్ధాలతోనే కాంగ్రెస్ కాలయాపన చేస్తుంద న్నారు. ఓటు చోరీతోనే గెలుస్తోందని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ ఆరోపించారు. ఏ ఓటర్ లిస్టుతో బిజెపి సభ్యులు గెలిచారో, అదే లిస్టుతో కాంగ్రెస్ నాయకులు కూడా గెలిచారన్నారు. ఏ యంత్రాంగం ఎన్నికలు నిర్వహించిందో, అదే యంత్రాంగం నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ కూడా 8 మంది ఎంపిలను గెలిపించు కుంద న్నారు. ఇది ఓటు చోరీకాదు, రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ అయిందన్నారు. అందుకే కాం గ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతు న్నారని, 42 శాతం బిసి రిజర్వేషన్ల గురించి మాట్లాడు తున్న కాంగ్రెస్, మరోవైపు 10 శాతం మతపరమైన రిజర్వేషన్లు ముస్లింలకు ఇవ్వాలని ప్రయత్నం చేస్తుందన్నారు.

# ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ సభ్యురాలుగా శ్రుతి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ (ఐడబ్ల్యూ ఎఫ్) ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎం. శ్రుతి ఎంపిక య్యారు. అహ్మదాబాద్ వేదికగా సోమవారం జరిగిన జాతీయ సమ్మేళనంలో వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్‌కు ఎన్నికలు జరిగాయి. ఇందులో శ్రుతి జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నికైనట్లు ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సహదేవ్ యాదవ్ ప్రకటించారు. వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్‌కు విశేషంగా సేవలు అందించిన శ్రుతి ప్రస్తుతం ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్, రాష్ట్ర శాఖకు అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. తాజాగా జాతీయ కార్యవర్గానికి ఎన్నికైన శ్రుతికి జాతీయ, రాష్ట్ర శాఖల ఆఫీస్ బేరర్స్ అభినం దనలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులు సహదేవ్ యాదవ్తో పాటు జాతీయ నాయకత్వానికి ఈ సందర్భంగా శ్రుతి కృతజ్ఞతలు తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో రూ. 100 కోట్ల విలువైన భూమికి విముక్తి

### 2 వేల గజాల స్థలాన్ని కాపాడిన హైడ్రా..

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలో ప్రధాన రహదారికి ఆనుకుని ఆక్రమణలకు గురైన భూమిని హైడ్రా కాపాడింది. 2 వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమి విలువ దాదాపు రూ. 100 కోట్లవరకూ ఉంటుంది. రెండు దశాబ్దాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబం ధించిన ఈ భూమి లేఔట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించింది. అయితే పిల్లా సత్యనారాయణ అనే వ్యక్తి ఆక్రమించి.. ఫేక్ ఇంటి నంబరు క్రియేట్ చేసి అందులో నర్సరీ నడుపుతున్నాడు. ఈయ నపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లో కేసు కూడా నమోదైంది. జీహెచ్ఎంసీ పలు మార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన సత్యనా రాయణ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టును కూడా తప్పు దోవ పట్టించి స్టేటస్‌కో కూడా తెచ్చుకున్నాడు. స్టేటస్‌కో ఉంటుండగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదు నర్సరీ నడపరాదు కాని.. అక్కడ అనుమతి లేని షెడ్డుల నిర్మాణాలు, నర్సరీ వ్యాపారాన్ని నిర్వహించారు.



**ప్రజావాణిలో ఫిర్యాదు మేరకు..**

జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. లేఔట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు. నర్సరీ నడుపుతున్న సత్యనారాయణకు నోటీసులు హైడ్రా ఇచ్చింది. ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది. గతంలో ఉన్న స్టేటస్‌కోను కూడా కొట్టేసి.. హైడ్రా తీసుకోబోయే చర్యలకు హైకోర్టు అనుమతిచ్చింది. కోర్టు ఆదేశాలతో సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లో కూల్చివేతలు హైడ్రా చేపట్టింది. నర్సరీలో మొక్కలను తరలించుకునేందుకు అవకాశం ఇచ్చి.. అక్కడ షెడ్డులతో పాటు ఆక్రమణలను తొలగించింది. దీంతో 2000 గజాల స్థలంలో హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు పెట్టింది. జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు రవీంద్రనాద్‌తోపాటు.. పాలకమండలి సభ్యు లు సంతోషం వ్యక్తం చేశారు. సుధీర్ఘంగా తాము చేస్తున్న న్యాయపోరాటం ఫలించిందని పేర్కొన్నారు. రూ. వంద కోట్ల ల్యాండ్‌ను కబ్జా దారుల నుంచి విడిపించినందుకు ప్రభుత్వానికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తోపాటు.. జీహెచ్ఎంసీ అధికారులకు సొసైటీ ప్రెసిడెంట్‌తోపాటు పాలక మండలిసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పూజల పేరిట పురోహితుడికి టోపీ

### రూ.6 లక్షలు స్వాహా చేసిన సైబర్ నేరగాళ్లు



**హైదరబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల ఆగడాలు శృతి మించు తున్నాయి. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని, రోజుకో కొత్తరకం పద్ధతుల్లో అమాయకపు ప్రజలను బురిడి కొట్టిస్తున్నారు. తాజాగా పూజల పేరుతో నగరానికి చెందిన ఓ పురోహితుడికి కుచ్చు టోపీపెట్టి అతడి ఖాతా లో ఉన్న రూ. 6 లక్షలు స్వాహా చేశారు. సైబర్ నేరాల కట్టడికి పోలీసులు విశ్వప్రయత్నం చేస్తున్నా నిత్యం ఎక్కడో ఒకచోట మోసాలు జరుగుతుం డటం కలకలం రేపు తోంది. వివరాల్లోకి వెళ్తే.. పాతబస్తీ పురానాపూల్‌కి చెందిన పురోహితుడు(52)కి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. తాను సికింద్రాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి క్యాప్టెన్ అమన్‌కుమార్ మాట్లాడుతున్నానని పరిచయం చేసుకొని, కల్నల్ సార్ ఆరోగ్యం బాగోలేదని ఇందుకోసం 11 రోజుల పూజ జరిపించడానికి 21 మంది పురోహితులు కావాలని తెలిపాడు. నిజమేనని నమ్మిన పురోహితుడు 11 రోజుల పూజకయ్యే ఖర్చుతో పాటు పురోహితుల సంభావన తదితర వివరాలను తెలపగా, అడ్వాన్స్ కింద రూ. 3 లక్షలు చెల్లిస్తామని చెప్పిన నేరగాళ్లు నమ్మకం కలిగించేందుకు ముందుగా ఆయన యుపిఐకి రూ. 10 వేలు పంపించారు. అనంతరం వేరే నంబర్ నుంచి విడియో కాల్‌చేసి మిగతా డబ్బు పంపుతామని పురోహితుడిని నమ్మించి ఆయన బ్యాంకుఖాతా, ఎటిఎమ్ కార్డు, పిన్ నంబర్ వివరాలు తీసుకు న్నారు. ఇంకేముంది విడతల వారీగా పురోహితుడి బ్యాంక్ ఖాతా నుంచి రూ. 5.99 లక్షలు కాజేశారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధి తుడు సోమవారం సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ డయల్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీ సులు దర్యాప్తు చేపట్టారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా, ఎటిఎమ్ కార్డు, పిన్‌నంబర్, ఒటిపి తదితర వివరాలు చెప్పవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.


BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
At Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
IA 160 of 2025
O. A. No. 928 of 2022
BETWEEN
HDFC Bank Ltd., ...Applicant
And
Mr. Gorikapudi ...Defendant
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Gorikapudi Ratnakar, 5-5-21/4 B and C Flat No. 208, Sairam, Srinidhi Gardens, Sangeeth Nagar, Hyderabad-500072. Also at: Gorikapudi Ratnakar, C/o. Capgemini India Private Limited, 115/32, 35, ISB Road, Financial District, Nanakramguda, Hyderabad, Telangana, Hyderabad-500072. Defendant/s
Please take the summons in the above IA. No. 160 of 2025 IN O.A. No. 928/2022 filed by the Applicant for recovery of money of Rs. 25,30,008.78/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" daily Newspaper and posted the matter to 29-09-2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 29.09.2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of the Tribunal on this day 20th day of Agust, 2025.
(By order of the Court)
Signature of the Officer
Authorised to issue summons

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
at Triveni Complex, First Floor, Abids, Hyderabad.
O.A.No.524 of 2025
Between: Union Bank of India ...Applicant
AND
Mrs. K.Rohini, Mr.K.Suresh ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1.Mrs. Kakalwar Rohini, W/o Mr.Kakalwar Suresh, aged about 43 years, Occ: Business,
2.Mr. Kakalwar Suresh, S/o late K.Ram Kishan, aged about 45 years, Occ: Business, Both are R/o Flat No.G-2, Ground Floor, "Shreya Jubilee Heights", Plot No 473-M-III, Sy No.120 (Old No.403/1), Shaikpet Village and Sy No.102/1 of Hakeempet Village, Jubilee Hills, Road No.87, Hyderabad. ....Defendants
Please take the summons in the above O.A.No.524 of 2025 filed by the Applicant for Recovery of money of Rs.66,43,363.79/- against you. Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in Vaartha daily news paper & posted the matter to 12.09.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of the properties or assets other than the properties and assets specified by the applicant under Serial No.3A of the Original Application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties discloses under Serial No.3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of the properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 12.09.2025 at 10.30 a.m at The Debts Recovery Tribunal-II at Triveni complex, 1st floor, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to way the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under by hand and seal of this Tribunal on this day 22/08/2025.
(By order of the Court)
Signature of the Officer Authorized to issue Summons

ADITYA BIRLA CAPITAL
FINANCE
Regd Office: Indian Rayon Compound, Veraval, Gujarat - 362 266 | (T) +91-22-6723 9101 | (Toll free) 1800 270 7000 | CIN: L64920GJ2007PLC058890 | www.adityabirlacapital.com

ఋణ ఖాతాను(లు) మోసపూరితమైనది(వి)గా ప్రకటించడానికి/వర్గీకరించడానికి చిట్టచివరి నిర్దేశాన్ని జారీచేయడానికి నోటీసు

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. వెబ్ సైట్ https://www.adityabirlacapital.com/. పైన అందుబాటులో ఉన్న ఈ తరువాతి లింక్ https://abcf.financial/Final-Order లో తెలియపరచబడిన ఋణగ్రహీతలకు చిట్టచివరి నిర్దేశం జారీచేయబడుతున్నది.

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ ("ABCL") (ఇంతకు మునుపు ఆదిత్య బిర్లా ఫైనేన్స్ లిమిటెడ్ ("ABFL") గా పిలువబడేది) ద్వారా నిర్వహించబడిన అన్వేషణల సమయంలో, పైన హైపర్ లింక్లో తెలియపరచబడిన పేరులో ఉన్న ఋణగ్రహీతలైన మీరు ABCL నుండి వ్యక్తిగత ఋణాన్ని లభ్యం చేసుకుంటున్నప్పుడు ఋణాన్ని పొందడానికి తప్పుడు మరియు సృష్టించబడిన దస్తావేజులను ఉపయోగించి మోసాన్ని నిర్వర్తించారని వెలుగులోనికి వచ్చింది.

ఋణగ్రహీతలను సంభోదిస్తూ ఇచ్చిన షో కాజ్ నోటీసులు ABCL వారి వెబ్ సైట్ అంటే https://abcf.financial/fraudawareness పైన 17 జూన్ 2025 తేదీ నాడు ప్రచురించబడ్డాయి, దీనికి రిఫరెన్స్ కూడా జాతీయ వార్తా పత్రికలో మరియు మీ ప్రాంతం/రాష్ట్రం యొక్క స్థానిక వార్తా పత్రికలో కూడా 28 జూన్ 2025 తేదీన ప్రచురించబడినది. షో కాజ్ నోటీసులకు ప్రతిస్పందించడానికి 21 రోజుల తగినంత సమయం ప్రదానం చేయబడినా కూడా మీ నుండి ఎలాంటి ప్రతిస్పందన అందుకోబడలేదు.

ఈ తీవ్రమైన ఉల్లంఘనలకు అనుగుణంగా, తక్షణమే అమలయ్యేలా మీ ఋణ ఖాతా మోసపూరితమైనదిగా ప్రకటించడం మాకు తప్పనిసరి అయింది. మీ పేర్కొనబడిన ఖాతా మూసివేతకు పర్యవసానంగా, ఏదైనా కూడబడిన వడ్డీ, ఫీజులు మరియు జరినామాలతో సహా బకాయా ఉన్న గడువుకు వచ్చిన డబ్బులను సంపూర్ణంగా పదిహేను రోజుల లోపల చెల్లించవలసినదిగా మీకు ఇందు మూలంగా తెలియపరచబడుతున్నది. ఈ తిరిగి చెల్లింపు డిమేండుకు అనువర్తన చేయడంలో విఫలమయినట్లయితే, చట్టపరమైన చర్యకు తదుపరి దారితీయవచ్చును, దీనిలో వసూలు చేసే ప్రక్రియలు, క్రెడిట్ బ్యూరోలకు నివేదించడం మరియు సంభావ్య నేరపూరిత ఛార్జీలకు దారితీయడం కూడి ఉండవచ్చును. ఒకసారి పూర్తి చెల్లింపును అందుకున్నట్లయితే, మీ ఋణ ఖాతా చివరకు మూసివేయబడుతుంది మరియు ముగించినట్లుగా ధృవీకరణ మీకు జారీ చేయడం జరుగుతుంది.

న్యాయపరమైన పర్యవసానాలకు గురికాకుండా ఉండడానికి ఈ విషయాన్ని తీవ్రతతో దయచేసి పరిగణించగలరు.

భవదీయుడు,
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. తరపున
సంతకం/-
సంతకం చేయడానికి అధీకృతం చేయబడిన వారు
ప్రదేశం : తెలంగాణ
ప్రచురించే తేదీ : 26 ఆగస్టు, 2025

వార్త

సజ్జనుడి జీవితం ఎలా ఉత్తమమవుతుందీ అంటే ప్రేమతో, దయాగుణంతో అతను చేసే చిన్నచిన్న పనుల వల్లనే.

- గ్లిబ్బర్

# పాశవిక ప్రవృత్తికి ఏవీ పగ్గాలు?

భారతదేశమంటే సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. కానీ సమాజంలో పూజ్యనీయులైన మహిళల మాన,ప్రాణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. చట్టసభల్లో మహిళా బిల్లు ఏనాడో అటకెక్కించారు. రానురాను మహిళల రక్షణ విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపు స్థాయిలో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు,సంధ్యలు పెరిగే కొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సంస్కారం, సభ్యత మరింత పెరగాలి. మంచి ఏదో చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెంపొందాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. మహిళలపై పెరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, వేధింపుల సంఘటనలు ఆవేదనే కాదే ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న కిరాతకుడే భార్య గర్భవతి అని తెలిసినా అత్యంత దారుణంగా హతమార్చిన సంఘటన తెలంగాణ రాజధాని హైదరాబాద్ శివారులో చోటుచేసుకున్నది. పుట్టబోయే బిడ్డ గురించి కలలకంటున్న ఆమెను అనుమానంతో రాక్షసుడిగా మారి గొంతుకోసి అత్యంత కిరాతకంగా చంపాడు. అంతేకాదు మృతదేహాన్ని అదృశ్యం చేసేందుకు అమానవీయంగా వ్యవహరించాడు. రంపంతో కాళ్లు, చేతులు, తల వేరు చేసి మూటకట్టి విడివిడిగా మూసీనదిలో పారవేశాడు. మిగిలిన శరీర భాగాన్ని తరలించే ప్రయత్నం చేస్తూ మరోకపక్క భార్య అదృశ్యమైందని కట్టుకథ అల్లి చివరిదశలో పోలీసులకు దొరికిపోయాడు. ప్రేమించి పెళ్లిచేసుకున్న నెల తర్వాత నుంచే ఆమెకు వేధింపులు ఆరంభమయ్యాయి. భరించలేని ఆ యువతి వికారాబాద మహిళా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు అనుగుణంగా కేసు నమోదు అయింది. ఆ తర్వాత గ్రామంలో పెద్ద సమక్షంలో మూడు, నాలుగు సార్లు పంచాయతీ కూడా జరిగింది. భార్యపై అనుమానం పెరగడంతో ఉద్యోగం కూడా మాన్పించాడు. వైద్యపరీక్షలు పూర్తి అయిన తర్వాత తాను వెళ్లి తల్లిగారి ఇంటివద్దనే ఉంటానని చెప్పినా అంగీకరించకపోవడంతో వాదులాట జరిగి అంతం చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. మొన్న శనివారం భార్య మీద దాడి చేసి గొంతు కోసి ఈ కిరాతకానికి ఒడిగట్టాడు. ఇక దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో నోయిడా ప్రాంతంలో అదనపు కట్నంకోసం మరొక కిరాతకుడు జుట్టుపట్టుకొని ఈడ్చుకెళ్లి తల్లిదండ్రులతో కలిసి రసాయనికాలు చల్లి నిప్పంటించి చంపిన దారుణ సంఘటన చోటుచేసుకున్నది. ఆయన డిమాండ్ మేరకు మృతురాలి తల్లిదండ్రులు ఒక ఖరీదైన కారుతోపాటు మోటారుసైకిల్, మరి కొంత నగదు, బంగారం పెద్దఎత్తునే ముట్టచెప్పారు. అయినా తాను కుటుంబం కోసం కొన్న మెర్సిడిస్‌బెంజ్ కారు కొనివ్వాలని,మరో ముప్పైఆరు లక్షల అదనపుకట్నం ఇవ్వాలని కొంతకాలంగా ఒత్తిడి చేస్తున్నట్లు మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తాము ఇవ్వకపోవడంతో తమ కుమార్తెపై శనివారం ఆయన కుటుంబ సభ్యులతో సహా అందరూ కలిసి దాడిచేసి రసాయనికం చల్లి నిప్పంటించారు. డెబ్బైశాతం గాయాలతో ఆమెను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారు. ఆరేళ్ల కుమారుడు కూడా తనముందే తన తండ్రి అమ్మను కొట్టి ఆమెపై రసాయనం పోసి సీజర్‌లైట్‌తో నిప్పంటించాడని చెప్పడం అందరిని కలచివేసింది. పోలీసులు అరెస్టు చేసిన తర్వాత ఆయనను సంఘటనాస్థలానికి తీసుకువెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేస్తుండగా ఇన్స్‌పెక్టర్ పిస్తోల్ లాక్కొని పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పోలీసులు జరిపే కాల్పుల్లో నిందితుడికి కాలికి గాయాలు కావడంతో ఆస్పత్రిలో చేర్పించారు. ఇక భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలో మరొక దారుణం చోటుచేసుకున్నది. తమ అల్లుడు ఫోన్ చేసి మెట్ల మీద నుంచి తన భార్యపడిపోయిందని ఆస్పత్రిలో చేర్పించామని చెప్పడంతో పరుగున వెళ్లారు. తీరా అక్కడికి వెళ్లేసరికి అక్కడ ఒక ఎముకల గూడుగా మారి విగత జీవిగా పడిఉన్న తమ కుమార్తెను చూసి హతాశులయ్యారు. అల్లుడే తమ బిడ్డను తిండిపెట్టకుండా హింసించి హత్య చేశాడని పోలీసులకు ఫిర్యాదుచేశాడు. గత రెండున్నర సంవత్సరాలుగా తమకుమార్తెతో మాట్లాడే అవకాశం లేకుండా అదనపు కట్నం కోసం ఆమెను వేధించాడని వారు వాపోతున్నారు. అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మరొక రాక్షసుడు భార్యను కత్తితో హత్య చేసి ఆ తర్వాత పెట్రోలు పోసి తగలబెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వరంగల్‌జిల్లాలో మరొక యువతి భర్త ఘాతుకానికి బలైపోయింది. తన భార్యకు ఆరోగ్యం బాగాలేదని భర్త చెప్పడంతో ఇరుగుపొరుగువారు 108కి ఫోన్‌చేయగా వారువచ్చి ఆ యువతి చనిపోయిందని నిర్ధారించారు. కేవలం వరకట్నం కోసం తమ కుమార్తెను మట్టుబెట్టాడని ఫిర్యాదు చేశారు. ఆమెకు ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఎందరో యువతులు నిత్యం బలైపోతూనే ఉన్నారు.ఇంకెందరో బయటకు చెప్పుకోలేక,అటు పోలీసుస్టేషన్ గడప ఎక్కలేక తమలో తాముకృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు అన్నీఇన్నీకావు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే సరిపోదు. ఆచరణలో త్రికరణశుద్ధిగా ప్రయత్నంచేయాలి.అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతవరకైనా పగ్గాలు వేయగలుగుతాం.

సంపద ఉప్పునీరు లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.



గోల్డ్‌స్మిత్

ఏప్పుడైతే బాధ్యత మొత్తం మన భుజస్కంధాలపై మోపబడుతుందో అప్పుడు మనం అత్యుత్తమంగా, అత్యున్నతంగా పనిచేస్తాం.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



### సొంత కెప్టివ్‌మైన్లు అవసరం

దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వరంగ సంస్థలు కీలక పాత్ర పోషించాయి.అలాంటి ప్రతిష్టాత్మక సంస్థల్లోవిశాఖ ఉక్కు కర్మాగారం ఒకటి. ఇది కేవలం ఉక్కు తయారీ కేంద్రం కాదు.ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అన్న నినాదం వందలాది కుటుంబాల భవిష్యత్తును ప్రతిబింబిస్తోంది. 1971లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు, ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని 1982లో ఉత్పత్తి ప్రారంభించింది. అప్పటి నుంచి ఈ కర్మాగారం తూర్పు తీర ఆర్థిక ప్రగతికి వెన్నెముకగా నిలిచింది. అయితే ఇనుము ఖనిజ మైన్ల లేమి, పెరిగిన ముడిసరుకు వ్యయాలు,అప్పుభారాలు క్రమంగా సంస్థను బలహీనపరిచాయి.ఇటీవల మళ్లీ ప్రైవేటీ కరణ ప్రతిపాదనలు ముందుకు రావడం ఆందోళన కలిగిస్తోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బదలీ అయిన వారిని రిలీవ్ చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జూన్ నెలలో బదలీలు చేపట్టింది. కానీ కొంత మంది ఉపాధ్యాయులు 2025 బదలీల్లో బదలీ అయ్యి రిలీవర్ లేక పాత స్థానాల్లోనే పనిచేస్తున్నారు. బదలీ అయ్యి మూడునెలలు పూర్తి అవుతున్నా ఇప్పటికీ పాత స్థానాల్లోనే పనిచేస్తున్నారు. అటువంటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి బదలీ పొందిన స్థానాల్లో జాయిన్ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. డిఎస్సీ 2025 ద్వారా నియమింపబడే ఉపాధ్యాయులను, బదలీ అయ్యి రిలీవర్‌లేక పాత స్థానాల్లోనే పనిచేస్తున్న ఉపాధ్యాయుల స్థానాల్లో నియమించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### ఉత్సవాల నిర్వహణకు చెక్ పెట్టాలి

ఆనాటి ఆ స్వతంత్ర పోరాటంలో భారతీయ భావజాలంతో ప్రజలను ఒకటిచేయడానికిబాలగంగాధర్ తిలక్ గారు వినాయక చవితి ఉత్సవాలను ప్రారంభించారు. కానీ ఈ రోజుల్లో వీధికో వినాయకుడు బయలుదేరాడు. విచిత్ర వేషాలతో కొత్తదనం పేరుతో కోతి చేష్టలు చేస్తున్నారు. నిజంగా ఈ వినాయక చవితి ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు వృధా అవుతున్నాయి. ఇకనైనా పాలకులు ఈ ఉత్సవాల నిర్వహణకు చెక్ పెట్టాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### నేరాలకు అడ్డాగా ఓటీటీ ప్లాట్ ఫామ్స్

హైదరాబాద్ కూకట్‌పల్లిలో సంచలనం సృష్టించిన బాలిక హత్య కేసును పరిశీలిస్తే పక్క బిల్డింగ్‌లో నివాసం ఉంటున్న 15 సంవత్సరాల టెన్త్ క్లాస్ స్టూడెంట్ కిల్లర్‌గా గుర్తించారు. చోరీకోసం ఇంట్లోకి ప్రవేశించిన ఆ బాలుడు అడ్డు వచ్చిన బాలికను చంపేసిన తీరు చాలా బాధాకరం కలిగిస్తుంది. ఓటీటీలకు అలవాటు పడిన ఆ బాలుడు క్రైమ్ వెబ్ సీరీస్‌లను చూసి, అందులోని సన్నివేశాలను ప్రేరణగా పొంది చోరీకి ప్రణాళిక వేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఓటిటీ కంటెంట్ ప్రజలకు అవగాహన కల్పించడం కంటే నేరాలను ప్రోత్సహించేందుకు అడ్డాలుగా మారిపోయాయి. ఓటీటీలకు సెన్సార్ షిప్ లేకపోవడంతో ఓటీటీల్లో క్రైమ్ సీన్స్ హద్దు మీరుతున్నాయి. ఇలాంటి నేరస్వభావాలను ప్రోత్సహించే ఓటీటీలు, సోషల్ మీడియా కంటెంట్‌లపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలి

ఏపి విశ్వబ్రాహ్మణ రాష్ట్రకార్పొరేషన్ నియామకాన్ని ప్రస్తావిస్తూ, వేల విశ్వబ్రాహ్మణ కుటుంబాలు పూర్తిగా బంగారు నగల తయారీ , మరమ్మత్తులు కార్పొరేట్ స్థాయిలో ఉన్నందున ఏ ఉపాధి లేక వారి పిల్లల చదువు, పోషణ భారంగా మారి, బజారు షాపుల్లో ప్రైవేట్ వృత్తి చేస్తున్నారు. చదువులకు పెట్టుబడి లేదు. కుటుంబంలో ఆడ పిల్లల వివాహాలు చేయలేక కొంతైనా ఆర్థిక సహకారానికి ఆశపడుతున్నారు.జిల్లా స్థాయిలో కార్పొరేషన్ కుటుంబాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన కల్పించాలి. ఇల్లు లేని వారికి స్థలాలు మంజూరు చేసి రుణ సహాయం చేస్తే మంచిది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### పర్యవేక్షణ లోపం.. వసతులు కొరత

పెట్రోల్ బంకుల్లో అధికారుల పర్యవేక్షణ లోపంతో కనీస వసతులు కరవవుతున్నాయి. పెట్రోలు,డీజిల్ లీటర్ ధర పెద్ద పెద్ద అక్షరాల్లో తెలిపే బోర్డులు,ఉచితంగా కల్పించాల్సిన సౌకర్యాలైన గాలి నింపేయంత్రాలు, ప్రథమ చికిత్స పెట్టె , స్వచ్ఛమైన తాగునీరు, ఫిర్యాదులు పెట్టె, ఫైర్ నియంత్రణ యంత్రాలు పలు బంకుల్లో మచ్చుకైనా కనిపించడం లేదు. కొన్నిట్లో నామమాత్రంగా ఉంటున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహణ సరిగా ఉండట్లేదు. విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ అధికారులు బంకులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇసి వైఫల్యం వెనుక మన బాధ్యత లేదా?

**ప్రజాస్వామ్యంలో రాజకీయంగా, పార్టీలకున్న పాత్ర ముఖ్యంగా ఎన్నికల నిర్వహణలో ఏ విధంగా సహకరించాలన్న మూలసూత్రాన్ని విస్మరిస్తున్నారు. 1990 లో శేషన్ ఎన్నికల ప్రధానాధికారిగా ఉన్నప్పుడు కమిషన్‌కు పదునైన పనితీరును, ఎలక్టొరల్ అక్రమాలను ఎదుర్కోటానికి మాన్యువల్‌ను దుమ్ముదులిపి చట్టపరంగా చర్యలు ఎవరినీ లెక్క చేయకుండా చేపట్టడంతో ప్రతిభతో కూడిన బలైన ఎన్నికల కమిషన్‌గా శేషన్‌కమిషన్ ప్రపంచ చరిత్రలోనే మిగిలిపోయింది. ఎన్నికల్లో అభ్యర్థులు పార్టీలు హద్దును అతిక్రమించి ఖర్చు పెట్టున్నప్పుడు తీసుకుంటున్న చర్యలు పేలవంగా ఉన్నాయి. ఎన్నికల పండుగను డబ్బులు సంపాదించే పండుగగా ఓటర్లు భావించేస్థితికి మన నాయకులు తీసుకొని వచ్చారు. ఓటర్లు తమకు ఉన్న విలువ గమనించి బాధ్యతగా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. రాజకీయ పార్టీలు స్వప్రయోజనాల కోసం కాకుండా ప్రజాస్వామ్య పరిధిలోన్యాయంగాఎన్నికలు జరిగేట్లు చూడాలి. అప్పుడే ఎన్నికల కమిషన్‌ను తప్పుపట్టే హక్కు ఎవరైనా పొందగలరు.**



రావులపాటి సీతారాం రావు

కేవలం ఎలక్షన్ కమిషన్‌ను తప్పు పట్టటానికే దేశంలోని విద్యాధికులు, నిపుణులు, సామాన్యులు ప్రయత్నిస్తున్నారు. నిజానికి ఎలక్షన్ కమిషన్ వల్ల కొన్ని పొరపాట్లు జరిగి ఉండవచ్చు. ఆ విషయాన్ని పక్కన పెట్టి కాసేపు నిజానిజాల మీద దృష్టిసారిస్తే పూర్తి అవగాహన సాధ్యపడుతుంది. రాజకీయ పార్టీలకు మనదేశంలోని రాజ్యాంగ వ్యవస్థల అస్తిత్వం కొంత వరకు కోల్పోవడంలో పాత్ర లేదా? ఆ అవగాహన ఈ ముఖ్యమైన విషయంలో అత్యంత అవసరంగా కనపడుతున్నది! ఎన్నికలలోని లోపాలను పట్టించుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉంది. నిజమే! ఓటింగ్ లిస్టులలో ప్రతి రాష్ట్రంలో ఎన్నో పొరపాట్లు జరుగుతున్నాయి. ఓటర్ల పేర్లలో ఒక్కడి పేరే పలుమార్లు కనపడుతున్నది. అర్హతలేని వారిని ఓటర్లుగా చేరుస్తున్నారు. బినామీ ఓటర్లు కూడా తయారవుతున్నారు. ఒకరి బదులు మరొకరు ఓటు వేస్తున్నారు.ఇన్ని తప్పులతో ఉన్న ఎలక్టొరల్ లిస్టుల వల్ల ప్రజల నమ్మకం సడలుతున్నది. దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను ఎలక్షన్ వ్యవస్థ మీద క్రమేపీ తగ్గడానికి రాజకీయ పార్టీల పాత్ర కూడా ఉందన్న సత్యాన్ని గమనించి తగిన చర్యలు ప్రభుత్వాలూ, రాజ్యాంగ వ్యవస్థలూ తలపెట్టినప్పుడే ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులు బాగుపడతాయి. చివరకు సుప్రీంకోర్టు బీహార్ రాష్ట్రంలోని ఓటర్ల నమోదులోని అవకతవకలను సమీక్షిస్తూ బీహార్‌లో తీసివేయబడ్డ ఓటర్లను నమోదు చేసుకోవడానికి ఆధార్ కార్డు అయినా ఓటరుగా గుర్తింపు తెలిపే ఏ డాక్యుమెంట్ అయినా ఆన్‌లైన్‌లో గుర్తింపుకు సాక్ష్యంగా ఇస్తే చాలు అని ఆదేశించే పరిస్థితి వచ్చింది. ఎన్నికల అవకతవకలు వెలుగులోకి రావటం ఒక విధంగా మంచిదే! వాటిని సరిచేసుకొని, ఎన్నికల కమిషన్‌కు మరింత పారదర్శకంగా, వివాదరహితంగా ఎన్నికలు నిర్వహించడానికి అవకాశం వచ్చినట్లయింది. రాజకీయ పార్టీలు కూడా తమ స్వపక్ష వాదాలు పక్కనపెట్టి, సరైన ఎన్నికల నిర్వహణకు తోడ్పడవచ్చు. పార్టీరహితమైన ఆలోచనలు సమిష్టిగా చేయగలిగితే ప్రజలకు మేలు చేసినవారు అవుతారు. ఎన్నికలల్లో రాజకీయ నాయకులు మరింతగా తలదూర్చకపోతే, ఓటర్లు తమ బాధ్యతను గుర్తించి నైతిక విలువలతో ఓటు హక్కును వినియోగించుకోగలరు. అప్పుడు అభివృద్ధి పొందుతున్న ప్రజాస్వామ్యం బ్రతకటమే కాకుండా దేశంలో పటిష్ఠంగా నిలబడుతుంది. రాజకీయాలు సక్రమంగా ఉండకపోతే ఎన్నికలు నవ్వులపాలు అవుతాయి. ప్రజాస్వామ్య విలువలను మట్టిలో కలుపుతాయి. ఎలక్టొరల్ రోల్ అప్పుడప్పుడు సక్రమంగా ఉందా లేదా అని చూసుకోవాల్సిన అవసరం బాధ్యత ఎన్నికల కమిషన్‌కు ఉంటుంది. దానిని స్వప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలు తప్పుపట్టడం సమంజసంకాదు. ఓట్లు, ఓటర్లకు సంబంధించిన అంశాలలో రాజకీయ పార్టీలు, ఓటర్లు,సామాన్య ప్రజలు ఈ మధ్యన అప్రమత్తంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఖచ్చితంగా నమోదు కాబడిన ఓటర్ల లిస్టు, తప్పులు లేని లిస్టు కావాలని పట్టుబడుతున్నారు. కేరళలో లోకల్‌బాడీ ఎన్నికలలో కూడా జాగ్రత్త వహించటం వెలుగులోకి వచ్చింది.




అదే ఓటర్‌కార్డు మీద డూప్లికేటు ఓటర్ కార్డులు బయట పడటం (ఐ.డికార్డు కూడా ఉండటం) ఎన్నో ఓటర్ కార్డులు ఒకే వ్యక్తి కలిగి ఉండటం బయటపడటంతో అక్కడఓటర్లు, పార్టీ నాయకులు నానా హంగామా చేశారు. ఇంతగా విషయాలు ఇంతకు మునుపు బయటకు రాకపోయినా కొందరు ఓటర్లు న్యాయం కోసం పోరాడారు. కానీ ఇప్పుడు ప్రతి వారిలో అవగాహన పెరగడంతో అధికారుల ముందు, సంబంధిత ఎలక్టొరల్ ఆఫీసర్ల ముందు పట్టుపట్టి ప్రతి విషయాన్ని తప్పిదాన్ని మీడియాలో రాజకీయంగా ప్రచారం చేయడంతో బూత్ కమిటీ వ్యవస్థకు ప్రాధాన్యత పెరిగింది. కేరళలోనే కాదు దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలోబూత్ కమిటీలు ఏర్పడి ఎన్నికలలో లొసుగులు వేలెత్తి చూపుతూ క్షేత్రస్థాయిలోనే పోరాటాన్ని పెంచారు.ఓటు విలువను ఇనుమడింపచేశారు. గతించిన రోజుల్లో గ్రామాలలో పెత్తందారులు, భూస్వాములు, వెనుకబడిన వర్గాల వారికి తెలియకుండానే వారి ఓట్లను రిగ్గింగ్ చేయటమేకాకుండా ప్రతిసారి, ఏ ఎన్నికలలోనైనా వారు నిలబెట్టిన వారే గెలిచే చక్రం తిప్పేవారు. దానితో వారికి రాజకీయ పార్టీలలో కూడా ప్రాధాన్యత పెరిగి, వారిని ఏదో విధంగా లోబర్చుకుంటే చాలు తమ అభ్యర్థులను గెలిపించుకోవచ్చు అన్న నమ్మకం పెరగడంతో చాలా చోట్ల సామాన్య ఓటర్‌కు తెలియకుండానే వారి ఓట్లు బాలెట్ బాక్స్‌లలో పడేవి. నిజాయితీగా ఎన్నికలు జరుగకపోయే ఆ రోజులు పోయాయి. నిజానికి ఎన్నికల కమిషన్ మాన్యువల్‌లో ఇలాంటి అక్రమ పద్ధతులు నివారించడానికి ఎన్నో మార్గదర్శక సూత్రాలు పొందుపర్చారు. ఉదాహరణకు హెచ్చుసంఖ్యలో ఒకే ఇంటి నుంచి ఓట్ల నమోదు కోసం ఎన్నో దరఖాస్తులు ఇవ్వడం నిషిద్ధంఅయితే ఒకే కుటుంబంలో నిజంగా ఎక్కువ సంఖ్యలో దరఖాస్తుదారులు, సభ్యులుగా ఉంటే ఎంక్వైరీ చేసి అనుమతించవచ్చు. బూత్ లెవల్ ఏజెంట్ల పాత్రను గురించి ప్రస్తావించక తప్పదు. ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టినదే బూత్‌స్థాయిలో ఏజెంట్ల పాత్ర.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లు బూత్‌స్థాయి అధికారులకు సహాయపడొచ్చు. బూత్ లెవల్ ఏజెంట్లుగా గుర్తించబడాలంటే వారు అదే చోట ఎలక్టొరల్ లిస్టులో ఓటర్‌గా నమోదు కాబడి ఉండటం తప్పనిసరి. వాళ్ల ముఖ్య కార్యక్రమం కొత్త ఓటర్లను నమోదు చేసుకోవాలన్నా, చెల్లుబాటులో లేని ఓటర్లను తొలగించాలన్నా డ్రాఫ్ట్ రోల్స్‌ను పరిశీలించే అవకాశం వారికిఉంది. తప్పులు సరిదిద్దే పనితోపాటు ఏ లోపాన్నైనా సవరించే బూత్ లెవల్ ఆఫీసర్‌కు సహాయపడవచ్చు. ఎలక్షన్ కమిషన్ అందుకనే రివిజన్ దశలో బూత్ కమిటీలు ఏంచేస్తున్నట్లు అన్న సహేతుకమైన ప్రశ్నను, తప్పులను ప్రశ్నిస్తున్న రాజకీయ పార్టీల ముందు లేవనెత్తింది. ఏది ఏమైతేనేం కేవలం ఎన్నికల కమిషన్ మీదనే భారంఅంతా వేసి వాతావరణం ఎన్నికల్లోఅనుకూలంగా లేకపోతే రాజకీయ పార్టీలు ఏదో లొసుగులను వెలికితీసి కమిషన్‌ను తప్పుపట్టడం అలవాటు చేసుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా, పార్టీలకున్న పాత్ర ముఖ్యంగా ఎన్నికల నిర్వహణలో ఏ విధంగా సహకరించాలన్న మూలసూత్రాన్ని విస్మరిస్తున్నారు. 1990 లో శేషన్ ఎన్నికల ప్రధానాధికారిగా ఉన్నప్పుడు కమిషన్‌కు పదునైన పనితీరును, ఎలక్టొరల్ అక్రమాలను ఎదుర్కోటానికి మాన్యువల్‌ను దుమ్ముదులిపి చట్టపరంగా చర్యలు ఎవరినీ లెక్క చేయకుండా చేపట్టడంతో ప్రతిభతోకూడిన బలమైన ఎన్నికల కమిషన్‌గా శేషన్‌కమిషన్ ప్రపంచ చరిత్రలోనే మిగిలిపోయింది. ఎన్నికల్లో అభ్యర్థులు పార్టీలు హద్దును అతిక్రమించి ఖర్చు పెట్టున్నప్పుడు తీసుకుంటున్న చర్యలు పేలవంగా ఉన్నాయి.ఎన్నికల పండుగను డబ్బులు సంపాదించే పండుగగా ఓటర్లు భావించేస్థితికి మన నాయకులు తీసుకొని వచ్చారు. ఓటర్లు తమకు ఉన్న విలువగమనించి బాధ్యతగా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. రాజకీయపార్టీలు స్వప్రయోజనాల కోసం కాకుండా ప్రజాస్వామ్య పరిధిలోన్యాయంగాఎన్నికలు జరిగేట్లు చూడాలి.అప్పుడేఎన్నికల కమిషన్‌ను తప్పుపట్టే హక్కు ఎవరైనా పొందగలరు. ●

# 'బై వన్,గెట్ వన్'లో లాభ నష్టాలెంత!

డి జె మోహన రావు

అత్యుత్తమమైనదిగా కనిపించేది అబద్ధం కావచ్చు. ఒకటి కొంటే ఒకటి ఉచితం అనే నినాదం వెనుకనున్న వాస్తవం ఇదే. ఒక వస్తువు కొనుగోలుపై మరొకటి ఉచితం అని ప్రకటిస్తే మన మనసులో ఏదో ఒక మూల సంతోషం కలుగుతుంది. 'బై వన్ గెట్ వన్ ఫ్రీ' (బోగో) అనే ఈ నినాదం వినియోగదారుల మనస్తత్వంలో ఒక లోతైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఒక ఆకర్షణీయమైన బహుమతిలా కనిపించినా దాని వెనుక బలమైన వాణిజ్య వ్యూహాలు దాగి ఉంటాయి. నేటి వినియోగదారుడిగా మనం కేవలం ఆకర్షణకు లోనై కాకుండా, దీనిలోని ఆర్థిక గూఢార్థాలను విశ్లేషించడం అవసరం. ఇది కేవలం ఒక ఆఫర్ కాదు. మన ఆర్థిక నిర్ణయాలను ప్రభావితం చేసే ఒక శక్తివంతమైన సాధనం. వ్యాపార సంస్థలకు ఈ ఆఫర్ కేవలం అమ్మకాలను పెంచుకునే సాధనం మాత్రమే కాదుఇది ఒక సమగ్రమైన వాణిజ్య వ్యూహం. ఒక సంస్థ తమ గోడౌన్లలో పేరుకు పోయిన పాత సరుకును త్వరగా ఖాళీ చేయడానికి ఇది ఒక సమర్థవంతమైన మార్గం. అలా చేయడం వల్ల కొత్త సరుకుకు స్థలం దొరకడమే కాకుండా నిల్వ ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయి. అంతేకాకుండా ఇది మార్కెట్లోకి కొత్తగా ప్రవేశపెట్టిన ఉత్పత్తులకు ఒక వేదికగా పనిచేస్తుంది. ఈ ఆఫర్ ద్వారా ఒక వస్తువు ధరకే రెండు వస్తువులు వస్తాయి కాబట్టి వినియోగదారులు ఆ కొత్త ఉత్పత్తిని ప్రయత్నించడానికి సుముఖత చూపుతారు. ఈ వ్యూహం సంస్థకు ఒకేసారి రెండు లక్ష్యాలను సాధించే అవకాశాన్ని ఇస్తుంది. పాత నిల్వలను తగ్గించడం, కొత్త ఉత్పత్తికి మార్కెట్‌ను సృష్టించడం. మార్కెట్‌లో పోటీని ఎదుర్కోవడానికి, తమ సంస్థే అత్యుత్తమమైన ఆఫర్లను అందిస్తుందని నిరూపించుకోవడానికి కూడా ఈ వ్యూహం ఉపయోగపడుతుంది. బొగో ఆఫర్‌ను పైపైన చూసినప్పుడు అది పూర్తిగా మనకు లాభదాయకంగా కనిపిస్తుంది.




మనం తరచుగా ఉపయోగించే వస్తువులపై ఈ ఆఫర్ ఉన్నప్పుడు, మన జేబుకు నిజంగానే కొంత ఉపశమనం లభిస్తుంది. కానీ దాని వెనుక ఉన్న కొన్ని సున్నితమైన అంశాలను మనం తప్పకుండా గమనించాలి. అనేక సందర్భాలలో వ్యాపారులు అసలు వస్తువు ధరను కృత్రిమంగా పెంచి ఆ తర్వాత ఈ ఆఫర్‌ను ప్రకటిస్తారు. అంటే, మనం రెండు వస్తువుల ధరను ఒకే వస్తువుపై చెల్లిస్తున్నామని మనకు తెలియకుండానే మోసపోతాం. అంతేకాక, ఈ ఆఫర్‌కు ఆకర్షితులై మనకు అవసరం లేని వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా మన డబ్బును దుబారా చేస్తాం. ఇది మనకు ఆర్థికంగా ఎలాంటి ప్రయోజనం చేకూర్చకపోగా, మన జేబుకు మరింత భారం అవుతుంది. ఈ ఆఫర్లను చూసి అనవసరమైన కొనుగోళ్లు చేయడం వల్ల మనకు ఉపశమనం లభించకపోగా, ఇంట్లో వాడని వస్తువుల నిల్వ పెరుగుతుంది. అమ్మకాల ఒత్తిడికి లోనుకాకుండా తెలివైన కొనుగోలుదారుడిగా ఉండటమే ఈ మాయాజాలం నుండి బయటపడే మార్గం. ఈ ఆఫర్‌ను చూసిన వెంటనే ఉద్వేగపూరితమైన నిర్ణయాలు తీసుకోకుండా ఒక నిశ్శబ్దమైన విశ్లేషణ చేయాలి. ఆ వస్తువు మీకు నిజంగా అవసరమా అని ప్రశ్నించుకోవాలి. అవసరం అనుకుంటే ఒకటి కొంటే ఒకటి ఫ్రీగా వస్తుందంటే సంతోషమే. అవసరం లేకున్నా కొనుగోలు చేయడం అంటే డబ్బులు వృథా. కొంతమంది ముందుకు ఎప్పుడన్నా ఉపయోగపడుతుందిలే అనుకుంటారు. అలాంటి వారు చాలా మంది ఉన్నారు. ఆఫర్‌లో ఉన్న వస్తువు అసలు ధరను ఇతర చోట్ల పరిశీలించాలి. దాని నాణ్యతను గురించి తెలుసుకోవాలి. బైన్ వన్ గెట్ వన్ ఫ్రీ కేవలం 'ఉచితం' అనే పదం కోసం అనవసరమైన వస్తు వులను కొనడం మన ఆర్థిక భవిష్యత్తుపై చేసే ఒక బలహీనమైన దాడి. ఎందుకంటే అత్యుత్తమమైన ఆదా అనేది ఆకర్షణీయమైన ప్రకటనల నుండి రాదు. అది మీ అవగాహనతో కూడిన, తెలివైన కొనుగోలు నిర్ణయాల నుండి మాత్రమే వస్తుంది. కాబట్టి ఇకపై మనం ఇటువంటి ఆఫర్‌ను చూసినప్పుడు కేవలం ఒక ఆఫర్‌గా కాకుండా అది ఒక ఆర్థిక పరీక్షగా భావించి, విజయవంతంగా దాటాలి. ●

# పంచాయతీలే ప్రగతికి పట్టుకొమ్మలు



డాక్టర్ తిరునవారి శేషు

దేశ ప్రగతికి పంచాయతీలే పట్టుకొమ్మలు గ్రామ స్వరాజ్యమే దేశ సౌభాగ్యంగా భావిస్తాం కాబట్టి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం, గ్రామీణ అభివృద్ధి కోసం బడ్జెట్‌లలో నిధుల కేటాయింపు, ప్రత్యేక కార్యక్రమాలు, పథకాల రూపకల్పనతో పాటు ప్రణాళికలలో కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. తెలంగాణ స్వభావికంగా వ్యవసాయక రాష్ట్రం 61 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తుంది కాబట్టి రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణ అభివృద్ధి రంగాలకి బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించటమే కాదు పల్లె ప్రగతి లాంటి ప్రత్యేక కార్యక్రమాలను కూడా రూపొందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు బడ్జెట్‌లలో గ్రామీణాభివృద్ధి కోసం సగటున 30 వేల కోట్ల రూపాయలను కూడా కేటాయిస్తుంది. దశాబ్దాలుగా గ్రామపంచాయతీల నిధులు, విధుల విషయంలో వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. గ్రామ పంచాయతీలు స్వయం పోషక ఆర్థిక వ్యవస్థలు కాకపోవటం వలన నిధుల కోసం గ్రామపంచాయతీలు ప్రభుత్వాలు ఇచ్చే నిధులు, గ్రాంట్స్‌పై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్థిక సంఘం కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేసే నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించే నిధులే గ్రామ పంచాయతీలకి ప్రధాన ఆర్థిక వనరులు అయితే ప్రభుత్వాలు సకాలంలో గ్రామపంచాయతీలకి నిధులు విడుదల చేయకపోవటం వలన గ్రామీణ ప్రాంతాలలో పౌర సేవలు అందించడంలో, మౌలిక సదుపాయాలు కల్పించడంలో పంచాయితీ పాలకవర్గాలు వైఫల్యం చెందుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 2019లో మొదటిసారి 12,751 గ్రామపంచాయతీలకి ఎన్నికలను నిర్వహించారు కాబట్టి 2020 నుండి ప్రతి సంవత్సరం కేంద్రం నుండి పంచాయతీలకు 1430 కోట్ల రూపాయల నిధులు విడుదలైనాయి. 2020-21 నుండి 2023-24 వరకు 6051 కోట్ల రూపాయల నిధులు పంచాయతీలకు కేంద్రం నుండి అందినాయి. కానీ 2024 ఫిబ్రవరి నుండి ఎన్నికైన గ్రామ పంచాయతీల పాలక వర్గాల కాల పరిమితి ముగిసిపోవటం పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలోకి రావటం రాష్ట్ర ప్రభుత్వం గత 19 నెలలుగా గ్రామ పంచాయతీలకి ఎన్నికలు నిర్వహించకపోవటం వలన 15 వ ఆర్థిక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పంచాయతీలకు రావలసిన 1514 కోట్ల రూపాయలను నిలిపివేసింది. అలాగే 2025 -26 ఆర్థిక సంవత్సరానికి రావలసిన 1477 కోట్ల రూపాయల నిధులను కూడా నిలిపివేసే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ ఎన్నికలను నిర్వహించకపోవటం వలన దరిదాపు 3000 కోట్ల రూపాయల నిధులు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఒకవైపు కేంద్రం నుండి వచ్చే నిధులు రాకపోవటం మరొకవైపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవటం వలన ఎన్నికైన ప్రజాప్రతినిధులు లేకపోవడంతో గ్రామ పాలనా వ్యవస్థ పడకేసిందనే చెప్పాలి. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధం, వీధి దీపాలు, డ్రైనేజ్ వ్యవస్థ, త్రాగునీరు, రోడ్లు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారుల ఎంపిక, సాధారణ పాలనా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 2019లో మొదటిసారి గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించారు. మళ్లీ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు 12,778 గ్రామపంచాయతీలకు సెప్టెంబర్ 30 లోపు రెండోసారి ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించబోతుంది. అయితే అవినీతి రహిత, అంకితభావం, సమర్థవంతమైన వారిని పంచాయతీ ప్రెసిడెంట్‌లుగా ఎన్నుకోవడం ద్వారా గ్రామ పాలనావ్యవస్థని కొత్త పొంతలు తొక్కించవచ్చు. అలాగే గ్రామీణ అభివృద్ధి పట్ల ప్రభుత్వ దృక్పథం, వ్యూహాలు కూడా మారాలి. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ గ్రామీణ అభివృద్ధి సాధనలో ఒక విప్లవాత్మకమైన మార్పుగానే చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రాయోజిత కార్యక్రమాలను సమర్థవంతంగా ఉపయోగించటం, విద్యా, ఆరోగ్యం, పారిశుధ్యం, త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, పేదలకి పక్కా ఇళ్ళు లాంటి మౌలిక వసతులను కల్పించటం, వ్యవసాయ ఆధార, అనుబంధ రంగాలు, చేతివృత్తులు, గ్రామీణ చిన్న పరిశ్రమల విస్తరణ ద్వారా ఉపాధి రంగాన్ని విస్తరించటం, ఆధునిక సాంకేతికతతో గ్రామీణ వ్యవస్థని అనుసంధానం చేయటం ద్వారా గ్రామీణ అభివృద్ధిని సాధించే అవకాశాలు ఉంటాయి. గ్రామపంచాయతీలను మహిళలకు రిజర్వ్ చేసిన తర్వాత తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో గుణాత్మకమైన మార్పు కనిపిస్తుంది. ఆళ్లగడప గ్రామపంచాయతీలో చేసిన ప్రయోగం, గంగదేవపల్లి అభివృద్ధి నమూనా, అన్నా హాజారే నేతృత్వంలో రాలేగావ్ సిద్ధి అనుభవాలు రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు విస్తరిస్తే గ్రామీణ అభివృద్ధిలో నవశకం మొదలవుతుంది. అభివృద్ధిలో గ్రామీణప్రాంతాల భాగస్వామ్యం పెరగకుండా గ్రామీణ ప్రజల ఆదాయాలు పెరగకుండా 2035 నాటికి తెలంగాణ రాష్ట్రం ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగలేదనే వాస్తవాన్ని పాలకులు గ్రహించాలి. గ్రామీణ అభివృద్ధిని కాంక్షి ంచే ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా పంచాయతీలకి సకాలంలో ఎన్నికలు నిర్వహించటంతో పాటు నిధులు విధులతో గ్రామ పాలనా వ్యవస్థని బలోపేతం చేసినప్పుడే గ్రామీ ణాభివృద్ధి అనే స్వప్నం సాకారమవుతుంది. ●



# 30 రోజుల్లో బెయిలు లేదా రాజీనామా



## అరెస్టయితే ప్రధానికైనా, ముఖ్యమంత్రికైనా అదే నియమం

### జైలునుంచి పాలన న్యాయం కాదుకదా!: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ముఖ్యమంత్రి అయినా, ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా? అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. మన ప్రజా స్వామ్యానికి అదిమర్యాదపూర్వకంగాఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు.మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా అంశంపైనా స్పందించారు. విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయగల మని అనుకుంటున్నారు. వారు జైలునే సిఎం, పిఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డిజిపి, చీఫ్‌సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మాపార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదు అని అమిత్ షా అన్నారు. ప్రధానిగానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీ నామా చేయాలి. అలా చేయకపోతే చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం.

చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోడీనే దీన్ని సవరణలో చేర్చారు. ఆయనకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రధాని జైలుకెళితే ఆయనైనా రాజీ నామా చేయాల్సిందే. ఎన్నికైన ప్రభుత్వం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంత రాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా? అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిప డ్డారు. ఈ బిల్లు ఖచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విప క్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండిం చారు. ఈ సందర్భంగా 2013నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్‌గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేదికాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వవైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుంది. అని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా అంశాన్ని ఆయన ప్రస్తావించారు. ధన్‌ఖడ్‌జీ రాజ్యాంగ పదవిలో కొనసాగారు. ఆయన పదవీకాలంలోఎన్నో మంచి పనులు చేశారు. వ్యక్తిగత అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు రాజీనామా చేశారు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతి పక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదుఅని అమిత్ షా స్పష్టంచేశారు. త్వరలో జరగబోయే ఉపరాష్ట్ర పతి ఎన్నిక గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతిని తూర్పు భారతం నుంచి ఎన్నుకున్నాం. ఇప్పుడు ఉపరాష్ట్రపతి దక్షిణాది నుంచి ఉండాలని అనుకున్నాం. దీనికి, తమిళనాడు ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదు అని తెలిపారు.



ఫిజి ప్రధాని సిత్వెని రబుకా సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ దృశ్యం



# రాజస్థాన్‌లో భారీ వరదలు

### రెండు కిలోమీటర్ల మేర గొయ్యి!

**జైపూర్, ఆగస్టు 25:** గతకొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాజస్థాన్‌లో భారీ వరదలు పోటెత్తాయి. వర్షాల వల్ల సుర్వాల్ జలాశయం పొంగి పొర్లటంతో రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ గ్రామంలో 2కిలోమీటర్ల మేర గొయ్యి ఏర్పడి జలపాతాన్ని తలపిస్తోంది. పొలాల మీదుగా నిరు ఉధృతంగా ప్రవహించి జదవత గ్రామాన్ని ముంచెత్తడంతో విధ్వంసం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.సవాయ్ మాధోపూర్‌లో 2 కిలోమీటర్ల పొడవు, 100 అడుగుల వెడల్పు, 55 అడుగుల లోతున బిలం ఏర్పడడంతో గ్రామా నికి రాకపోకలు నిలిచిపోయాయన్నారు. వర్షం ఇలాగే కొనసాగితే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందన్నారు. నీటి ఉధృతికి రెండు ఇళ్లు, పలుదుకాణాలు, రెండు దేవాల యాలుకూలినట్లు అధికారులు తెలిపారు. పోలీ సులు, భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నారు. సమీపంలోని ఇళ్లను ఖాళీ చేయించి గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కరోడి లాల్ మీనా పేర్కొన్నారు. బిలంలోకి చేరుకున్న నీటిని యంత్రాల సహాయంతో మళ్లించాలని అధికారు లను ఆదేశించారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో నేల కొతను ఆపడం అసాధ్యమన్నారు. ఇదే విధంగా రాష్ట్రంలోని పలు గ్రామాలు వరద నీటిలో మునిపోయినట్లు అధికారులు పేర్కొ న్నారు. నిమోడా అనే గ్రామంలో దాదాపు 400 ఇళ్లు కూలిపోవడంతో అక్కడి ప్రజలు నిరాశ్రయు లయ్యారని వారిని సహాయక శిబిరాలకు తరలిం చామని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సైన్యం, జాతీయ రాష్ట్ర విపత్తు సహాయ దళాలు సహాయక చర్యలు అందిస్తున్నాయన్నారు.

# రష్యాలో భారత్ కార్మికులకు డిమాండ్

**మాస్కో, ఆగస్టు 25:** రష్యాలో భారత కార్మిక శక్తికి డిమాండ్ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. రష్యన్ కంపెనీలు.. ముఖ్యంగా యంత్రాలు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లోని సంస్థలు భారతీయులను నియమించుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు అక్కడి భారత రాయబారి వినయ్‌కుమార్ తెలి పారు. రష్యాలో ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకునేందుకు భారతీయుల సంఖ్య పెరుగు తుండటంతో కాన్సులర్‌సేవలను మరింత విస్తరి స్తున్నట్లు చెప్పారు. అమెరికా, బ్రిటన్ తదితర పాశ్చాత్య దేశాలు వలసలపై ఆంక్షలు విధిస్తున్న వేళ.. ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. 'రష్యాలో మానవ వనరుల అవసరం ఉంది. భారత్ వద్ద నైపుణ్యం కలిగిన కార్మిక శక్తి ఉంది. ఈ క్రమంలోనే స్థానిక చట్టాలను అను సరించి కంపెనీలు భారతీయులను నియమించు కుంటున్నాయి. ఇక్కడికి వచ్చిన వారిలో ఎక్కువ మంది నిర్మాణ, వస్త్రరంగాల్లో ఉపాధి పొందుతు న్నారు. యంత్రాలు, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో భారతీయులకు డిమాండ్ పెరుగుతోంది' అని ఓ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో వినయ్‌కుమార్ వెల్లడించారు.

స్థానికంగా భారతీయ కార్మికుల సంఖ్య పెరుగుతుండటంతో.. పాస్‌పోర్ట్ పొడి గింపు వంటి కాన్సులర్ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధానికితోడు యువ రష్యన్లు ఫ్యాక్టరీల్లో పనిచేసేందుకు విముఖత చూపుతుండటం వంటి కారణాలతో.. 2030 కల్లా రష్యాలో 31 లక్షల మంది కార్మికులకు కొరత ఏర్పడనున్నట్లు అంచానా.

ఈ నేపథ్యంలో ఇక్కడి పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మిక కొరతను తీర్చడానికి ఈ యేడాది చివరికల్లా నిపుణులైన 10 లక్షల మంది భారతీయ కార్మికులను తీసుకోవాలని మాస్కో వ్యూహకర్తలు భావిస్తున్నట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి.

## అమెరికాలో లాబీయింగ్‌కు

# భారత్ ముమ్మర యత్నాలు!



**వాషింగ్టన్, ఆగస్టు 25:** అమెరికా విధించిన అదనపు సుంకాలు అమల్లోకి రావడానికి కొన్ని రోజులముందే భారత్ లాబీయింగ్ యత్నాలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వంతో వ్యూహాత్మక అంశాల్లో కమ్యూ నికేషన్లు నిర్వహించడం, సోషల్ మీడియా, మీడియా రిలేషన్స్, డిజిటల్ ఆడిట్ వంటివాటిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక సంస్థను నియమించుకొంది. ఫారెన్ ఏజెంట్ రిజిస్ట్రేషన్ ఫైలింగ్ ప్రకారం.. భారత దౌత్య కారాలయం నెలకు 75,000 డాలర్లు చెల్లించేలా మూడు నెలలకు మెర్క్యురీ పబ్లిక్ ఆఫైర్స్ సంస్థతో ఒప్పందం చేసుకొంది. ఇది ఈ నెల 15 నుంచి అమలు లోకి వచ్చింది. మెర్క్యురీ సంస్థ మాజీ రిపబ్లికన్ సెనెటర్ డేవిడ్ విట్టర్, 2020 ట్రంప్ ట్రాన్సిషన్ బృందం కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా చేసిన బ్రయాన్‌తో కలిసి భారత్ కోసం పనిచేస్తుంది. న్యూయార్క్ రాష్ట్రానికి సెనెటర్‌గా ఎన్నికైన తొలి ఇండో-అమెరికన్ కెవిన్ థామస్ సాయం చేయను న్నారు. ప్రస్తుతం ట్రంప్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సూసీ విలిస్ మెర్క్యురీ సంస్థతో సంబంధాలున్నాయి. 2024వరకు ఆమె ఈ సంస్థకోసం రిజిస్టర్డ్ లాబీ యిస్ట్‌గా పనిచేశారు. ఆ తర్వాత శ్వేతసౌధంలో బాధ్యతలు చేపట్టారు. బ్రయాన్ గతంలో ట్రంప్ ప్రచార బృందంలో, జెడివాన్స్ సెనెట్‌కు పోటీ చేసినప్పుడు పనిచేశారు. విమర్శలు వచ్చాక.. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత పాకిస్థాన్ చాలా వేగంగా ఆయనతో సంబంధాలను బలోపేతం చేసుకొంది. భారత్ మాత్రం కొంత వెనకబడిందనే విమర్శలు వచ్చాయి. ఇక పాక్ నాయకత్వం ట్రంప్ మాజీ బాడీగార్డ్ కీత్ షల్లర్ నిర్వహిస్తున్న లాబీయింగ్ సంస్థను నియమించుకొంది. మరోవైపు భారత్ ఇప్పటికే ట్రంప్ మాజీ సహాయకుడు జేసన్ మిల్లర్‌కు చెందిన ఎస్‌హెచ్‌డబ్ల్యు పార్టనర్స్ ఎల్ఎల్‌సిని నియమించుకొని నెలకు 1.50 లక్షల డాలర్లు చెల్లిస్తున్నాం. అమెరికాలో కీలకమైన ఒప్పందాలు, ఇతర పనులను పూర్తి చేసుకోవడానికి లాబీయింగ్ సంస్థలను నియమించుకోవడం కొత్తేమీ కాదు. చాలా దేశాలు వీటితో కలిసి పనిచేస్తుంటాయి.

**రష్యాను అదుపు చేయడానికే భారత్‌పై చర్యలు..**

రష్యా దూకుడును అదుపు చేయడానికి ట్రంప్ సర్కారు చాలా చర్యలు తీసుకొందని ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ వెల్లడించారు. దీనిలో భాగంగానే భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించినట్లు పేర్కొన్నారు. ఆయన ఎన్‌బిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఎక్కడ తక్కువకు వస్తే అక్కడే చమురు కొంటాం



### రష్యాలో భారత్ దౌత్యవేత్త వినయ్‌కుమార్ స్పష్టీకరణ

**మాస్కో, ఆగస్టు 25:** రష్యా నుంచి భారత్ క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకోవటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. రష్యాతో ఆయిల్ ఒప్పందాలు రద్దు చేసుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని కొన్ని నెలల క్రితమే ట్రంప్ హెచ్చరించారు. భారత్, రష్యానుంచి క్రూడ్ ఆయిల్ కొనటం అంటే.. ఇక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి రష్యాకు నిధులు సమకూరుస్తున్నట్లే అని ఆయన అన్నారు. ట్రంప్ హెచ్చరికల్ని భారత్ ఏమాత్రం లెక్కచేయలేదు. రష్యా నుంచి క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటూ ఉంది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. ఏకంగా 50 శాతం టారీఫ్ విధిం చారు. అయినా కూడా భారత్ వెనక్కు తగ్గలేదు. ఈ విషయంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ వారం రోజుల క్రితం మాట్లాడారు. తాము ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. తమకు భారత ప్రజల ప్రయోజనాలే ముఖ్యం అని అన్నారు. ఈనేపథ్యంలోనే రష్యాతన మిత్ర దేశం భారత్‌కు బంపర్ ఆఫర్ ఇచ్చింది. క్రూడ్ ఆయిల్‌పై5శాతం డిస్కౌంట్ ప్రకటించింది.

**ఎక్కడ తక్కువకు దొరికితే అక్కడే కొంటాం..**

రష్యానుంచి భారత్ క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకోవటంపై రష్యాలోని భారత అంబాసిడర్ వినయ్‌కుమార్ స్పందించారు.

తాజాగా, రష్యా ప్రభుత్వ మీడియా టాస్ ఏజెన్సీకి ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశంలోని ఆయిల్ కంపెనీలు ఆయిల్ ఎక్కడ తక్కువకు దొరికితే అక్కడే కొంటాయి.

భారత ప్రభుత్వానికి దేశప్రజల ప్రయోజనాలే ముఖ్యం.

ప్రజలకు సరిపడా ఆయిల్ అందించ డానికి తగిన చర్యలు తీసుకుంటుంది. రష్యాతో పాటు పలుదేశాలకు భారత్ పర స్పరసహకారం అందించటంవల్ల జాతీయ ఆయిల్ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ ఆయిల్ మార్కెట్ నిలకడగా ఉంది. అంతెందుకు.. రష్యాతో అమెరికాకూడా వ్యాపారాలు చేస్తోంది కదా..' అని అన్నారు.

# వివాదాస్పదంగా గోర్ నియామకం



### భారత్-అమెరికా మధ్య ట్రంప్ పెట్టిన మరో చిచ్చు

**వాషింగ్టన్, ఆగస్టు 25:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్‌లో అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవే క్షకుడిగా నియమించడం దౌత్య వర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరే కించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 యేళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీత మైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు.

**భారత్ ప్రాధాన్యం తగ్గించినట్లా?**

గోర్ నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసి యాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అని అన్నారు. పాకిస్థాన్‌సహా పొరుగు దేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈచర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకే గాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూఢిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకిం చిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కను మరుగవుతుందని చెప్పారు. ఇకపోతే.. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియమాకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుంద న్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకు తీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను కూడా కలపడం ఇబ్బందికరమే అనితెలిపారు. వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోడీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని పొలిటికో పత్రిక పేర్కొంది. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంత రాలు, ఇతరసందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

**నాడు ఒబామా ప్రయత్నాన్ని వ్యతిరేకించిన భారత్..**

2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత్-పాక్-అఫ్ఘానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తా నికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్ఘానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు వికీలీక్స్‌లో బహిర్గమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు.

**ట్రంప్-మస్క్ వివాదాన్ని ఎగదోసి..**

శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పర పతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ సానా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనేట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ విభేదాలు తీవ్రస్థాయిలోఉన్నాయి. అదేసమయంలో ఇస్సాక్ మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చి నట్లు గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా ఉన్న మస్క్ చివరిరోజున.. నాసా చీఫ్‌పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనేట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీకాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టికి సెనెట్ ఆమోదముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు.

# గాజా ఆస్పత్రిపై ఇజ్రాయెల్ మళ్లీ భీకర దాడులు..

### ముగ్గురు జర్నలిస్టులు సహా 15 మంది మృతి



**టెల్అవీవ్, ఆగస్టు 25:** హమాస్ అంతమే లక్ష్యంగా గత 22 నెలలుగా గాజా నగరంపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. తాజాగా గాజా నగరంలోని పలు ప్రాంతాలపై ఐడిఎఫ్ దాడులకు తెగబడింది. నాజర్ ఆస్పత్రిపై సోమవారం జరిపిన దాడుల్లో ముగ్గురు జర్నలిస్టులు సహా కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్య అధికారులు తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల్లో ఒక రాయిటర్స్‌కు చెందిన హతేమ్ ఖలీద్, ఓ ఫొటోగ్రాఫర్ అని స్థానిక వార్తాసంస్థ తెలిపింది. 2023 అక్టోబరు 7న మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటివరకూ గాజాలో ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన పాలస్తీనియన్ల సంఖ్య 62 వేలు దాటింది. లక్షలాది మంది గాయపడ్డారు. ఇక ఈ యుద్ధంలో సుమారు 200 మందికిపైగా మీడియా వర్కర్స్ మరణించారు.

**గాజా సిటీపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం.. 64 మంది మృతి**

గాజా సిటీపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. వైమానిక దాడులతోపాటు.. ట్యాంకులతోనూ విరుచుకుపడుతోంది. గత 24 గంటల వ్యవధిలో 64 మంది మృతి చెందారని, 300 మందికి గాయాలయ్యాయని హమాస్‌కు చెందిన ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. గాజాసిటీ లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్‌కు ఇజ్రాయెల్ 60 వేల మందితో రిజర్వు దళాలను రంగంలోకి దింపింది. మొత్తం గాజాస్ట్రిప్‌ను ఆక్రమించే ఉద్దేశం ఉందని బందీల విడుదలపై హమాస్‌తో పరోక్ష చర్చలు విఫల మైన తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్న సంగతి తెలిసిందే. యెమెన్ రాజధాని సనాపై ఇజ్రాయెల్ ఆదివారం దాడులు చేసింది. ఓ విద్యుత్‌కేంద్రం, గ్యాస్ స్టేషన్‌పాటు రాజధాని వ్యాప్తంగా వివిధ ప్రాంతాలపై బాంబుల కురిపించింది.

## సంక్షిప్తంగా..

### ఇడి దాడులతో గోడదూకబోయిన ఎమ్మెల్యే



**కోల్‌కతా, ఆగస్టు 25:** పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలువురు నేతల ఇళ్లపై దాడులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఇడి అధికారులు ముర్షిదాబాద్ జిల్లాలోని తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే జిబన్ కృష్ణ సాహా నివాసం సహా ఆయనకు సంబంధించిన పలు ప్రదేశాలపై దాడులు నిర్వహించారు. అయితే సోదాల గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే తమ ఇంటి మొదటి అంతస్తు నుంచి కిందకు దూకి గోడ దూకి పారిపోయేందుకు యత్నించారు. ఇంటి బయట కాపలా అధికారులు కృష్ణ సాహాను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పారిపోయే క్రమంలో ఎమ్మెల్యే తన వద్ద ఉన్న సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు తన మొబైల్ ఫోన్‌ను ఇంటికి సమీపంలోని చెరువులోకి విసిరేసినట్లు అధికారులు తెలిపారు. మరో రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపామన్నారు. ఇంటి నుంచి పారిపోవడానికి ఎందుకు ప్రయత్నించారనే విషయంపై కృష్ణ సాహాను విచారిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో 2023 ఏప్రిల్‌లో సిబిఐ అధికారులు కృష్ణ సాహాను అరెస్టు చేశారని, 2025 మేలో ఆయనకు బెయిల్ మంజూరయిందని తెలిపారు. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కార్ రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షను 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు.

### నటి ఆరోపణలు.. ఎమ్మెల్యేను సస్పెండ్ చేసిన కాంగ్రెస్



**తిరువనంతపురం, ఆగస్టు 25:** కేరళ కాంగ్రెస్‌లో ఓ నటి చేసిన ఆరోపణలు కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ అతనిపై చర్యలు చేపట్టింది. ఎమ్మెల్యే రాహుల్ మామకుటత్తిల్‌ను ప్రాథమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేసింది. ఆయన పాలక్కాడ్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఓ ప్రముఖ పార్టీకి చెందిన యువనేత తనతో అనుచితంగా వ్యవహరిస్తు న్నాడని, మూడేళ్లుగా వేధిస్తున్నారంటూ రీని జార్జ్ అనే నటి ఓ ఇంటర్వ్యూలో ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు ఆ పార్టీ సీనియర్ల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. రాహుల్ పేరును ఆమెనేరుగా ప్రస్తావించనప్పటికీ బిజెపి, సిపిఎం శ్రేణులు ఆయన ప్రమేయం ఉందని ఆరోపించాయి. రాజీనామా చేయాలని నిరసనలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ రాజీనామా ప్రకటించారు. నాపై వచ్చిన ఆరోపణల విషయంలో పార్టీ పెద్దలతో మాట్లాడాను. వారెవరూ నన్ను రాజీనామా చేయాలని డిమాండ్ చేయలేదు. ఆ నటి నా స్నేహితురాలు. ఆమె ఆరోపణలు చేసిన వ్యక్తి నేనేకాదని నమ్ముతున్నాను. నేను ఎటువంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడలేదుఅని రాజీనామా అనంతరం పేర్కొన్న సంగతి తెలిసిందే. అయినా విమర్శలు ఆగకపోవడంతో ఇప్పుడు పార్టీ చర్యలు తీసుకుంది.

### యుపిలో ట్రాక్టర్, కంటైనర్ ఢీ: 8 మంది మృతి

**లక్నో, ఆగస్టు 25:** ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లా ఘటల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి 2.15 గంటల సమయంలో 34వ జాతీయ రహదారిపై బులంద్‌షహర్, అలీగఢ్ సరిహద్దుల్లోని ఘటల్ వద్ద వేగంగా దూసుకొచ్చిన ఓ కంటైనర్ అదుపుతప్పి గోగాజీ భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. దీంతో 8 మంది మృతి చెందారు. మరో 43 మంది గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. బాధితులు యూపీలోని కాస్గంజ్ నుంచి రాజస్థాన్‌లోని గోగామేడికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం 43మంది ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారని, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన ట్రాక్టర్‌ను ఘటనా స్థలం నుంచి తొలగించామన్నారు. ట్రక్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో సమావేశమైన ఎంపి అసదుద్దీన్ ఒవైసి

## హైదరాబాద్‌లో ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించాలి : ఎంపి అసదుద్దీన్‌ఒవైసి

**హైదరాబాద్ (యాకుత్‌పుర), ఆగస్టు 25, ప్రభాతవార్త :** ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను సోమవారం ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసి కలిశారు. కొద్ది రోజులుగా హైదరాబాద్ నగరంలో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవటంతో ప్రజలు ఇబ్బందుల పాల వుతున్నారని ఎంపి ఒవైసి.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా నిలిచిపోయిన ఇంటర్నెట్ సేవలు వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ సమావేశంలో మలక్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్‌బిన్ అబ్దుల్లా బలాలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కూరగాయలకు ఇతర రాష్ట్రాలే దిక్కు

### యేటా 19 లక్షల టన్నుల కొరత

### రాష్ట్ర అవసరాల్లో బయట నుండి 60 శాతం

### మహారాష్ట్ర క్యాలీఫ్లవర్, యుపి మిర్చి, జైపూర్ టమోట

### కొరత ఉన్న వాటిపై దృష్టి సారించని ఉద్యాన శాఖ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వినియోగించే కూరగాయలకు సంబంధించి ఉద్యాన శాఖ వైఫల్యంతో ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. జనాభా అవసరాలకు తగినట్లుగా రాష్ట్రంలో కూరగాయల సాగు జరగడం లేదు. రాష్ట్రంలో కొరత ఉన్న కూరగాయలను ప్రోత్సహించి, వాటిని సాగు చేయించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. ఫలితంగా రాష్ట్ర అవసరాల్లో 60 శాతం ఇతర రాష్ట్రాల నుండే దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కూరగాయల సాగు చేసేందుకు ప్రోత్సాహం లేక, తగిన సమాచారం, సలహాలు ఇచ్చేవారు లేక వాటి సాగు పట్ల రైతాంగం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చివరకు పచ్చి మిర్చికి కూడా ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అగత్యం ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా 3.10 లక్షల ఎకరాల్లో కూరగాయల సాగు అవుతున్నట్లు ఉద్యాన శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో ఏడాదికి 42 లక్షల టన్నుల కూరగాయలు అవసరం కాగా 23 లక్షల టన్నులు మాత్రమే సాగవుతోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 19 లక్షల టన్నుల కూరగాయల కొరత ఏర్పడుతోంది. ఫలితంగా పంటలు అధికంగా పండే తెలంగాణలో ప్రస్తుతం కాయగూరలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. వేసవిలో అన్ సీజన్‌లో 60 శాతం నుండి 70 శాతం కూరగాయలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి అవుతున్నాయి. సాగు ఎక్కువగా జరిగే అక్టోబరు నుండి మార్చి వరకూ మాత్రమే 50 శాతం కూరగాయలు దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్, రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్ నుండి పచ్చిమిర్చి తెలంగాణ రాష్ట్రంలోకి వస్తోంది. శ్రీలంకలో సంక్షోభం కారణంగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆ దేశానికి టమోటాలు, ఇతర కూరగాయలు సరఫరా అవుతుండడంతో తెలంగాణలో కూరగాయల ధరలు భారీగా పెరిగినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్‌లోని సంబాల్ మార్కెట్ నుండి పచ్చిమిర్చి, మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్ హైదరాదాబాద్‌తో సహా తెలంగాణలోని పలు పట్టణాలకు వచ్చినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూరగాయల ధరలు గత నెలతో పోలిస్తే చెప్పకోదగ్గ స్థాయిలో పెరిగాయి. నెల క్రితం కిలో 10 రూపాయలకు అమ్మిన టమోటా ప్రస్తుతం హైదరాబాద్‌లో క్వాలిటీని బట్టి 150 రూపాయలు పలుకుతోంది. బోడ కాకరకాయలు అయితే కిలో 400 రూపాయలు, మిర్చి 130 రూపాయలు, ఇక బీరకాయ, బెండకాయలు తదితర కూరగాయలు అన్నీ కిలోకు 60 రూపాయల పైబడి ధరలు పలుకుతున్నాయి. ఇక క్యాబేజీ విషయానికి వస్తే అన్ని రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు 1,650 క్వింటాళ్లు వస్తోంది. అయితే ఇటువంటి కూరగాయలను తెలంగాణలోనే పండించే అవకాశం ఉన్నా ఉద్యాన శాఖ నిర్లక్ష్యం కారణంగా ఇతర రాష్ట్రాలే దిక్కవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికే మద్దతు

### డిసెంబర్‌లో పార్టీ శతజయంతి వేడుకలు

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా ప్రకటించారు. సోమారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పు చేస్తే ఏ ప్రభుత్వాన్ని అయినా నిలదీసే హక్కు ప్రజలకు, ప్రతిపక్షాలకు ఉంటుందన్నారు. భారత ఎన్నికల కమిషన్ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. కుల రాజకీయాలు, మత రాజకీయాలకు కేరాఫ్‌గా బిజెపి నిలిచిందని మండిపడ్డారు. ఓట్ల చోరీతో బిజెపి అధికారంలోకి రావడం చాలా అన్యాయమని.. ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదన్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నట్టు తెలిపారు.

## ఎసిబి వలలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్

### రూ.25 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన వైనం

**చుంచుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఫెర్టిలైజర్ షాపు యజమాని నుంచి లంచం తీసుకుంటూ వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీబీ డీఎస్పీ రమేష్ వెల్లడించారు. మండలంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు ఇటీవల తనిఖీల్లో భాగం గా యూరియా అమ్మ కాలకు సంబంధించి పాల్వంచ మండలంలోని ఉల్వనూరులో ఉన్న ఫెర్టిలైజర్ షాపు సిబ్బం దిని మీ వద్ద ఎలాంటి లైసెన్సులు లేవని బెదిరించి రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో వారు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు సంబంధిత వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఫోన్ చేసి తాము అంత ఇచ్చుకోలేమని చెప్పడంతో రూ.30 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు తాము రూ.25 వేలు ఇస్తామని చెప్పడంతో సదరు అధికారి ఒప్పుకున్నారు. దీంతో రూ.25 వేలు నగదును సదరు అదికారికి ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



ఎసిబికి పట్టుబడిన వ్యవసాయ అధికారి నరసింహారావు

## ఎస్సారెస్పీలోకి వారం రోజుల్లో 128.394 టిఎంసిల వరదనీరు

### 61.449 టిఎంసిలు బయటకు విడుదల చేసిన అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరామసాగర్ జలాశయంపై ఎగువన మహారాష్ట్ర జైక్వాడ్ నుంచి బాబ్లీ వరకు అనేక ప్రాజెక్టులు నిర్మించి బేసిన్ బయటి ప్రాంతాలకు నీటిని తరలిస్తుండటంతో ప్రతియేడు ఎస్సారెస్పీకి నీరు వచ్చి చేరుతుందా లేదా అనే అనిశ్చితి నెల కొంటుంది. బాబ్లీ ప్రాజెక్టు గేట్లు సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రతియేడు జూలై 1న ఎత్తి అక్టోబర్ 29న దించి వేయాల్సి ఉంటుంది. అంతేకాదు మార్చి 1న బాబ్లీ గేట్లు ఎత్తి 0.6టిఎంసి నీటిని ఎస్సారెస్పీకి వదలాల్సి ఉంటుంది. ఈ సంత్సరం బాబ్లీ గేట్లు ఆనవాయితీగా ఎత్తినా కూడా ఆగస్టు రెండో వారం పెద్దగా నీరు వచ్చి చేరలేదు. మూడోవారం మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ఎస్సారెస్పీలోకి పోటెత్తింది. వారం రోజుల్లోనే 128.394 టిఎంసిల నీటిని ఎస్సారెస్పీ ఒడిసిపట్టింది. అందులో 61.449 టిఎంసిల నీరు ఇందిరమ్మ ఫ్లడ్‌ఫ్లో, మిషన్‌భగీరథ, నిజామాబాద్, నిర్మల్ టిఎస్ఐడి పథకాలద్వారా, గుప్త లిఫ్ట్ ఇరిగేషన్, అనిసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, లక్ష్మీ కెనాల్, కాకతీయ మెయిన్ కెనాల్, జల విద్యుత్ ఉత్పత్తి వంటి అవసరాలు తీర్చుకోవడానికి వినియోగించడంతో పాటు స్పిల్‌వే ద్వారా దిగువకు విడుదల చేసిన 34 టిఎంసిల నీరు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వచ్చిచేరింది. శ్రీరామ సాగర్‌కు ప్రస్తుతం సోమవారం రాత్రి8గంటల వరకు ఎగువ నుంచి 30వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చిచేరుతోంది. అదే స్థాయిలో నీటిని బయటకు వదిలిపెడుతున్నారు. నీటిమట్టం 1090.90 ఫీట్ల ఎత్తులో 80టిఎంసిలనీరు ఇప్పు డు అందులో ఉంది. ఉష్ణోగ్రత పెరిగి పోవడంతో రోజుకు 666 క్యూసెక్కుల నీరు ఆవిరిగా వృధా అవుతోన్నది. జూరాల జలాశయానికి కూడా 3.88 లక్షల క్యూసెక్కుల వరదనీరు ఎగువన కర్ణాటక నుంచి ఆదివారం రాత్రి వరకు వచ్చిచేరింది.

## చంద్రబాబు, వైఎస్ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి కుంటుపడలేదు

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** చంద్రబాబు, వైఎస్ ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ అభివృద్ధి కుంటుపడలేదని, అదే హైదరాబాద్ అబివృద్దిని అణగదొక్కి మీ కుటుంబం వాడుకొని ఆర్థికంగా ఎదిగిందని ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గాంధీభవన్ ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌ను కెసిఆర్ కని పెట్టినట్లు కెటిఆర్ మాట్లాడుతున్నారని అన్నారు. కెటిఆర్‌కి తెలియక మాట్లాడుతున్నారా అర్థం కావడం లేదని అభిప్రా యపడ్డారు. కెసిఆర్ హయంలో నాలుగు ఫ్లై ఓవర్లు, దుర్గం చెరువు సెల్ఫ్ పాయింట్ తప్ప ఏం కాలేదని ఆయన చెప్పారు.బరాబర్ ఎన్నికలు పెడతాం 42 శాతం అంతేకాదు బిసి రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలు వెళ్ళే దమ్ము ఉందా అని అంటున్నారు. పదేళ్లలో 60 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారితే, అప్పుడు మీ దమ్ముకు దుమ్ము పట్టిందా? అని నిలదీశారు. హైదరాబాద్‌లో ఎక్కువ ఎమ్మెల్యేలు గెలిచినా పార్లమెంట్‌లో సున్న వచ్చింది. కంటోన్మెంట్‌లో మూడో స్థానం వచ్చింది. ప్రెస్‌మీట్ మూడు పూటలు పెట్టకపోతే మిమ్మల్ని ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారు. హరీశ్‌రావు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న ప్పుడు డెంగ్యూ మరణాల సంఖ్య ఎంత ఉంది. కేవలం రేవంత్‌రెడ్డి హయంలో మాత్రమే డెంగ్యూ వస్తుం దన్నట్లు చెబుతున్నారని అన్నారు. బిసిపై బిజెపి, బిఆర్ఎస్ లకు చిత్తశుద్ధి ఉంటే 42శాతం పార్టీ పరంగా ఇస్తామని ప్రకటిం చండి. రేవంత్ రెడ్డికి బిజెపి ఎంపిలు కాపాడితే తెలంగాణ నంబర్ వన్ అయ్యేదని అన్నారు. మెట్రో ఫెజ్ 2 వచ్చేది. పది మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీ లో ఉన్నారో చెప్పకోవడం అనేది వాళ్ళ ఇండిజ్యుల్ కెపాసిటీ అని తెలిపారు. చంద్రబాబుకు ఇచ్చే ఇంపార్టెన్స్ బిజెపి ఎంపిలకు కేంద్రం ఇవ్వడం లేదు. తెలంగాణకు రావాల్సిన వాటాను గుజరాత్, ఎపికి కేంద్రం పంపుతుందని ఆవేదన చెందారు.





సోమవారం గాంధీభవన్ మాట్లాడుతున్న ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**ఎంఎంటిఎస్‌తో భువనగిరి ప్రజల కష్టాలు తీరుతాయి**

ఘట్కేసర్ నుండి యాదాద్రి భువనగిరి ఎంఎంటిఎస్ రైలు భూసేకరణ కోసం యాదాద్రి కలెక్టర్, మేడ్చల్ కలెక్టర్‌లు కృషిచేస్తున్నారని భువగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

ఎంపి చామల సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి యాదాద్రికీ వచ్చే భక్తులకు, అప్ అండ్ డౌన్ కార్మికుల కష్టాలు తీరుతాయని ఆయన చెప్పారు.

## 'స్థానిక' ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధం చేయాలి

### సత్యాగ్రహ దీక్షలో ఎంపి ఆర్.కృష్ణయ్య

### మద్దతు తెలిపిన ఎంపి ఈటల రాజేందర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు



సత్యాగ్రహ దీక్షలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్దం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఆర్.కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈదీక్షకు మల్కా జిగిరి పార్లమెంట్ సభ్యు డు ఈటల రాజేందర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్, బీసీ కమీషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, గువ్వల బాలరాజు, ఐఎఎస్ చిరంజీవులు తదితరులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రకారం సమాన వాటా కావాలని డిమాండ్ చేశారు. 76 సంవత్స రాలుగా ముఖ్య మంత్రి, మంత్రి పదవులు కూడా మీరే తీసుకుంటున్నారని, మాకు కనీసం సర్పంచులు, కౌన్సిలర్లు కూడా వద్దా అని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్లు అని హామీ ఇచ్చి, ఇప్పుడు పార్టీ పరంగా ఇస్తామని ప్రకటిస్తున్నారని, పార్టీల పరంగా మాకు భిక్షం వద్దని, 42శాతం రిజర్వేషన్ మా హక్కు, మా హక్కు మాకు కావాలని స్పష్టం చేశారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్ల కోసం ఆర్.కృష్ణయ్య చేస్తున్న సత్యాగ్రహదీక్షకు సంపూర్ణంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాకమాటలు బందుపెట్టి, తక్షణమే 42శాతం రిజర్వేషన్లు అమలుచేసి, స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఓడిపోతామని భయంతో బీసీ సమస్య అడ్డుపెట్టుకుని అది తేలేవరకు ఎన్నికలు జరపమని మోసం చేసే ప్రయత్నం చేస్తే తెలంగాణ బీసీ సమాజం మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఒక బీసీ ప్రధానమంత్రి, 27మంది ఓబీసీలను మంత్రులుగా చేయగలిగిన పార్టీ భారతీయజనతాపార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. ఉపరాష్ట్రపతి పదవిని కూడా ఓబీసీకి ఇచ్చి, సన్మానించుకున్న చరిత్ర మనకు తెలుసన్నారు. దీక్షా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నీల వెంకటేష్, లాల్‌కృష్ణ, వేముల రామకృష్ణ, బర్క కృష్ణ, రాజేందర్, బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్, దూదిమెట్ల బాలరాజ్, రాజారామ్‌యాదవ్, బి.ఎస్.రాములు తదితరులు పాల్గొన్నారు.

## అనాజ్‌పూర్ రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు ఇవ్వాలి

### జాన్‌వెస్లీతోపాటు, రైతు నేతల అరెస్టును ఖండిస్తున్నాం: సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా అనాజ్‌పూర్ రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వెంటనే ఇవ్వాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అనాజ్‌పూర్ భూపోరాటం నేపథ్యంలో సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పార్టీ జిల్లా కార్య దర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు ఇ. నర్సింహ, రైతుసంఘం జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని పార్టీ రాష్ట్ర కమిటీ మండిపడింది. సిపిఎం పార్టీ నాయకులతోపాటు సంబంధిత రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామని పార్టీ రాష్ట్ర ఆఫీస్ ఇన్‌ఛార్జ్ జె బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్టు చేసిన అయిన వారిని తక్షణమే విడుదల చేసి, బాధిత రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చి, ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ రెవెన్యూ సర్వే నంబర్లు 274, 275, 276, 277, 278, 281లో 125 ఎకరాల సీలింగ్ భూమిని 125 మంది పేదలకు 1991 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అసైన్డ్ చేసి, సర్టిఫికేట్లు, పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసిందన్నారు. అట్టి భూములను నాటి నుండి నేటి వరకు రైతులు సాగు చేసుకుంటున్నారని.. కానీ ధరణి పోర్టల్ ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు చేయలేదన్నారు. ఇప్పటికీ ధరణి పాసుపుస్తకం ఇవ్వ లేదని.. దీంతో రైతు భరోసా, రైతుబీమా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, బ్యాంకు లోన్లు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చి న్యాయం చేయాలని బాధిత రైతులు గత ఎనిమిదేళ్ళుగా అనేకసార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దారును కలిసినా ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) అబ్దుల్లాపూర్‌మెట్టు మండల కమిటీ బాధిత రైతులకు అండగా నిలబడిందని.. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో పాటు, బాధిత రైతులు భూమి దగ్గరకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని వారిని అక్రమంగా అరెస్టులు చేశారని మండిపడ్డారు.

తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని బాధిత రైతులకు న్యాయం చేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పోలీసు పహారా మధ్య ముగిసిన స్వాతి అంత్యక్రియలు

### మూసీలో లభ్యంకాని మృతురాలి శరీర భాగాలు

### మొండెంతోనే అంత్యక్రియలు పూర్తిచేసిన కుటుంబీకులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** భర్త చేతిలో అత్యంత దారుణంగా హత్యకు గురైన గర్భిణీ స్వాతి అంత్యక్రియలు సోమవారం వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడలో ముగిసాయి. తొలుత స్వాతి ముఖం, చేతులు, కాళ్లు వెతికి పూర్తి శరీరం అప్పగిస్తేనే అంత్యక్రియలు నిర్వహిస్తామని స్వాతి తల్లిదండ్రులు ఆందో ళనకు దిగారు. కానీ, భారీవర్షాల నేపథ్యంలో మూసీ ఉధృతంగా ప్రవహించ దంతో ఎంత గాలించినా శరీరభాగాలు లభ్యం కాకపోవడంతో పోలీసులు, గ్రామస్తులు వారిని అంత్యక్రియలు చేసేలా ఒప్పించారు. నిందితుడికి చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించాక స్వాతి మొండేన్ని కామారెడ్డిగూడకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. నిందితుడు మహేందర్‌రెడ్డి తీరుపై గ్రామస్థులు ఆగ్రహంతో మండిపడ్డారు. నిందితుడి ఇంటిముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోకి మహేందర్ కుటుంబసభ్యులను రానివ్వమని తేల్చిచెప్పారు. పోలీసులు భారీగా మోహరించి, అంత్యక్రియలు పూర్తి చేయించారు.

**వాడో పెద్దసైకో.. మృతురాలి సోదరి శ్వేత**

నిందితుడు మహేందర్‌రెడ్డి పెద్దసైకో అని, స్వాతితో తరచూ గొడవపడేవాడని స్వాతి సోదరి శ్వేత తెలిపింది. తన అక్కను అతికిరాతకంగా చంపిన వాడికి బతికే అర్హత లేదని, వెంటనే చంపేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వాడు ఒకవేళ జైలు నుంచి విడుదలైతే తమ కుటుంబాన్ని కూడా అంతం చేస్తాడంటూ రోదించింది.

లేకపోతే మహేందర్‌రెడ్డిని తమకు అప్పగించాలని, మా అక్కను ఎలాగైతే చంపాడో వాడిని అలాగే చంపుతామని ఆవేదన వ్యక్తం చేసింది. స్వాతి హత్యకు కొద్దిరోజుల ముందు మహేందర్‌రెడ్డి తాను ఉండే హాస్టల్ దగ్గరికి వచ్చి కలిశాడని, ఈ విషయం స్వాతికి చెప్పొద్దని అన్నాడని చెప్పింది. అలాగే తాము గొడవ పడుతున్న విషయం గురించి అమ్మనాన్నలకు చెప్పొద్దని స్వాతి కూడా తనతో చెప్పినట్లు తెలిపింది. నిందితుడికి వెంటనే ఉరిశిక్ష విధించాలని పోలీసులను ప్రాధేయపడింది.

**శరీరభాగాల కోసం గాలించిన డిఆర్ఎఫ్ బలగాలు..**

తన భార్య స్వాతిని హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని మాయం చేసే ప్రయత్నంలో ఆమె శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా రంపంతో కోసి ప్రతాపసింగారం వద్ద గల మూసీలో విసిరేశాడు నిందితుడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. జీహెచ్ఎంసీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో సహాయంతో శరీర భాగాలను వెతికించారు. ఆదివారం పది కిలోమీటర్ల మేర గాలించిన అవి లభ్యం కాలేదు. ఈ క్రమంలో తిరిగి మళ్లీ సోమవారం మరోసారి డీఆర్ఎఫ్ బృందాలు బోట్ల సహాయంతో గాలించిన ఫలితం లేకుండా పోయిందని పోలీసులు పేర్కొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ఆర్‌టిసి బస్సు

### ఆర్‌టిసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయమైన శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలానికి ఆర్‌టిసి నేరుగా బస్సును నడపనుంది. ఈ సౌకర్యాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ 'ఎక్స్' వేదికగా సూచించారు. శ్రీశైలం వెళ్లాలనుకునే భక్తుల సౌకర్యార్థం విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఆర్‌జిఐఏ క్రాస్ రోడ్స్ వద్ద కొత్తగా బోర్డింగ్ పాయింట్‌ని టిజిఎస్ ఆర్‌టిసి ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి పుష్పక్ బస్సుల్లో సమీపంలో ఉన్న ఆర్‌జిఐఏ బోర్డింగ్ పాయింట్‌కి భక్తులు ప్రయాణించి.. అక్కడి నుంచి ఆర్‌టిసి బస్సుల్లో శ్రీశైలానికి వెళ్లొచ్చని తెలి పారు. ఈ బోర్డింగ్ పాయిం ట్ నుంచి ప్రతి 20 నిమిషాలకి ఒక బస్సు శ్రీశైలానికి అందుబాటులో ఉంటుందన్నారు. ఎయిర్‌పోర్టు నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులు టిజిఎస్‌ఆర్‌టిసి బస్.ఇన్ వెబ్‌సైట్‌లోనూ ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చని.. రిజర్వేషన్ సమయంలో వారు ఆర్‌జిఐఏ క్రాస్‌రోడ్ బోర్డింగ్ పాయింట్‌ని ఎంచుకోవాలన్నారు. శ్రీశైలం వెళ్లే భక్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని టిజిఎస్ ఆర్‌టిసి కోరుతోందని సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

## అడ్‌హాక్ కమిటీ యూరియా సరఫరాలో కేంద్ర వైఫల్యం

### కేటాయింపుల కోసం ఎంతకైనా పోరాడతాం

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఇప్పటికే పాత నిల్వలతో కలుపుకొని 7.32 లక్షల టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు సోమవారం రైతులకు బహిరంగ లేఖ విడుదల చేశారు. కేంద్ర అసమర్థతను రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇతర దేశాల నుంచి దిగుమతి కావల్సిన యూరియా నిలిచిపోవడం, దేశీయంగా డిమాండ్ కు తగ్గ ఉత్పత్తి లేక అన్ని రాష్ట్రాల్లోనూ యూరియా కొరత ఉందన్నారు. తెలంగాణకు కేంద్రం ఈ ఖరీఫ్ సీజన్‌లో 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయింపు చేయగా, ఇందులో ఇప్పటి వరకు 5.72 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఇంకా 2.58 లక్షల టన్నుల యూరియా సరఫరా చేయలేదని, దీంతో డిమాండ్‌కు తగ్గట్టు నిల్వలులేక రాష్ట్రంలో ఇబ్బందులు తలెత్తాయని వివరించారు. దిగుమతి యూరియాలో ఇబ్బందులు తలెత్తుతాయని ముందే గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి స్వదేశీ యూరియానే కేటాయించాలని ఎన్నోసార్లు కోరినా పట్టించుకోలేదని తప్పుపట్టారు. యూరియా కొరతపై సొసైటీల వద్ద చెప్పులు క్యూ లైన్ లో పెట్టించడం, బర్త్ డే వేడుకలు పేరుతో బస్తా గిఫ్ట్ ఇచ్చినట్లు స్కిట్ లు చేయడం, మహిళలను క్యూ లో నిలబెట్టి కొరత ఉందని అసత్యాలు ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసే దిగజారుడు రాజకీయానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్రం తరపున రాష్ట్ర రైతాంగానికి యూరియా సరఫరాలో జరిగిన ఆలస్యానికి చింతిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులకు కారణం ఎవరో రైతులు తెలుసుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు

## ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

### మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బీఆర్‌టియూ అనుబంధ సంఘమైన తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా) సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై హరీష్‌రావ్ మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల సమయంలో మమ్మల్ని గెలిపించండి ఫిక్స్డ్ వేతనం 18వేలు ఇస్తామని ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ మాటలు నమ్మి, ఆశావర్కర్లు ఓట్లు వేసి గెలిపించారు కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీని అమలుచేయలేదని ఆరోపించారు. ఆశావర్కర్లు కేవలం రేవంత్‌రెడ్డి ఏమాట ఇచ్చారో ఆ మాటను నెరవేర్చండి అని అడుగుతున్నారు తప్ప గొంతెమ్మ కోర్కెలు కోరటం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశావర్కర్లకు ఇచ్చిన మాటలు నెరవేరుస్తారా లేక ఉద్యమించమంటారా అని ప్రశ్నించారు. సంఘం గౌరవాధ్యక్షులు, బీఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబుయాదవ్ మాట్లాడుతూ ఆశాల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ధర్నా కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, టీఆర్‌టియూ ఉపాధ్యక్షులు బి.శివశంకర్, సంఘం అధ్యక్షురాలు ఆర్.సంతోష, ప్రధాన కార్యదర్శి బి.మంజుల తదితరులతోపాటు వివిధ జిల్లాల నుంచి తరలి వచ్చిన ఆశాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పత్తి రైతులకు మద్దతు ధర

### అందుబాటులోకి కాటన్ కార్పొరేషన్ ప్రత్యేక యాప్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** పత్తి రైతులకు మద్దతు ధర అందుకునేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'కపాస్ కిసాన్' పేరుతో రైతుల నిమిత్తం ఈ కొత్త యాప్‌ను రూపొందించింది. కాటన్ కార్పొరేషన్ అధికారవర్గాలు వెల్లడించిన వివరాలు ప్రకారం పత్తి వేసిన రైతులు వారు పేర్లను సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు ఈ యాప్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విధంగా ఈ యాప్‌లో నమోదు చేసుకున్న రైతులు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాల్లో పత్తి పంటను అమ్ముకునే అవకాశం కల్పించింది. ఈ మేరకు ఈ యాప్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ఈ యాప్‌లో ఆధార్ కార్డు, మీ భూమి రికార్డులు, పత్తి పంటకు సంబంధించిన వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. తద్వారా దేశవ్యాప్తంగా పత్తి రైతులు ఎందరున్నారు, వారికి వేసిన పత్తి పంట విస్తీర్ణం ఎంత అనే వివరాలు అన్నీ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వద్ద రికార్డ్ అవుతాయి. ఈ ఏడాది పత్తికి కనీస మద్దతు ధర రూ.8,110గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కపాస్ కిసాన్ యాప్‌లో రిజిస్టర్ అయిన రైతులు పత్తిని అమ్మే సమయంలో స్లాట్ బుక్ చేసుకోవాలి. అప్పుడు ఏ రోజు పత్తిని సీసీఐ కేంద్రానికి తీసుకెళ్లాలో యాప్ వివరాలు పంపుతుంది. ఈ పద్ధతి వల్ల పత్తిని అమ్ముకునేందుకు రైతులకు నిరీక్షణ సమస్యలు ఉండవని, ప్రధానంగా వారికి మద్దతు ధరలు దక్కుతాయని కాటన్ కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు.

# యాచారంలో భూదాన్ భూముల అన్యాక్రాంతంపై సిఎం సీరియస్

## నిజానిజాలపై నివేదిక అందించాలని రెవెన్యూ సెక్రటరీకి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** యాచారంలో భూదాన్ భూముల అన్యాక్రాంతం కావడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 250 ఎకరాల భూదాన్ భూముల ఆక్రమణ, ఔషధ పరిశ్రమ భూసేకరణ కింద.. పరిహారం పొందిన ఆరోపణలపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ వ్యవహారంపై సమగ్ర నివేదిక అందించాలని రెవెన్యూ సెక్రటరీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. యాచారం మండలంలోని తాటిపర్తి పరిధిలో 104 సర్వే నెంబర్‌లో దాదాపు 250 ఎకరాల భూమిని కొందరు దాతలు 1955లో భూదాన్ యజ్ఞ బోర్డుకు అందజేశారు. 1997లో రాష్ట్ర ప్రభుత్వం.. 2006లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆ భూమిని భూదాన్‌గా గుర్తిం చి.. అందుకు సంబంధించిన సర్క్యూలర్లు జారీ చేశారు. ఈ మేరకు 2013లో యాచారం తాహసీల్దా రుకు భూదాన్ యజ్ఞ బోర్డు లేఖ సైతం రాసింది. అయితే సదరు భూమిని కొనుగోలు చేశామంటూ హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు వ్యక్తులు హక్కులు క్లెయిమ్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఔషధ పరిశ్రమ కోసం చేపట్టిన భూసేకరణలో రెవెన్యూ అధికారులు పట్టాలుగా పరిగణించి.. ఎకరాకు రూ. 16 లక్షల చొప్పున రూ. 40 కోట్లు పరిహారం చెల్లించారు. మరోవైపు ఆ భూములను సాగు చేసుకుంటున్నామని.. పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే భూదాన్ భూములు ఇవ్వలేదంటూ స్థానికులు ఆరోపించారు. అంతేకాకుండా.. ఔషధ పరిశ్రమ భూసేకరణలో భాగంగా వేరెవరో హక్కులున్నట్లుగా చూపి పరిహారం కాజేశారని వారు ఆరోపించారు. కాగా, 250 ఎకరాల భూమి ధర రూ. 400 కోట్ల వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కందుకూరు మండలంలో రూ. కోట్ల విలువైన భూదాన్ భూములు కబ్జాకు గురైన వ్యవహారం వెలుగు చూసిన సంగతి తెలిసిందే. భూదాన్ భూముల వల్ల భారీగా ప్రభుత్వానికి నష్టం జరిగిందంటూ మీడియాలో కథనాలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో దీనిపై సమగ్ర నివేదిక అందించాలంటూ రెవెన్యూ శాఖ కారదర్శిని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



# వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టిగణేశ విగ్రహాల పంపిణీ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్, నల్గొండలో వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ సంవత్సరం పర్యావరణ హితమైన మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చైర్మన్ యేలిశాల రవిప్రసాద్ నాయకత్వంలో, ఫౌండేషన్ తన 8వ సంవత్సరం పర్యావరణహిత గణేశ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ సంవత్సరం ఫౌండేషన్ 10,000 మట్టి గణేశ్ విగ్రహాలను హైదరాబాద్, నల్గొండలో పంపిణీ చేసేందుకు సర్వంసిద్ధం చేశారు. గణేశ్ చతుర్థి వేడుకలలో పర్యావరణానికి హాని కలిగించని విధానాలను అనుసరించాలని కుటుంబాలు, సమాజాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ హారిత కార్యక్రమం, ప్రస్తుతం ఒక వార్షిక సంప్రదాయంగా మారి, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక బాధ్యత పట్ల ఫౌండేషన్ కట్టుబాటును ప్రతిబింబిస్తున్నది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే నీటి కాలుష్యాన్ని తగ్గించడం, ప్రజలు పర్యావరణహిత పద్ధతులను అవలంబించేలా ప్రేరేపించడమే వైఆర్‌పి ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా యేలిశాల రవి ప్రసాద్ మాట్లాడుతూ పండుగలు కేవలం భక్తి కోసం మాత్రమే కాదు, బాధ్యత కోసం కూడా. ఈ పర్యావరణ హిత విగ్రహాల ద్వారా మన సంప్రదాయాలకే కాక ప్రకృతికి గౌరవం ఇచ్చే సంస్కృతిని పెంపొందిస్తున్నామన్నారు.

# ఎపి డిప్యూటీ స్పీకర్ రఘురామకు సుప్రీంకోర్టులో ఊరట

## కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిన ధర్మాసనం



**విజయవాడ, ఆగస్టు 25. ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై కానిస్టేబుల్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఫరూక్ బాషా అనే కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను సోమవారం సుప్రీం ధర్మాసనం కొట్టివేస్తు న్నట్లు తీర్పు వెలువరించింది. రఘురామ, అతడి కార్యాలయ సిబ్బంది దాడి చేశారంటూ కొన్నేళ్ల కిందట కేసు వేసిన పిటిషనర్ ఫరూక్.. ఈ కేసును తాను కొనసాగించుకోదలచుకోవడం లేదంటూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలుచేశారు. ఈ అఫిడవిట్ పరిగణన లోకి తీసుకున్న జస్టిస్ జెకె మహేశ్వరిధర్మాసనం ఈ కేసును కొట్టివేస్తు న్నట్లు తీర్పు ఇచ్చింది. హైదరాబాద్ గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్‌లోని రఘురామకృష్ణరాజు నివాసం వద్ద ఎస్కే ఫరూక్ బాషా అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. ఆయన భద్రతా సిబ్బంది పిలిచి విచారించారు. ఐడీ, ఆధార్ కార్డులు చూపించమని అడగ్గా ఫరూక్ అందుకు నిరాకరించాడు. దీంతో అనుమానం వచ్చి గచ్చిబౌలి పోలీసులకు అప్పగించి రఘురామ పిఎ ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో ఫరూక్ బాషా ఎపి ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ అని తేలింది. ఆ తర్వాత విధి నిర్వహణలో ఉన్న తనపై నలుగురు వ్యక్తులు దాడి చేశా రంటూ.. ఎంపీ రఘురామ కృష్ణరాజుతోపాటు మరో నలుగురిపై ఫరూక్ బాషా కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తనతోపాటు తన కుమారుడు, మరో ఇద్దరిపై నమోదైన కేసును క్వాష్ చేయాలని రఘురామ హైకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. ఈ తీర్పును సవాల్ చేస్తూ 12 జూలై 2022న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# 50 యేళ్ల దూరదృష్టితో విద్యారంగ అభివృద్ధికి కృషి

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది, రాష్ట్రాలు దాటి ప్రపంచంతో పోటీ పడాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ లో ఓ ప్రైవేట్ సంస్థ విద్యారంగంపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ అనంతరం ఆయన ప్రసంగించారు. సామాజిక మార్పు, వెనుకబాటు తనాన్ని రూపుమాపాలన్న, సమ సమాజ స్థాపనకు విద్య ఒక్కటే మార్గం అని డిప్యూటీ సీఎం తెలిపారు. మన పూర్వీకులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ మొదలుకొని నేటి వరకు అనేకమంది ప్రధానులు, ముఖ్యమంత్రులు తీసుకువచ్చిన విద్యాసంస్థల మూలంగా ఈ దేశం వేగంగా అభివృద్ధి సాధించింది అన్నారు. ఐఐటి, ఆర్ఈసీ, యుజిసి ఆధ్వర్యంలో పలు యూనివర్సిటీల ఏర్పాటు మూలంగా మన తెలుగు వాళ్ళు ప్రముఖ కంపెనీలకు సీఈఓ ల స్థాయికి ఎదిగారని వివరించారు. వ్యక్తులు స్థాపించిన విద్యాసంస్థలు యూనివర్సిటీల స్థాయికి ఎదిగి అడ్వాన్స్డ్ టెక్నాలజీని బోధించే స్థాయికి చేరాయి అని తెలిపారు. మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్ర యోజనం అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని యావత్ క్యాబినెట్ భావించి స్కిల్ యూని వర్సి టీ ఏర్పాటు చేశాం అన్నారు. పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్ రూపొందించామని తెలిపారు.

రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన 100 ఐటిఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం, వివిధ పరిశ్రమల అధిపతులు సూచించిన సిలబస్ ను వాటిలో ప్రవేశపెట్టామని తెలిపారు. పేదలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా 25ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లు పెట్టుబడితో అసెంబ్లీ నియోజకవర్గానికి కనీసం ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 104 యంగ్ ఇండియా పాఠశాలల నిర్మాణానికి జీవో జారీ చేశాం, పాఠాలు బోధించే సిబ్బంది కూడా అక్కడే ఉండేలా వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కోటి ఉమెన్స్ కాలేజీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి రూ.500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, ఉస్మానియా యూనివర్సిటీలో కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని, వీసీల నియామకం చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్యంపై దృష్టి సారించాం అన్నారు. రాబోయే 50, వంద సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది, ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# పోలీసు పహారా మధ్య సిఎం రేవంత్‌రెడ్డి యూనివర్సిటీకి ఎందుకు వెళ్లారు?

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉస్మానియా యూని వర్సిటీకి పోలీసు పహారా మధ్య వెళ్లారని బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లే మార్గంలో లా కాలేజీ నుంచి ఆడిటోరియం వరకు 12 అడుగుల ఎత్తైన ఇనుప కంచెలు వేసి, పోలీసు పహారా మధ్య, సెక్యూరిటీ నడుమ వెళ్లారు. మరి రేవంత్ రెడ్డికి యూనివర్సిటీకి వెళ్లడానికి అంత భయం ఎందుకు? తెలంగాణ ఉద్యమానికి పురుడు పోసిన ఉస్మానియా యూనివర్సిటీ అని చెబుతున్న రేవంత్ రెడ్డి, అదే యూనివర్సిటీలో విద్యార్థులు నిన్ను ఉరికించారని చెప్పుకుంటే బాగుండేది అన్నారు. తుపాకీ ఎక్కుపెట్టి తెలంగాణ ఉద్యమం చేస్తున్న విద్యార్థులపై దాడి చేసిన నీ చరిత్ర గురించి చెబితే బాగుండేదని, అందుకే నీకు ఉస్మానియా విద్యార్థుల తుపాకీ రెడ్డి అని కొత్త బిరుదు ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి మరిచిపోయాడు అన్నారు. అసలు యూనివర్సిటీకి ఎందుకు వెళ్లాడో సిఎం రేవంత్ రెడ్డికే కాదు, విద్యార్థులకు కూడా తెలియడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి తనను పిలిచారని, అందుకు సంతోషం అంటూ చెబుతూనే, డిసెంబరులో మళ్లీ వస్తాను, ఆ రోజు మీకు వెయ్యి కోట్లే కాదు, ఎంత అడిగినా ఇస్తాను, రుణం తీర్చుకుంటానని మాట్లాడాడు అన్నారు. అలాంటప్పుడు ఈరోజు ఏమి ఒరగబెట్టేందుకు వెళ్లారు? జార్జ్‌రెడ్డి, గద్దర్ నడిచిన నేల అని మాట్లాడుతున్నాడు రేవంత్‌రెడ్డి. వాళ్లు స్వాతంత్ర్య సమరయోధులా? లేక దేశసేవ చేసిన వారా? అసలు ముఖ్యమంత్రిగా విద్యార్థులకు ఏ సందేశం ఇవ్వ డానికి వెళ్లారు? అన్నారు. నల్లమల అడవుల్లో పుట్టిన బిడ్డ నేను, ఇప్పుడు ముఖ్యమంత్రిని అయ్యాను అని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు.



# బిసి రిజర్వేషన్లు పెంచకుండా అడ్డుకుంటున్న కేంద్రం

## బిపి మండల్ 107వ జయంతిలో జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు రిజర్వేషన్లు పెంచకుండా కేంద్రం అడ్డుకుంటుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రపతి భవన్‌ను, రాజభవన్‌ను తమ జేబు సంస్థగా మార్చుకుందని మండిపడ్డారు. మూడు నెలల్లో పరిష్కరించే బిసి బిల్లును ఐదు నెలలైనా పరిష్కరించకుండా కేంద్రం తొక్కి పెడుతుందన్నారు. బిసి రిజర్వేషన్లను పెంచకుంటే బీహార్ ఎన్నికల్లో బిజెపి కూటమికి బిసిలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బిపి మండల్ సిఫార్సులను అమలు చేసి ప్రధాని నరేంద్ర మోడీ తాను బిసినని నిరూపించుకోవాలన్నారు. సోమవారం హైదరాబాదులోని బిసి భవన్‌లో బిసి రిజర్వేషన్ల ఆధ్యులు, బిసిల ఆరాధ్యులు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందెశ్వర్ ప్రసాద్ మండల్ (బీపీ మండల్) 107 జయంతి సందర్భంగా బిపి మండల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, బిసి కల్చరల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ శ్రీనివాస్, గూడూరు భాస్కర్, వరికుప్పల మధు పాల్గొన్నారు.

జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లా డుతూ.. దేశంలో మండల కమిషన్ సిఫార్సులతోనే ఈరోజు బిసిలకు విద్యా ఉద్యో గాల్లో 27 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని, బిపి మండల్ బిసిల సమగ్రాభివృద్ధి కోసం 32 సిఫార్సులు చేస్తే .. అందులో రెండు సిఫార్సులు మాత్రమే ప్రభుత్వా లు అమలు చేశాయని.. మిగిలిన 30 సిఫార్సులను గత 35 సంవత్సరాలుగా తొక్కి పెట్టారని విమర్శించారు.

నాటి మండల్ కమిషన్ బిసిలకు జనాభా దామాషా ప్రకారం 52 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించినప్పటికీ .. ప్రభు త్వాలు మండల్ కమిషన్ సిఫార్సులను పట్టించు కోకుండా బిసిలను తీవ్రంగా అవమానిస్తున్నారని జాజుల మండిపడ్డారు.

# ప్రాణాంతకంగా లోలెవెల్ కల్వర్టులు

## ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రయాణం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ప్రమాదకర స్థాయిలో లోలెవల్ కల్వర్టులు ఉన్నాయి. నీటిమట్టాన్ని సూచించే గేజ్‌లు గైడ్ పోస్టులు లేకపోవడంతో ప్రాణాలతో చెలగాటమా డుతూ ప్రయాణించాల్సి వస్తున్నది. వికారాబాద్ జిల్లా తాండూరుకరణ్‌కోట మార్గంలో బెల్కటూరు వాగు ప్రవాహంలో రోడ్డు దాటుకుంటు ఐదు గ్రామాల ప్రజలు వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ కొత్త బ్రిడ్జి నిర్మిస్తుండగా తాత్కాలికంగా వాగులోనే అప్రోచ్ రోడ్డు వేశారు. వాగు ప్రవాహానికి రోడ్డు తరచూ అప్రోచ్ రోడ్ కొట్టుకుపోతోంది. ఫ్లడ్ గేజ్‌లు, సరిహద్దు సిగ్నల్స్ లేని అప్రోచ్ రోడ్ ఐదు గ్రామాలకు కలిపే ఒకే ఒక్క దారి కావడంతో ప్రజలు ప్రమా దకరంగా అప్రోచ్‌రోడ్డుపై ప్రవాహాన్ని దాటుతు వెళుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో ఆగస్టు 8న రాత్రి కాజ్‌వేపై పొంగుతున్న నీటి ప్రవాహ ఉధృతిలో దురదృష్టవశాత్తు ఓ కారు కొట్టుకుపోయింది. అందులో ప్రయాణిస్తున్న ఏడుగురు త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ప్రవాహం ఎంత మేర ఉందనే వివరాలేవీ ఆ కాజ్‌వే వద్ద లేకపోవడమే ఇందుకు కారణం. అంతకు ముందు అదే మార్గంలో వచ్చిన ఆ కారులోని వారికి తిరుగు ప్రయాణంలో వరద అంచనా తెలియకపోవడంతో ప్రమాదం సంభవించింది. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో గత ఏడాది ఆగస్టు నెలాఖరులో రాత్రిపూట ఆకేరు వాగు ప్రవాహాన్ని దాటుతుండగా కారు కొట్టుకుపోవడంతో తండ్రి, కూతురు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో కొన్నేళ్లుగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నా కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడం సంబంధిత శాఖల నిరక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది. రాష్ట్రంలో రోడ్లుభవనాలు, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో ఉన్న రహదారులపై ఉన్న కాజ్‌వేల నిర్వహణ అధ్వానంగా మారింది. పంచాయతీరాజ్ శాఖ నుంచి ఆర్అండ్‌బి శాఖకు రోడ్లు బదిలీ అయిన తరువాత కాజ్‌వేల స్థానంలో వంతెనలను నిర్మించాల్సి ఉన్నా పూర్తిస్థాయిలో వాటి కన్‌స్ట్రక్షన్ కావడం లేదు. యాదాద్రి జిల్లా ఆలేరు మండలం నుంచి సిద్దిపేటకు వెళ్లే మార్గంలో గైడ్‌పోస్టులు, ఫ్లడ్ గేజ్ సూచికలు లేని కొలనుపాక ప్రాంతంలో లోలెవల్ కాజ్‌వే ప్రమాదాలకు నిలయంగా మారింది. అక్కడ గత ఐదేళ్లలో దాదాపు 100 మంది వరకు వాగులో పడిన ఘటనలు చోటు చేసుకున్నా మన అధికారగణంకు మాత్రం చీమకుట్టి నట్లు లేదు. వికారాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని శివసాగర్ ప్రాజెక్టుపై నుంచి వెళ్లే మార్గంలో కట్టకు ఇరువైపులా రక్షణ గోడ, గైడ్ పోస్టులు వంటివి ఏమీ లేవు. చెట్లు, పొదలు దట్టంగా పెరిగాయి. గత ఏడాది చివర్లో స్కూటర్, కారు నీళ్లలోకి దూసుకెళ్లిన ఘటనల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాదిలో ఇక్కడ 20కి పైగా ప్రమాదాలు ఇక్కడ జరిగాయి. కరీంనగర్–వరంగల్ రహదారిపై గతంలో ఎన్నో కార్లు కాకతీయ కెనాల్‌లోకి దూసుకుపోయి మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. హైదరాబాద్ కరీంనగర్ మార్గంలో అలుగునూరు కాకతీయ కెనాల్ వద్ద కూడా గతంలో కార్లు దూసుకుపోయి నీరు ఇంకడంతో తేలిన సంఘటనలు ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలో తరోడా వాగు వంతెన కూడా వర్షంపడితే ప్రమాదమే ఇటీవల లారీ అందులో చిక్కుకుంటే డ్రైవర్‌ను సురక్షితంగా తీసుకొచ్చారు. ములుగుజిల్లా గోవిందరావుపేట పస్రా మేడారం వద్ద బాంబులమోరి వద్ద కూడా వరద ముంచెత్తి రవాణా స్థంబించడం రివాజుగా మారింది. జయశంకర్ జిల్లాలోకూడా లోలెవల్ కాజ్‌వేలు అనేకం ప్రజలను ఇబ్బందిపెడుతాయి. మహాముత్తారం మండలంలోని పెగడపల్లి కేశవాపూర్ మధ్య పెద్దవాగుపై లోలెవల్ కల్వర్టు ఇటీవల వరదలకు వారంరోజులు రవాణాసౌకర్యాలు లేకుండా చేసింది. రాజన్నసిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మూలవాగుపై కాజ్‌వేలు కూడా అంతే. చిన్నపాటి వర్షం పడితే చాలు అనంతారం వంతెన కారణంగా జగిత్యాల నుంచి ధర్మపురి, మంచిర్యాల వైపు వెళ్లే రాకపోకలు నిలిచిపోతాయి. ఇది జాతీయ రహదారి కావడంతో ధర్మపురి మంచిర్యాల రహదారి నుంచే ఎక్కువ శాతం మంది ప్రయాణం చేస్తుంటారు. వర్షాల కాలం గొల్లపల్లి, శెక్కల్ల, కల్లెడ మీదుగా దారి మళ్ళించడం రివాజుగా మారింది. ఆర్టీసీ సైతం ఇదే మార్గంలో నడుపుతోంది. సారంగపూర్ పెంబట్ల మధ్య ఉండేవంతెన పై వర్షాకాలం వెళ్ళడం జన్నారం, సారంగపూర్ ఒక సాహసకృత్యమే.

# బిజెపి ఎంపిల గెలుపుపై పిసిసి అధ్యక్షుడి ఆరోపణలను ఖండిస్తున్నాం

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా. ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** బిజెపి ఎంపిలు ఓటు చోరీతోనే గెలిచారని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా. ఎస్. ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో 8 ఎంపి సీట్లు బిజెపి గెలిస్తే, 8 మంది కాంగ్రెస్ ఎంపిలు కూడా గెలిచారు కదా? మరి అదే ఓటు చోరీతో కాంగ్రెస్ గెలిచిందా? అంటూ ప్రశ్నించారు. మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న మహేశ్ కుమార్ మెంటల్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ చేసుకోవాలన్నారు.

# కెసిఆర్‌ను సైతం బ్లాక్‌మెయిల్ చేసిన కడియం శ్రీహరి

## మాజీమంత్రి తాటికొండ రాజయ్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఒక అవినీతి తిమింగలమని, ఆయన ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పలేని అయోమయ స్థితిలో ఉన్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య ఎద్దేవా చేశారు. కేవలం తన కుమార్తెకు ఎంపీ టికెట్ ఇప్పించుకోవడం కోసమే శ్రీహరి పార్టీ మారారని, తన రాజకీయ సమాధిని తానే నిర్మించుకున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరానని స్వయంగా ప్రకటించిన కడియం శ్రీహరి, ఇప్పుడు అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. "పదిహేనేళ్ల పాటు మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు గుర్తుకురాని అభివృద్ధి, ఇప్పుడు కొత్తగా గుర్తుకువచ్చిందా?" అని రాజయ్య ప్రశ్నించారు. స్టేషన్ ఘన్‌పూర్‌ను అభివృద్ధి చేయడం పక్కనపెట్టి, కడియం శ్రీహరి మాత్రమే అభివృద్ధి చెందారని ఆరోపించారు. శ్రీహరి విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాలను అమ్ముకున్నారని, కాంట్రాక్టర్ల నుంచి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశారని విమర్శించారు. అంతేకాకుండా, విదేశాల్లో ఆస్తులు కూడబెట్టారని, హైడల్ ప్రాజెక్టులను అమ్ముకున్నారని, బినామీ పేర్లతో ఆయనకు భారీగా ఆస్తులున్నాయని ఆరోపించారు. టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారుతానంటూ కేసీఆర్‌ను సైతం కడియం బ్లాక్‌మెయిల్ చేశారని రాజయ్య వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల విషయంలో స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని రాజయ్య డిమాండ్ చేశారు. జస్టిస్ బీఆర్ గవాయ్ మూడు నెలల గడువు ఇచ్చారు. స్పీకర్ రాజ్యాంగాన్ని గౌరవించి, అంబేద్కర్ మీద గౌరవం ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు వింటే స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లే అవుతుందన్నారు.

# మీకు దమ్ముంటే రాష్ట్రంలో దొంగఓట్ల లెక్కలు తేల్చండి

## పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఎంపి డికె అరుణ సవాల్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మీకు దమ్ముంటే తెలంగాణలో...దొంగ ఓట్ల లెక్కలు తేల్చాలంటూ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు ఎంపి డికె అరుణ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ బిజెపిపై కరీంనగర్‌లో మహేష్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలకు డికె అరుణ కౌంటర్ ఇచ్చారు. మహేష్ కుమార్‌కు మతి భ్రమించి, అధికారహంకారంతో మాట్లాడుతున్నారని అన్నారు. మీకు దమ్ముంటే తెలంగాణాలో దొంగ ఓట్లను ఏరాలని, అప్పుడు దొంగలేవరో, దోషులు ఎవరో తేలిపోతుంది అన్నారు. ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ మనుగడ కోసం దొంగ ఓట్ల రాగం అందుకుందని అన్నారు. ఇక్కడ దొంగ ఓట్లు ఉంటే, మీరు కూడా దొంగ ఓట్లతో గెలిచినట్లే అన్నారు. దొంగే, దొంగ దొంగ అని అరిచినట్లున్నది కాంగ్రెస్ వాలకం అంటూ చురకలు అంటించారు. సాధ్యమైతే తెలంగాణాలో దొంగ ఓట్ల లెక్కలు తేల్చాలని, స్థానిక సంస్థల ఎన్నికలస్తున్నాయి కదా ఆలోపు బోగస్ ఓట్ల గుట్టు విప్పాలన్నారు. తెలంగాణాలో దొంగ ఓట్లు ఉన్నాయి అని బిజెపి ముందే చెప్పిందని, ఎన్నికలకు ముందే ఓట్ల, నోట్ల లెక్కలు తేలాలన్నారు. మొన్న కర్ణాటక ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోయి మతి భ్రమించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. అటు రేవంత్ రెడ్డి, ఇటు ఇంచార్జ్ మీనాక్షి మధ్య నలిగిపోతున్నట్లు ఉన్నాడు, అందుకే ఏం మాట్లాడుతున్నాడో మహేష్‌కు తెలియడం లేదని అన్నారు. దేవుని పేరు చెప్తే తప్పా..? దేవుడు, ధర్మం గురించి మాట్లాడితే తప్పు..? బిచ్చం అడుక్కున్నట్లా..? మీరు దేవుళ్ళ గురించి మాట్లాడకండి, ధర్మం గురించి మాట్లాడకండి మీరు ఇంకేదైనా మాట్లాడండి అన్నారు. దేవుళ్ళ గురించి మాట్లాడితే బిచ్చగాళ్లు అనడం అంతే ప్రజల మనోభావాలు దెబ్బ తీయడం కాదా అంటూ ప్రశ్నించారు.

ఇలాంటి పిచ్చి మాటలు మానుకోకపోతే మీకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మీరు కాపీ బ్యాచ్ మేము మాట్లాడేది కాపీ కొట్టె మీరా మాకు నీతులు చెప్పేది మోడీ మాట్లాడే ప్రతి మాటను కాపీ కొట్టేది మీరు ప్రతి రోజు మోడీ మాటలు కాపీ కొట్టి రాజకీయం చేసే మీరా మా గురించి మాట్లాడేది అన్నారు. కాంగ్రెస్ అంటేనే కుల రాజకీయం మీకు కులం పేరు చెప్పకుండా ఓట్లడిగే దమ్ముందా..? మాట్లాడితే బిసిలకు 42శాతం రిజర్వేషన్ లు అంటున్నారు కదా.. మహేష్ కుమార్ ముందు నీ పార్టీలో సిఎం పదవి తెచ్చుకో.. చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాన్నారు. బిసి పేరు చెప్పి మీరు అడుక్కోవడం లేదా ఓట్లు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన మీరు మతి భ్రమించి బిజెపిపై అవకులు చవాకులు పేలుతున్నారన్నారు. ఓర్వలేకనే విమర్శలు దేశంలో బిజెపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ విమర్శలు గతంలో తాము చేసిన పనే అందరూ చేస్తారనుకోవడం సిగ్గు చేటు అన్నారు.

గతంలో 60 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ దొంగ ఓట్లతోనే గెలిచిందా..? వారు చేసినట్లే అందరు చేస్తాం అనుకోవడం కరెక్ట్ కాదు కదా ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్ పూర్తిగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, మనుగడ కోసమే కాంగ్రెస్ బిజెపిపై దుష్ప్రచారం కోల్పోయిందన్నారు.

ADITYA BIRLA CAPITAL
FINANCE

Regd Office: Indian Rayon Compound, Veraval, Gujarat - 362 266 | (T) +91-22-6723 9101 | (Toll free) 1800 270 7000 | CIN: L64920GJ2007PLC058890 | www.adityabirlacapital.com

**ఋణ ఖాతాను(లు) మోసపూరితమైనది(వి)గా ప్రకటించడానికి/వర్గీకరించడానికి చిట్టచివరి నిర్దేశాన్ని జారీచేయడానికి నోటీసు**

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. వెబ్ సైట్ **https://www.adityabirlacapital.com/.** పైన అందుబాటులో ఉన్న ఈ తరువాతి లింక్ **https://abcf.financial/Final-Order** లో తెలియపరచబడిన ఋణగ్రహీతలకు చిట్టచివరి నిర్దేశం జారీచేయబడుతున్నది.

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ ("ABCL") (ఇంతకు మునుపు ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ("ABFL") గా పిలువబడేది) ద్వారా నిర్వహించబడిన అన్వేషణల సమయంలో, పైన హైపర్ లింక్లో తెలియపరచబడిన పేరులో ఉన్న ఋణగ్రహీతలైన మీరు ABCL నుండి వ్యక్తిగత ఋణాన్ని లభ్యం చేసుకుంటున్నప్పుడు ఋణాన్ని పొందడానికి తప్పుడు మరియు సృష్టించబడిన దస్తావేజులను ఉపయోగించి మోసాన్ని నిర్వర్తించారని వెలుగులోనికి వచ్చింది.

ఋణగ్రహీతలను సంబోధిస్తూ ఇచ్చిన షో కాజ్ నోటీసులు ABCL వారి వెబ్ సైట్ అంటే **https://abcf.financial/fraudawareness** పైన 17 జూన్ 2025 తేదీ నాడు ప్రచురించబడ్డాయి, దీనికి రిఫరెన్స్ కూడా జాతీయ వార్తా పత్రికలో మరియు మీ ప్రాంతం/రాష్ట్రం యొక్క స్థానిక వార్తా పత్రికలో కూడా 28 జూన్ 2025 తేదీన ప్రచురించబడినది. షో కాజ్ నోటీసులకు ప్రతిస్పందించడానికి 21 రోజుల తగినంత సమయం ప్రదానం చేయబడినా కూడా మీ నుండి ఎలాంటి ప్రతిస్పందన అందుకోబడలేదు.

ఈ తీవ్రమైన ఉల్లంఘనలకు అనుగుణంగా, తక్షణమే అమలయ్యేలా మీ ఋణ ఖాతా మోసపూరితమైనదిగా ప్రకటించడం మాకు తప్పనిసరి అయింది. మీ పేర్కొనబడిన ఖాతా మూసివేతకు పర్యవసానంగా, ఏదైనా కూడబడిన వడ్డీ, ఫీజులు మరియు జరిమానాలతో సహా బకాయీ ఉన్న గడువుకు వచ్చిన డబ్బులను సంపూర్ణంగా పదిహేను రోజుల లోపల చెల్లించవలసినదిగా మీకు ఇందు మూలంగా తెలియపరచబడుతున్నది. ఈ తిరిగి చెల్లింపు డిమేండుకు అనువర్తన చేయడంలో విఫలమయినట్లయితే, చట్టపరమైన చర్యకు తదుపరి దారితీయవచ్చును, దీనిలో వసూలు చేసే ప్రక్రియలు, క్రెడిట్ బ్యూరోలకు నివేదించడం మరియు సంభావ్య నేరపూరిత ఛార్జీలకు దారితీయడం కూడి ఉండవచ్చును. ఒకసారి పూర్తి చెల్లింపును అందుకున్నట్లయితే, మీ ఋణ ఖాతా చివరకు మూసివేయబడుతుంది మరియు ముగించినట్లుగా ధృవీకరణ మీకు జారీ చేయడం జరుగుతుంది.

న్యాయపరమైన పర్యవసానాలకు గురికాకుండా ఉండడానికి ఈ విషయాన్ని తీవ్రతతో దయచేసి పరిగణించగలరు.

భవదీయుడు,
**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. తరపున**
**సంతకం/-**
సంతకం చేయడానికి అధీకృతం చేయబడిన వారు

ప్రదేశం : తెలంగాణ
ప్రచురించే తేది : 26 ఆగస్టు, 2025

# 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' లో చోటు దక్కించుకున్న ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ మహాలక్ష్మయ్య

ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి మహాలక్ష్మయ్య (లక్ష్మణ్ )

ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి డి మహాలక్ష్మయ్య (లక్ష్మణ్). కరోనా టైమ్ లో ఈ వైరస్ వ్యాప్తి, జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా పాటలు రాసి కంపోజ్ చేసి మంచి గుర్తింపు పొందారు. మహాలక్ష్మయ్య. తాజాగా ఆయన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు. ఈ సంస్థ భారత ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ ప్రెస్ మీట్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో ఆరోగ్య డైట్ ఫౌండర్ మహాలక్ష్మయ్య, డాక్టర్ వెంకటకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 170 దేశాల్లో ఏటా జనవరిలో ఈ పుస్తకాన్ని ప్రచురిస్తుంటుంది.

2010లో స్థాపించిన ఈ సంస్థ ద్వారా మన దేశంలో ఎంతోమంది ప్రముఖులకు అవార్డ్స్ అందించాం. మాకు ఇండియాలో 64 బ్రాంచెస్ ఉన్నాయి. రజినీకాంత్, అమితాబ్ బచ్చన్, ఎస్పీ బాలు, దాసరి నారాయణరావు...ఇలా ఎంతోమంది ప్రముఖులకు మా సంస్థ అవార్డ్స్ ఇచ్చాం. ఇప్పుడీ ఘనత మన తెలుగు వారు ఆరోగ్య డైట్ ఫౌండర్‌పుడి మహాలక్ష్మయ్యకి దక్కడం సంతోషంగా ఉంది. ఆయన దాదాపు 90 వేల 600మందికి ఆరోగ్య డైట్ ద్వారా షుగర్, పీసీఓడీ వంటి వివిధ రకాల అనారోగ్యాల నుంచి ఉపశమనం కలిగించారు. దీన్ని ఒక సేవగా కూడా ఆయన చేశారు. డబ్బులు లేని వారికీ చికిత్స అందించారు. ఇవన్నీ చూశాక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు కల్పించాం అన్నారు.

ఆరోగ్యడైట్ ఫౌండర్ పూడి మహాలక్ష్మయ్య (లక్షణ్) మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడం గర్వంగా ఉంది. దీన్ని ఒక గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నా. ఈ ఘనతతో ప్రపంచానికి మా ఆరోగ్య డైట్ గురించి, నా గురించి తెలిసే అవకాశం ఏర్పడింది. మా ఆరోగ్య డైట్ ద్వారా లక్షలాది మందిని ఆరోగ్యవంతులను చేశాం. మనం పుట్టాక ఏదో ఒక మంచి పనిచేయాలంటారు. ఆరోగ్య డైట్ ద్వారా ఇక్కడ ఉన్న సాయికిరణ్‌కు పూర్తిగా సోరియాసిస్ తగ్గించాం. అలాగే వంశీ 197 నుంచి 100 కేజీలకు బరువు తగ్గారు. కర్ణాటకకు చెందిన రంజిత్ 158 నుంచి 116 కేజీలకు వచ్చారు. ఆయనకు లివర్ ప్రాబ్లమ్ కూడా తగ్గిపోయింది.వీళ్లే మా ఆరోగ్య డైట్ ను ప్రపంచానికి చాటుతున్నారు. కొత్తపద్ధతుల్లో మేము తయారు చేసే ఆహారపదార్థాలతో రుచినీ ఆస్వాదిస్తూ ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కేలా సహకారం అందించిన డా. వెంకటకృష్ణా రెడ్డికి, నరేందర్ గౌడ్‌కి

# 'ఓజి ' ఫైర్ స్టార్మ్‌కు అన్నీ లాక్.. మరో నెలరోజుల్లో..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న నెక్స్ట్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ ఓజి కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాను దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు భారీగా క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాలో పవన్ అల్ట్రా స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

ఇక ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై అదిరిపోయే అంచనాలు క్రియేట్ చేశాయి. ఇక ఈ సినిమాను సెప్టెంబర్ 25న రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే ప్రకటించింది. అయితే,ఈ సినిమా రిలీజ్ కావడానికి ఇంకా నెల రోజులు మాత్రమే ఉంది. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ వర్క్ పూర్తయ్యిందని.. ఇక ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉందని మేకర్స్ తెలిపారు.

మరో నెల రోజుల్లో ఓజి ఫైర్ స్టోర్మ్ వచ్చేస్తుందని.. ఈ తుఫాను బాక్సాఫీస్ రికార్డులను తుడిచి పెట్టడం ఖాయమని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ సాంగ్‌ను ఆగస్టు 27న ఉదయం 10.18 గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమాలో అందాల భామ ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోండగా ఇమ్రాన్ హాష్మి విలన్ పాత్రలో నటిస్తున్నాడు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# 'ఘాటి' గ్రేట్ థియేట్రికల్ డ్రామా

'ఘాటి' ఫుల్ ఆన్ కమర్షియల్ యాక్షన్ డ్రామా. అనుష్క పెర్ఫార్మెన్స్ చాలా ఇంటెన్స్‌గా ఉంటుంది. ఆడియన్స్‌కి గ్రేట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: నిర్మాత రాజీవ్ రెడ్డి క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. గేజు క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత రాజీవ్ రెడ్డి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.




**ఘాటీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది ?**

ఒక ఫిమేల్ సూపర్ స్టార్ తో కమర్షియల్ యాక్షన్ మూవీ చేయాలనేది మెయిన్ ఐడియా. కర్తవ్యం తర్వాత ఆ స్కేల్లో మళ్ళీ సినిమా రాలేదు. ఇప్పుడున్న స్టార్స్‌లో అనుష్కకి అలాంటి స్టార్డం ఉంది. క్రిష్ అనుష్కతో ఒక ప్రాజెక్టు చేయాలనుకున్నప్పుడు ఘాటి స్టార్ట్ అయింది.

**ఈ సినిమాకి ఇన్స్పిరేషన్ ఉందా?**

లేదండి. ఇది కంప్లీట్‌గా ఫిక్షనల్ స్టోరీ.

విక్రమ్ ప్రభు ఛాయిస్ ఎవరిది?

క్రిష్‌దే. తమిళ్‌లో కూడా రిలీజ్ చేస్తున్నాం కాబట్టి అక్కడ కూడా ప్లస్ అవుతుంది. **అనుష్క క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** టీజర్ ట్రైలర్ లో ఎంత ఇంటెన్సిటీ చూసారో సినిమాలో కూడా అంతే ఇంటెన్స్‌గా ఉంటుంది. ఇది ఫుల్ యాక్షన్ సినిమా. క్రిష్ మార్క్ డ్రామా ఉంటుంది. అనుష్క పెర్ఫార్మన్స్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది.

**పార్ట్ 2 వుందా?** ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదు.

**సినిమా ఫైనల్ అవుట్ చూసాక మీకు ఎలా అనిపించింది?**

మేం చాలా హ్యాపీగా ఉన్నాము. అది స్క్రీన్ మీదకి అద్భుతంగా వచ్చింది.

**సాగర్ మ్యూజిక్ గురించి?**

ఘాటి బ్యాగ్రౌండ్ స్కోరు చాలా అద్భుతంగా వచ్చింది. క్రిష్‌ఎడిటింగ్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌లో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వరు. ఘాటి కూడా అద్భుతమైన స్కేల్లో ఉంటుంది.

**కొత్తగా చేస్తున్న వెబ్ కంటెంట్ గురించి?**

అరేబియన్ కడలి సీజన్ 2 స్క్రిప్ట్ వర్క్స్ జరుగుతున్నాయి. అలాగే అమెజాన్ కి ఒక ఒరిజినల్ ఫిలిచేయబోతున్నాం. ఇంకొన్ని స్క్రిప్స్ రెడీగా ఉన్నాయి.




# 'బ్యాడ్‌గర్ల్స్' నుంచి పాట విడుదల



'బ్యాడ్ గాళ్స్' చిత్రం నుంచి 'ఇలా చూసుకుంటానే'పాటను విడుదల చేసిన రానా దగ్గుబాటి

నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్ ముఖ్య తారాగణంతో 30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న డైరెక్టర్ మున్నా ధులిపూడి దర్శకత్వంలో వస్తున్న మరో ఎంటర్టైనర్ చిత్రం బ్యాడ్ గాళ్స్‌కానీ చాలా మంచోళ్లు అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రానికి నిర్మాతలు.

అయితే ఈరోజు 'బ్యాడ్ గాళ్స్' చిత్రం నుంచి 'ఇలా చూసుకుంటానే' మెలోడీ పాటను రానా దగ్గుబాటి తన సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా విడుదల చేశారు. పాట విని అద్భుతంగా ఉంది అని కొనియాడారు.అనూప్ రూబెన్స్ సంగీతంలో విడుదల అయినా 'ఇలా చూసుకుంటానే' పాటను ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందించగా సిద్ శ్రీరామ్ పాడారు.

ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ "ఈరోజు మా 'బ్యాడ్ గాళ్స్' చిత్రంలో మొదటి పాట 'ఇలా చూసుకుంటానే'ను రానా దగ్గుబాటి విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇది అద్భుతమైన మెలోడీ పాట.

'నీలి నీలి ఆకాశం' పాట సీక్వెల్‌గా అంతకన్నా గొప్పగా ఉంటుంది. ఈ పాట అంతా జమ్మూ కాశ్మీర్, మలేషియా ప్రకృతి అందాలలో చిత్రీకరించాము. అనూప్ రూబెన్స్ అద్భుతమైన భాణీ అందిస్తే సిద్ శ్రీరామ్ తన గాత్రంతో ప్రాణం పోశారు.

'బ్యాడ్ గాళ్స్' పూర్తిగా వినోద భరిత చిత్రం. యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుంది. ప్రస్తుతానికి మా చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో చిత్రాన్ని విడుదల చేస్తాం అని తెలిపారు.

తారాగణం: అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్

సాంకేతిక బృందం: దర్శకుడు: మున్నా ధులిపూడి

బ్యానర్స్: ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్‌నిర్మాతలు: శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కె ఎమ్ కుమార్, సంగీతం: అనూప్ రూబెన్స్,లిరిక్స్: ఆస్కార్ చంద్ర బోస్, సాహిత్యం: చంద్రబోస్

సినిమాటోగ్రాఫర్: ఆర్లి గణేష్,ఎడిటర్: బొంతల నాగేశ్వరరెడ్డి .

# శ్రీ లక్ష్మీ మూవీస్ 'మదరాసి' పవర్ ఫుల్ ట్రైలర్ రిలీజ్



శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్, అనిరుధ్ రవిచందర్, శ్రీ లక్ష్మీ మూవీస్ అమరన్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత శివకార్తికేయన్ హైఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మదరాసి'తో రాబోతున్నారు. ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక వెంచర్ ఇప్పటికే టైటిల్ టీజర్ రెండు చార్ట్‌బస్టర్ సింగిల్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. నీలాగే ఇతరులను ప్రేమించు. అందరూ నీ కుటుంబమే అనుకో. అదే అన్ని రిలీజియన్స్ అందరూ దేవుళ్ళు చెప్పేది అనే హీరోయిన్ డైలాగ్ తో ట్రైలర్ ప్రారంభమౌతుంది. అక్కడి నుంచి కథ వేగంగా మలుపు తిరుగుతుంది. సిటీ వైపు ఆరు ట్రక్కుల్లో అక్రమంగా తయారు చేసిన గన్స్ బయలుదేరుతాయి. వీటిని అడ్డుకోవడానికి పోలీసులు రంగంలో దిగుతారు. అన్నింటికీ సెంట్రల్ పాయింట్‌గా వుండే శివకార్తికేయన్ పాత్ర అరుదైన మానసిక స్థితి కలిగిన వ్యక్తిగా పరిచయం కావడం, తన స్థితి ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీయడం క్యురియాసిటీని మరింత పెంచుతుంది.

తన గర్ల్‌ఫ్రెండ్‌ని రక్షించడానికి జీవితాన్నే మార్చేసే నిర్ణయం తీసుకుంటాడు. ఏఆర్ మురుగదాస్ మాస్, ఎమోషన్ కలిపిన ఒక యూనిక్ కథని ప్రజెంట్ చేశారు. సుదీప్ ఎలమోన్ కెమెరా వర్క్ గ్రాండ్ విజువల్స్ అందించింది. అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ థ్రిల్ పెంచేస్తుంది. శ్రీలక్ష్మీ మూవీస్ ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్‌గా, థియేట్రికల్ ఫీల్ ఇస్తున్నాయి. శివకార్తికేయన్ ఫెరోషియస్, ఇంటెన్స్‌గా కనిపించారు. లేయర్స్ ఉన్న క్యారెక్టర్‌ని అద్భుతంగా చేశాడు. హీరోయిన్ రుక్మిణి వసంత్ కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, పెర్ఫార్మెన్స్‌కి మంచి స్కోప్ ఉన్న పాత్రలో కనిపించింది.

విలన్‌గా విద్యుత్ జమ్వాల్ తన మెనేసింగ్ ప్రెజెన్స్‌తో కాంఫ్లిక్ట్‌ని ఎడ్జీగా మార్చాడు.పవర్‌ఫుల్, గ్రిప్పింగ్ ట్రైలర్‌తో మదరాసి పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 5న థియేటర్లలోకి రానుంది.

తారాగణం : శివకార్తికేయన్, రుక్మిణి వసంత్, విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, షబీర్ కల్లరక్కల్, విక్రాంత్.

సాంకేతిక సిబ్బంది: డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: సుదీప్ ఎలామన్ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:సుందర్‌రాజ్‌నిర్మాత: శ్రీలక్ష్మీ మూవీస్, రచన, దర్శకత్వం:ఎ.ఆర్. మురుగదాస్,

# బన్నీ,అట్లీ బ్రదర్ సెంటిమెంట్ ఫిలిమ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. కాగా ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది.

అయితే ఈ చిత్రంలోని యాక్షన్ సీన్స్ బన్నీ కెరీర్‌లో హైలైట్‌గా నిలుస్తాయని టాక్. ఇప్పుడు మరో రూమర్ వినిపిస్తోంది. సినిమాలో బన్నీ పాత్రలో చాలా వేరియేషన్స్ ఉంటాయని..

ముఖ్యంగా సెకండ్ హాఫ్ లో బన్నీ పాత్రకు సంబంధించి వచ్చే ఫ్లాష్ బ్యాక్ లోని యాక్షన్ సీన్స్ అద్భుతంగా ఉంటాయట. ఈ సీన్స్‌లో బ్రదర్ సెంట్ మెంట్ కూడా చాలా ఎమోషనల్ గా ఉంటాయని తెలుస్తోంది. ఈ వార్త నిజమైతే, బన్నీ అభిమానులకు ఈ సినిమా ఎప్పటికీ స్పెషల్‌గా నిలిచిపోతుంది.

ఇక బన్నీ కోసం అట్లీ ఓ పవర్ ఫుల్ స్క్రిప్ట్ ను పూర్తి చేశాడని తెలుస్తోంది.

మాఫియా బ్యాక్ డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ ఈ కథా నేపథ్యం సాగుతుందట. అన్నట్టు సన్ పిక్చర్స్ వారు ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.

త్వరలోనే ఈ సినిమా షూట్ ను స్టార్ట్ చేసే ప్లాన్ లో ఉన్నారు మేకర్స్. అలాగే, ఈ సినిమా కోసం అట్లీ ప్రత్యేకంగా గెస్ట్ రోల్స్ ను డిజైన్ చేస్తున్నాడట. మరి ఆ గెస్ట్ రోల్స్ కోసం అట్లీ ఎవర్ని అప్రోచ్ అవుతాడో చూడాలి.

అన్నట్టు బన్నీ పాత్రలో మూడు కోణాలు ఉంటాయని, పైగా బన్నీ నెగిటివ్ షేడ్స్‌లో కనిపిస్తాడని.. ఇలా చాలా రకాల వార్తలు వినిపించాయి.



# డిఫరెంట్ కంటెంట్‌తో అందరిని ఆకట్టుకుంటుంది




స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించిన చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ మూవీలో సత్య రాజ్, ఉదయభాను, వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రముఖ పాత్రలను పోషించారు. ఈ సినిమా ఆగస్ట్ 29న ఆడియెన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు ఇప్పటికే ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఈ మేరకు నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే.

**'త్రిబాణధారి బార్బరిక్' ప్రయాణం ఎలా మొదలైంది?..**

నేను నా వ్యాపారాలతో బిజీగా ఉండేవాడిని. ఓసారి ఈ కథను విన్నాను. మోహన్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఈ మూవీని తీయాలని ఫిక్స్ అయ్యాను.

**బార్బరిక్ కథ ఎలా ఉంటుంది?**

ఇది కొత్త రకమైన కథ. చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది. మలయాళంలో తీసినట్టుగా చాలా సహజంగా తీశాం.

**ప్రీమియర్లకు ఎలాంటి స్పందన వచ్చింది?..**

ఈ కథను మైథలాజికల్ జానర్‌ను యాడ్ చేసి చెప్పడమే కొత్తగా ఉంటుంది. వరంగల్, విజయవాడలో ప్రీమియర్లు వేశాం. అక్కడ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సినిమాను చూసిన వారిలో చాలా మంది కన్నీళ్లు పెట్టుకున్నారు. మూవీ అద్భుతంగా ఉందని అందరూ పొగిడారు. మాకు అదే చాలా సంతృప్తినిచ్చింది.

**బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడానికి కారణం ఏంటి?..**

మా ప్రొడక్షన్‌లో కంటిన్యూగా చిత్రాలు చేయాలనే ఉద్దేశంతోనే ఇండస్ట్రీకి వచ్చాను. 'త్రిబాణధారి బార్బరిక్' పాటుగా బ్యూటీ మూవీని ప్రారంభించాం. కంటెంట్‌ను నమ్మాను కాబట్టే ఈ రెండు చిత్రాలను ఎంతో నమ్మకంతో నిర్మించాను. ఈ రెండు సినిమాల్లో ఏ ఒక్క చోట కూడా బోర్ కొట్టదు. అది నా ఛాలెంజ్.

**ఈ చిత్రంలో ఆర్టిస్టుల గురించి చెప్పండి?**

సత్యరాజ్ మొదటి సిట్టింగ్‌లోనే మా కథను ఓకే చేశారు. ఇంత వరకు ఆయన పోషించనటువంటి పాత్రను ఆయన చేశారు. ఇందులోని ప్రతీ పాత్రకు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఉదయభాను కి మంచి రోల్ వచ్చింది. ఈ మూవీ తరువాత ఆమెకు ఈ సెకండ్ ఇన్నింగ్స్‌లో మరింత అద్భుతమైన పాత్రలు వస్తాయి. సత్యం రాజేష్, వశిష్ట, సాంచీ రాయ్ ఇలా అందరి పాత్రలు ఆకట్టుకుంటాయి.

**ఈ మూవీని చూసిన తరువాత మారుతి స్పందన ఏంటి?..**

మా మూవీని చూసిన తరువాత మారుతి చాలా సంతృప్తి చెందారు. చిత్ర విజయం పట్ల ఆయన ఎంతో నమ్మకంగా ఉన్నారు. మారుమూల ప్రాంతాలకు సినిమా రీచ్ అవ్వాలనే ఉద్దేశంతో వరంగల్, విజయవాడ వంటి ప్రాంతాల్లో ప్రీమియర్లు వేశాం. ప్రస్తుతానికి ఈ మూవీని తెలుగులోనే రిలీజ్ చేస్తున్నాం.

**.రిలీజ్‌మూవీని ఎందుకు వాయిదా వేశారు?**

మైత్రి వాళ్లు నైజాంలో మా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. వార్ 2, కూలీ ఆడుతున్నాయి కదా? భారీ సంఖ్యలో థియేటర్లు మనకు కావాలి కాబట్టి ఇప్పుడు వద్దులే అని ఆగస్ట్ 22 కాకుండ ఆగస్ట్ 29కి రిలీజ్ చేద్దామని వాళ్లు సలహాలు ఇచ్చారు. ఇక ఇప్పుడు మాకు కావాల్సినన్ని థియేటర్లు లభించాయి. దీంతో భారీ ఎత్తున మా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం.

## పరిమళంతో జ్ఞాపకం..



అమ్మకిస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడిగినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళనద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. అలాగే పలు రకాల సమస్యలవల్ల కుంగుబాటుకు గురయ్యేవారి. విషయంలో కూడా కౌన్సెలింగ్‌కన్నా పరిమళద్రవ్యాల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు తేల్చారు.

**ఎందుకంటే..** చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుపెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఏడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు. ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది.

# అమ్మాయిలకు ఆత్మరక్షణలో శిక్షణ

**మార్షల్ ఆర్ట్స్ పోటీలే కాదు, ప్రాక్టీస్ కష్టమే. నిత్యం ఒంటినిండా గాయాలే. వీటిలో ఒక్క క్రీడ ఆడటమే కష్టం. అలాంటిది తక్కడపల్లి ప్రతిభ మాత్రం విభిన్న క్రీడల్లో రాణిస్తోంది. తాజాగా ఆరు స్వర్ణాలు ఉన్నాయి. ఈ పాతకాల వెనకున్న శ్రమ గురించి తెలుసుకుందాం..**

కిక్ బాక్సింగ్, థాయ్ బాక్సింగ్, తైక్వాండో, వుషూ, చెస్ బాక్సింగ్, మిక్స్‌డ్ మార్షల్, సిలంబం, గ్రాప్లింగ్... ఇలా ఎనిమిది రకాల మార్షల్ ఆర్ట్స్‌లో నాకు ప్రావీణ్యం ఉంది. ఈ మధ్య కోల్‌కతాలో నిర్వహించిన ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ చెస్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్, ఏషియన్ చెస్ బాక్సింగ్ పోటీల్లో వివిధ విభాగాల్లో 6 బంగారు పతకాలు సాధించారు. త్వరలోనే సెర్బియాలో జరిగే ప్రపంచ స్థాయి పోటీల్లోనూ పాల్గొంటా.

**శక్తియుక్తులకు పరీక్ష..** ఆరున్నరేళ్ల వివిధ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొన్నాక, చెస్ బాక్సింగ్‌వైపు వచ్చా. రింగులోనే మూడు నిమిషాలు వెంటనే చెస్ ఆడి... ఆ వెంటనే గ్లవ్స్ తొడిగి అదే ప్రత్యర్థితో బాక్సింగ్ ఆడాలి.



చెస్ . బాక్సింగ్... మార్చి మార్చి కనీసం అయిదు రౌండ్లు ఆడాలి. ఎందులో ఓడినా మొత్తంగా ఓడిపోయినట్లే. ఒకే రౌండ్‌లో రెండు సార్లు, మొత్తంగా మూడుసార్లు పావుల్ని తప్పుగా కదిపిన ప్రత్యర్థి గెలిచినట్లే శారీరక, మానసిక దృఢత్వాలను పరీక్షించే కఠినమైన క్రీడ ఇది. అమ్మ చిన్నప్పుడు చెస్ నేర్పింది. పోటీల కోసం మాత్రం హైదరాబాద్‌లో కోచ్ కంది రవి దగ్గర కొన్నాళ్ళు శిక్షణ తీసుకున్నా. హైదరాబాద్ జేఎన్‌టియూ నుంచి ఎంబీఏ పూర్తి చేశా. కొన్నాళ్ల బిజినెస్ అనలిస్ట్‌గానూ పనిచేశా. నాకున్న నైపుణ్యాలతో దేశానికి పతకాలు తేవడమే కాదు, మరో రకంగానూ సమాజానికి సాయపడాలని... అమ్మాయిలకు ఆత్మరక్షణలో శిక్షణ ఇచ్చేవారు. దుండగులపైకి ఈబలంగా, వేగంగా పంచ్, కిక్‌లు ఇవ్వడం సహా తమను రక్షించుకోవడానికి పలురకాల శిక్షణని నేర్పుతున్నా. ఇప్పటివరకూ ఆరు వేలమందికి శిక్షణ ఇచ్చా. కామారెడ్డి ఏర్పాటు అన్ని కేజీబీవీల్లో ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాను.. తెలంగాణ పోలీస్ అకాడమీతోపాటు, ఐఐటీ మద్రాస్‌లోనూ శిక్షణ ఇచ్చా. మాది కామారెడ్డి జిల్లా పిట్లం. అమ్మ శ్యామల, నాన్న నర్సింగరావు ఓ పాఠశాల నడిపేవారు. చిన్నప్పట్నుంచీ పుస్తకాలతోనే దోస్తీ. పెద్దయ్యాక ఆటల్లోకి వచ్చా. మైక్‌టైసన్ వీడియోలు బాగా చూసేదాన్ని. మేరీకోమ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ సాధించి జాతీయ జెండాను పట్టుకోవడం పేపర్‌లో చూశాక బాక్సర్ అవ్వాలనుకున్నా. ఇంట్లో చెబితే ఇది అమ్మాయిల ఆట కాదన్నారు. నాకేమో 'జీవితంలో ఆ మాత్రం కిక్కు లేకుంటే ఎలా' అనిపించేది. డిగ్రీ హైదరాబాద్‌లో చదువుకుంటానని ఇంట్లో ఒప్పించా. చదువుకుంటూనే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకునేదాన్ని. పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తూ.. ఫీజులు చెల్లించేదాన్ని. మార్కులు తగ్గితే అనుమానం రావొచ్చని. ఎన్ని ఇబ్బందులు



ప్రతిభ

చదువున్నా మానేదాన్ని కాదు. నాలుగేళ్లు అలా కష్టపడ్డా. ఓసారి శిక్షణలో కాలికి తీవ్ర గాయమైంది. రెండేళ్లు విశ్రాంతి తీసుకోమన్నారు వైద్యులు. దాంతో ఇంటికి వెళ్లా. అప్పుడు తెలిసి వద్దని వారించినా, ఏడాదికే తిరిగి ప్రాక్టీసు మొదలు పెట్టా. విభిన్న యుద్ధ విద్యలు నేర్చుకోగలిగా. హార్స్ రైడింగ్ వచ్చు. షూటింగ్ ఫెన్సింగ్‌లలో శిక్షణ తీసుకుంటున్నా. ఇప్పటివరకు అంతర్జాతీయ పోటీల్లో 18 బంగారు పతకాలు సాధించా. ఎప్పటికప్పుడు ఏదోక గాయమవుతుంది. ఇవీన్న వదిలి పెళ్లి చేసుకోమంటారు. ఇంట్లో. కానీ ఇంకా సాధించాల్సింది ఉందనిపిస్తుంది. ఊళ్లో గ్రౌండ్‌లేదని కోచ్ లేరని ఆటల్లోకి రావడానికి సందేహిస్తారు. కానీ సంకల్పబలం ఉంటే అవి సమస్యలే కాదు.

## మీకు మైగ్రెయిన్ ఉందా!



చిన్నా పెద్దా తేడా లేకుండా మనలో చాలామందిని వేధించే సమస్య మైగ్రెయిన్. అయితే దాంతోపాటు రాత్రుళ్లు చెమటలు పట్టే ఇబ్బందితోనూ బాధపడుతున్నారా? అయితే జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు.

మైగ్రెయిన్, రాత్రుళ్ల విపరీతమైన చెమటలు పట్టడం.. ఈ రెండు సమస్యలు దీర్ఘకాలంగా ఉన్న మహిళల్లో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందట. అంతేకాదు అమ్మాయిల్లో మైగ్రెయిన్ ఉంటే వారిలో మెనోపాజ్ లక్షణాలు త్వరగా కనిపిస్తాయని తాజా పరిశోధనల్లో తేలింది. అయితే అందరిలోనూ ఒకేలా జరగకపోయినా, మనవంతు జాగ్రత్తలు తీసుకోవాలి. కాబట్టి పోషకాహారం తీసుకుంటూ మంచి నిద్ర, వ్యాయామం ఉండేలా చూసుకోవాలి. నిరంతరం బిపి, బ్లడ్ షుగర్, అధిక బరువు, కొలెస్ట్రాల్ స్థాయులను పరీక్షించుకోవాలి. ఇలా చేయటం వల్ల వాటి బారి నుంచి తప్పించుకునే అవకాశం పరిశోధకులు చెబుతున్నారు.

## వంటకు ఏ నూనె మేలు..

ఆరోగ్యంగా ఉండాలని మార్కెట్‌లోకి వచ్చిన అన్ని రకాల నూనెలను వాడేస్తుంటారు. కాని ఏది మేలు చేస్తుంది అనేది తెలియదు. మరి ఏది మంచిదో తెలుసుకుందామా..

* **వేరు శెనగ..** దీంట్లో విటమిన్ ఇ, మోనో శాచురేటెడ్, ఒమేగా 6 యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. కంటిచూపునూ రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది.



* **నువ్వుల నూనె..** ఇతర వాటితో పోలిస్తే ఇది ఆహారం సులువుగా జీర్ణం కావడానికి సాయపడుతుంది. ఇందులో ఫ్యాటీయాసిడ్లు ఎక్కువ. దీనిలోని యాటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కీళ్ల, వంటి నొప్పులను తగ్గిస్తాయి.
* **సన్ ఫ్లవర్ నూనె ..** దీనిలో శాచురేటెడ్ ఫ్యాటీయాసిడ్లు తక్కువ. మోనోశాచ్చురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు చాలా ఎక్కువ. కాబట్టి ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీంట్లో ఉండే యాసిడ్లు రక్తంలో కొవ్వు తగ్గేందుకు తోడ్పడతాయి.
* **ఆవ నూనె..** ఆరోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. దీంట్లో ఒమేగా 3 ఫ్యాటీయాసిడ్లు ఉంటాయి. కాలేయం చుట్టూ కొవ్వు ఏర్పడకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది.

## జుట్టు మెరవాలంటే..



కేశాలు ఆరోగ్యంగా ఎదగాలంటే ఆహారం ద్వారా అందించే పోషకాలతో పాటు హెయిర్ మాస్క్‌ల ద్వారా కూడా బయట నుంచి పోషణ అందించాలి. ఇవి అలాంటివే..

**స్ట్రాబెర్రీలతో...**

**కావాల్సినవి :** స్ట్రాబెర్రీలు–(జుట్టు పొడవుని బట్టి సరిపడినన్ని) , కొబ్బరినూనె – ఒక చెంచా, తేనె–ఒక చెంచా .

**తయారీ :...** పైన చెప్పిన పదార్థాలన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా మిక్స్ చేయాలి. తర్వాత జుట్టుకి అప్లై చేసి కాసేపు అరనివ్వాలి. గోరువెచ్చగా ఉన్న నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరి. నిగనిగలాడే కురులే కాదు. చక్కటి సువాసన కూడా వస్తుంది.

**పెరుగుతో..**



కావాల్సినవి : తేనె–అరకప్పు, పెరుగు–అరకప్పు, బాదం నూనె– ఒక చెంచా.

**తయారీ :** ఇవన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు రాసి ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత తక్కువ గాఢత ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి.

**మందారతో...**



కప్పుకి సరిపడా మందార పూల రేకుల్ని తీసుకొని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఆ మిశ్రమాన్ని మెత్తగా చేసి దానికి ఆలివ్‌నూనెని జత చేసి మాడుకి రాయాలి. గంట తర్వాత శుభ్రంగా నీటితో కడిగేయాలి. ఇలా చేస్తే కేశాలు మెత్తబడటమే కాక మెరుపును కూడా సంతరించుకుంటాయి. ఇవే కాకుండా ఇతరత్రా వివిధ రకాల హెయిర్‌మాస్క్‌లు ప్రయత్నించవచ్చు. అయితే మనకి ఏది నప్పుతుంది. అనేది సొంతంగా నిర్ణయించేసుకోకుండా సౌందర్య నిపుణుల సలహాలు తీసుకోవడం ఉత్తమం.

## ఒత్తిడి, ఆందోళన తగ్గాలంటే..




**బిర్యానీ, మసాలా కూరల్లో లవంగం, దాల్చినచెక్క, యాలకులతో పాటు స్టార్‌మొగ్గ ఇది వంటకాలకు పరిమళాన్ని ఇవ్వడమే కాదు ఆరోగ్యపరంగానూ మేలు చేస్తుంది.**

✦ స్టార్ మొగ్గలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువగా ఉన్నాయి.. జలుబు, దగ్గు, జ్వరాల నుంచి ఉపశమనం కలిగి స్తుంది. డయేరియాను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ✦ బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. ✦.అలసటను పోగొట్టి ఉత్సాహాన్ని అందిస్తుంది.✦ ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ✦మూత్రనాళాలు, చెవికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు రాకుండా నివారిస్తుంది. ✦.ఇది యాంటీ బయాటిగా పనిచేస్తుంది. ✦ ఇన్సోమ్నియాతో బాధపడుతున్నవారికి ఇది దివ్య మందులు. ఒక స్టార్మొగ్గను నానబెట్టి, దాన్ని తీసేసి ఆ నీళ్ల తాగటం వల్ల హాయిగా నిద్రపోతుంది.✦ జీర్ణప్రక్రియ సాఫీగా పనిచేస్తుంది. అరుగుదల సమస్య ఉత్పన్నం కాదు. ✦ సూప్, టీ, ఫ్రైడ్స్, కూర, సలాడ్, స్వీట్లు, బేకరీ వంటకాల్లో దీన్ని ఉపయోగిస్తారు. ✦. స్టారెమొగ్గలు కొనేటప్పుడు నాణ్యమైన రకాన్ని మాత్రమే ఎంచుకోవాలి. అలాగే మోతాదులో తీసుకోవాలి. మేలైన రకం కాకున్నా, ఎక్కువ మోతాదులో వాడినా గుర్తుంచుకోవాలి. గర్భిణీలు, శిశువుకు పాలిస్తున్న మహిళలు వీటికి దూరంగా ఉండాలి.

## ఇలా చేసి చూడండి !

తెల్ల వారింది మొదలు, నిద్రపోయే వరకూ ఎన్ని పనుల్లో కొన్ని చిట్కాలతో జీవితాన్ని సులభతరం చేసుకోవచ్చిలా! నిమ్మ, బత్తాయి నుంచి ఎక్కువ రసం తీయాలనుకుంటున్నారా... అయితే వాటిని ముందు వేడినీళ్లలో వేసి తీయండి. చల్లారాక పిండితే మెత్తగా ఉండటమే కాదు, ఎక్కువ రసం కూడా వస్తుంది. 5–10 నిమిషాలు తీరిక ఉంది... చేయడానికి పెద్ద పని

విముక్తి లేదా



అనుకుంటున్నారా? అయితే దాన్ని చెక్‌ఇట్ టైం పెట్టుకోండి. సాధారణంగా ఉపయోగించే పరికరాలను పరీక్షి ంచండి. దానివల్ల జరిగే పెద్ద ఇబ్బందిని ముందే గుర్తించినట్లవుతుంది. ప్లాస్టిక్ టబ్బు లీక్ అయినా, అంచులు విరిగినా చెత్తలో పడేస్తున్నారా? వాటిని ఎన్ని రకాలుగా పునర్వినియోగించవచ్చో తెలుసా? మట్టి నింపి గార్డెన్‌గా మార్చొచ్చు. శాండ్‌బాక్స్ మార్చి... చిన్నారులను ఫోన్‌కు దూరంగా ఉంచొచ్చు. పిల్లలు బొమ్మలతో ఆడుకున్నాక వాటిని ఈ టబ్లో పెట్టమంటే సర్దే పని తగ్గు తుంది. బట్టలు ఉతక డం, ఆరబెట్టడం, మడత బెట్టడం... వీటి నుంచి అనిపిస్తుంది. కొన్నిసార్లు! మొదటి దాని సంగతేమోగానీ, మడత పని కొంతవరకూ తగ్గించుకోవచ్చు. ఎలాగంటే... కొన్ని చీరలూ, డ్రెస్సుల్ని హ్యాంగ్‌కు తగిలించండి. పైజామాలూ, పిల్లల బట్టల్ని బాస్కెట్లలో వేయండి. నిర్విరామంగా పనిచేసినప్పుడు ఒత్తిడిగా ఉన్నా... వెంటనే ఇంటి నుంచి బయటకు, బాల్కనీలోకి లేదంటే కిటికీ తెరిచి.. దీర్ఘమైన శ్వాస తీసుకోండి. మెదడుకు అధిక మోతాదులో ఆక్సిజన్ అందితే, ఒత్తిడి నుంచి ఉపశమన అని పరిశోధనలు చెబుతున్నాయి.

## తెలుసుకుందాం..



శిశువులు పుట్టగానే తల్లి వాసనను పసిగట్టేస్తారట. ఈ సామర్థ్యమే వాళ్లకు తల్లితో అనుబంధం పెరిగేలా చేస్తుందట. అంతేకాదు, అమ్మపాలకీ, మిగతా తల్లుల పాలకీ తేడానూ గుర్తించగలరట. అమ్మ గర్భంలో ఉమ్మనీటికి ఉండే ప్రత్యేక వాసనలకు ఎక్స్‌పోజ్ అవటం కూడా దీనికి ఓ కారణమట.

## శ్రీశాంకరీ దేవి

శ్రీశాంకరీ దేవి ఆలయం దక్షిణ తీర ప్రాంతంలోని అరుదైన పుణ్య క్షేత్రాలలో ఒకటి. ఇది తమిళనాడు లోని కన్యాకుమారి సమీపంలో, త్రివేణి సంగమ తీరాన అలరారుతోంది. హిందూ సాంప్రదాయంలోని 51 శక్తిపీఠాలలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. పురాణాల ప్రకారం, దక్ష యజ్ఞాంతరం శివుడు సతీదేవి దేహభాగాలను భూలోక మంతా పరిభ్ర మింప జేశాడు. ఆ సందర్భంలో సతీదేవి నాసిక ఈ ప్రాంతంలో పడినట్లు చెబుతారు. అందువల్ల ఇక్కడ శ్రీశాంకరీ దేవిని శక్తి స్వరూపిణిగా ఆరాధిస్తారు.=ఈ దేవాలయం ప్రత్యేకతలో ముఖ్యమైనది, సముద్రపు అలల గర్జన మధ్యనూ ఇక్కడి వాతావరణం ఎల్లప్పుడూ ప్రశాంతంగా, భక్తిరసభరితంగా ఉండటమే. గర్భగృహంలోని దేవి శిలామూర్తి కరుణ, శక్తి, మహిమల సమ్మేళనంగా భక్తులను ఆశీర్వదిస్తుంది. ఆలయ గోపురం సుందరమైన శిల్పాలతో అలంకరిం చబడి, దక్షిణ భారత దేవాలయాల వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. శ్రీశాంకరీ దేవి మహా శక్తి, అఖండ కరుణా స్వరూపిణి. భక్తుల శారీరక, మాన సిక కష్టాలను తొలగించి, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని నమ్మకం. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, భయాలు, దుస్థితుల నుండి విముక్తి కలిగించడమే కాక, ఆత్మస్థైర్యం, ధైర్యం, శాంతిని ప్రసాదిస్తుంది. విద్యార్థులకు విజ్ఞానం, విజయం లభించేందుకు, దంపతులకు సంతాన సౌభాగ్యం కలగటానికి, యాత్రికులకు రక్షణ లభించేందుకు ఈ దేవి ఆశీర్వదిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. భక్తులు ఇక్కడ సముద్ర స్నానం చేసి పాప విమోచనం పొందుతారనే నమ్మకం ఉంది. శరన్నవరాత్రి, మాఘ పౌర్ణమి వంటి వేళల్లో దేశం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు ఇక్కడకు తరలివస్తారు. ఆలయ వాస్తు శైలిలోని ప్రతీ భాగం శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనం. గోపురాలపై చెక్కిన దేవతా విగ్రహాలు అద్భుతంగా ఉంటాయి. శ్రీశాంకరీ దేవి ఆలయం ఆధ్యాత్మిక శక్తి, పౌరాణిక ప్రాముఖ్యత, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనం. సముద్రతీరాన గర్వంగా నిలిచిన ఈ శక్తిపీఠం భక్తులకు విశ్వాసం, భద్రత, ఆత్మశాంతి ప్రసాదిస్తుంది. ఇది కేవలం ఒక ఆలయం మాత్రమే కాదు, భక్తుల హృదయాల్లో శాశ్వతంగా నిలిచే ఆధ్యాత్మిక అనుభూతి.

ఆధ్యాత్మికం

- సి.హెచ్.ప్రతాప్

## యుక్త వయసు నుంచీ..

**కొంత మంది పిల్లలు కాలేజీ నుంచి వచ్చిన వేంటనేకనీసం ముఖం కడగరు. ఈ అలవాటు మానుకోమని చెప్పినా వినదు. కానీ యుక్త వయసులో చర్మసంరక్షణపై శ్రద్ధ వహిస్తేనే.. భవిష్యత్తులో అందంగా, ఆరోగ్యంగా ఉండొచ్చు. ఇందుకోసం వారికెలా అవగాహన కల్పించాలంటే..**



◆. ఎదుగుతోన్న పిల్లల్లో హార్మోన్ల హెచ్చు తగ్గులు సహజం. ఈ మార్పునకు చదువుల ఒత్తిడి తోడైతే చర్మం ప్రభావితమవుతుంది. దీంతో మొటిమలు, బ్లాక్, వైట్ హెడ్స్ వంటివి మొదలవుతాయి. ప్రాథమిక దశలోనే వీటిని నిరోధించకపోతే అది శాశ్వత సమస్యగా మారొచ్చు. ఈ ఇబ్బందిని దాటేయాలంటే.. ఒత్తిడి తగ్గించుకోవడం, పరిశుభ్రత పాటించడం, ఆరోగ్యకరమైన ఆహారపుటవాట్లు చేసుకోవడం తప్పనిసరని వారికి వివరించండి. క్రమంగా దాన్ని పాటిస్తారు.

◆స్కూల్, కాలేజీ నుంచి వచ్చిన వెంటనే స్నానం చేయమనాలి. లేదంటే ఉదయం నుంచీ ముఖంపై పేరుకున్న మురికీ, చెమట వల్ల చర్మం ఎలా ప్రభావితమవుతుందో చెప్పాలి. యుక్తవయసుకొచ్చేసరికి వారిది ఎలాంటి చర్మతత్త్వమో అర్థమవుతుంది. దానికి అనుగుణంగా సబ్బు లేదా ఫేస్‌వాష్‌ను ఎంపిక చేసిస్తే సరి. చర్మం ఆరోగ్యకరంగా ఉంటుంది.

◆. ఈ రోజుల్లో రసాయనాల్లేని, గాఢత తక్కువ క్లెన్సర్స్ లభ్యమవుతున్నాయినప్పుడు. ఉదయాన్నే ముఖం మైల్డ్ క్లెన్సర్‌తో శుభ్రపరుచుకోమనండి. ఇవి చర్మరంధ్రాల్లో మురికిని దూరం చేస్తుంది. ముఖం కడిగాక తడిగా ఉన్నప్పుడే మాయిశ్చరైజర్, ఆరాక సన్‌స్క్రీన్ రాయించాలి. ఎండ, దుమ్ము ప్రభావం పడకుండా ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. రాత్రి నిద్రకు ముందు ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాసే అలవాటు చేయాలి.

◆ టీనేజీ వయసులో అమ్మాయిలకు మేకప్‌పై మోజు ఉంటుంది. మితిమీరి ప్రయత్నిస్తే వాటిల్లో రసాయనాలు.. చర్మానికి హాని కలిగిస్తాయన్న విషయం వివరించండి. సేంద్రియ ఉత్పత్తులు ఎంపిక, సహజ పదార్థాల వినియోగం.. తెలిసేలా చేయండి. వారు దాన్ని కొనసాగిస్తారు.

◆ వారానికి రెండు లేదా మూడుసార్లు తలస్నానం చేస్తే చుండ్రు రాదని చెప్పాలి. రోజులో కనీసం రెండు లీటర్ల నీటిని తాగడం, పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం అలవాటు చేస్తే చాలు. వారి ఆరోగ్యంతోపాటు యుక్తవయసులో ఎదురయ్యే చర్మ సమస్యలకూ.. చెక్ పెట్టొచ్చు.

మహిళల ఆర్చరీ వరల్డ్ టోర్నీ..

# ప్రపంచ ఛాంపియన్‌గా శార్వరి



**న్యూఢిల్లీ:** వరల్డ్ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో భారత్‌కు చెందిన శార్వరి షెండే ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. కెనడాలోని విన్నిపెగ్‌లో సోమవారం జరిగిన అండర్ 18 మహిళల వ్యక్తిగత రికర్వ్ విభాగంగా శార్వరి బంగారు పతకాన్ని గెలుచుకుంది. దక్షిణ కొరియాకు చెందిన కిమ్ యెవాన్‌తో తీవ్రంగా పోరాడిన శార్వరి ఫైనల్లో 6-5 తేడాతో గట్టి పోటీని ఎదుర్కొని ఛాంపియన్‌షిప్ సాధించింది. 16 ఏళ్ల శార్వరి మొదటి మూడు సెట్లలో రెండింటిని గెలుచుకుని, మరొక సెట్‌ను సమం చేసి ఫైనల్‌లో 41-తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే, కిమ్ తరువాతి రెండింటినీ గెలిచి స్కోర్‌లను సమం చేయడానికి మరియు షూట్‌ఆఫ్ చేయడానికి పోరాడింది. దక్షి ణ కొరియా ఆర్చర్ షూట్‌ఆఫ్‌లో తడబడి తొమ్మిది పరుగులు చేసింది. అయితే శార్వరి మ్యాచ్‌ను ముగించాల్సిన ఒత్తిడితో అద్భుత ప్రదర్శన చేసి 10 పరుగులు చేసి ఉత్కంఠభరితమైన ఫైనల్‌ను గెలుచుకుంది. దీంతో ప్రస్తుతం జరుగుతున్న 2025 ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం గెలుచుకున్న రెండవ భారతీయ మహిళగా శార్వరి గుర్తింపు పొందింది. అంతకు ముందు రోజు తనపర్తి చికిత అండర్ 21 విభాగంలో మహిళల కాంపౌండ్ వ్యక్తిగత స్వర్ణాన్ని గెలుచుకుంది.



బుచ్చిబాబు క్రికెట్ టోర్నీలో..

# హైదరాబాద్ రెండో విజయం

**జార్ఖండ్ 2 వికెట్లు తేడాతో చిత్తు**

**న్యూఢిల్లీ:** ఆలిండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ హైదరాబాద్ జట్టు వరుసగా రెండో విజయం సాధించింది. జార్ఖండ్‌తో జరిగిన మూడు రోజుల మ్యాచ్‌లో భాగంగా సోమవారం హైదరాబాద్ 2 వికెట్లు తేడాతో గెలిచింది. జార్ఖండ్ నిర్దేశించిన 84 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన హైదరాబాద్ 22.3 ఓవర్లలో 8 వికెట్లు కోలోనఊపయి 89 పరుగులు చేసింది. స్కోరు 83 వద్ద అనికేత్ సిక్స్ కొట్టి హైదరాబాద్ విజయాన్ని ఖరారు చేశాడు. జార్ఖండ్ తొలి ఇన్నింగ్స్‌లో 89.3 ఓవర్లలో 283 పరుగులకు ఆలౌట్ అయింది. హైదరాబాద్ బౌలర్లు తనయ్ త్యాగరాజన్ (4/75), రోహిత్ రాయుడు (4/69) రాణించారు. అనంతరం హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 82.4 ఓవర్లలో 330 పరుగులకు ఆలౌటై 47 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. నితీశ్ (106, 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ చేయగా, రాహుల్ రాధేశ్ (70, 6 ఫోర్లు, 1 సిక్స్), వరుణ్ (65, 3 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీలు సాధించారు. 47 పరుగులతో వెనుకబడి రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన జార్ఖండ్ 25.3 ఓవర్లలో 130 పరుగులకు కుప్పకూలింది. హైదరాబాద్ బౌలర్లు తనయ్ త్యాగరాజన్ (4/74), అనికేత్ (3/25) ఆకట్టుకున్నారు. 84 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ ఒక దశలో 61 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా సాగింది. అయితే రోహిత్ రాయుడు (31 బంతుల్లో 18 నాటౌట్, 1 సిక్స్), అనికేత్ (13 బంతుల్లో 12 నాటౌట్, 1 సిక్స్) 9 వికెట్‌కు 28 పరుగులు జోడించి హైదరాబాద్ జట్టును విజయతీరానికి చేర్చారు.

కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# ప్రీతి, ధర్మ జ్యోతి, మీరాకి స్వర్ణాలు





**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభ రోజున భారత్ ఖాతాలో మూడు బంగారు పతకాలు జమఅయ్యాయి. భారత వెయిట్ లిఫ్టర్లు మంచి ప్రదర్శన కనబరిచి సత్తా చాటారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న 30వ కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ తొలి రోజు సోమవారం భారత్ వెయిట్ లిఫ్టర్లు స్వర్ణ పతకాలను సాధించారు. మహిళల 44-48 కిలోల విభాగంలో ప్రీతిస్మిత భోయ్ స్నాచ్‌లో 63 కిలోలు మరియు క్లీన్ అండ్ జెర్క్‌లో 87 కిలోలు ఎత్తి మొత్తం 150 కిలోలతో ముగించింది. మాజీ ప్రపంచ ఛాంపియన్ మీరాబాయి చాను స్నాచ్‌లో 84 కిలోలు మరియు క్లీన్ అండ్ జెర్క్‌లో 109 కిలోలు ఎత్తి మొత్తం 193 కిలోలు ఎత్తి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లలో మీరాబాయి చానుకి ఇది ఐదవ పతకం. ఆమె గతంలో 2013, 2017, 2019 ఎడిషన్లలో బంగారు పతకాలు, 2015లో రజతం గెలుచుకుంది. అలాగే పురుషుల 56-60 కిలోల విభాగంలో ధర్మజ్యోతి దేవఘూరియా స్నాచ్‌లో 97 కిలోలు మరియు క్లీన్ అండ్ జెర్క్‌లో 127 మొత్తం 224 కిలోలతో ముగించి భారత్‌కు రోజులో రెండవ స్వర్ణ పతకాన్ని అందించాడు. ఒలింపిక్ పతక విజేత వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను సోమవారం జరిగిన కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 48 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి, తిరిగి పోటీలకు శ్రీకారం చుట్టింది.






సౌతాఫ్రికా టి20 లీగ్‌కు

# భారత్ ప్లేయర్ల క్యూ

## వేలానికి 13 మంది రెడీ

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా లీగ్ ఆడేందుకు భారత ఆటగాళ్లు ఆసక్తి చూపుతూ క్యూ కడుతున్నారు. సౌతాఫ్రికా టీ20 లీగ్ నాలుగో ఎడిషన్‌కు ముందు నిర్వహించనున్న వేలానికి మొత్తం 13 మంది భారత ఆటగాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్, ముంబై ఇండియన్స్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా సైతం ఉన్నాడు. అంతేకాకుండా సిద్దార్థ్ కౌల్, అంకిత్ రాజ్‌పుత్‌లు సైతం వేలంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

ఢిల్లీకి చెందిన అనురీత్ సింగ్ కతూరియా, పంజాబ్‌కు చెందిన సరుల్ కన్వర్, గుజరాత్‌కు చెందిన మహేశ్ అహిర్, రాజస్థాన్‌కు చెందిన నిఖిల్ జగా, యూపీకి చెందిన ఇమ్రాన్ ఖాన్, అతుల్ యాదవ్, తమిళనాడుకు చెందిన కేఎస్ నవీన్, రాష్ట్రాల పేర్లు పొందుపరచని అన్సారీ మరూఫ్, మొహమ్మద్ ఫైద్, వెంకటేశ్ గాలిపెల్లి లు సౌతాఫ్రికా టీ20 లీగ్ 2025 వేలంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరంతా తమ బేస్ ప్రైజ్‌ను రూ.10లక్షలుగా నిర్ణయించుకున్నారు. చావ్లా తన బేస్ ప్రైస్‌ను రూ.50లక్షలుగా నమోదు చేసుకున్నాడు. సెప్టెంబర్ 9న సౌతాఫ్రికా టీ2025 వేలం జోహన్నెస్‌బర్గ్‌లో జరగనుంది. మొత్తం 784 మంది ఆటగాళ్లు వేలంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పాకిస్థాన్ నుంచి 40 మంది, ఇంగ్లాండ్ నుంచి 150 మంది ఆటగాళ్లు వేలంలో నమోదు చేసుకున్నారు. ఆరు ఫ్రాంఛైజీల వద్ద 7.4 మిలియన్ల యూఎస్ డాలర్ల (భారత్ కరెన్సీ ప్రకారం 646 కోట్ల 73 లక్షల రూపాయలు) పర్స్ ఉంది.

వేలంలో ఫ్రాంఛైజీలు అన్నీ కలిపి 84 మంది ఆటగాళ్లను మాత్రమే తీసుకునే అవకాశం ఉంది. అయితే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) నిబంధనల ప్రకారం దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లు ఎవ్వరూ కూడా విదేశీ లీగుల్లో ఆడకూడదు. అంతేకాకుండా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పడంతో పాటు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)తోనూ అనుబంధం పూర్తిగా తెంచుకోవాలి. అంటే ఒక్కసారి ఎవరైనా భారత ప్లేయర్ విదేశీ లీగ్ ఆడితే అతడు భారత జట్టుతో పాటు ఐపీఎల్ ఆడే అర్హతను కోల్పోతాడని బీసీసీఐ స్పష్టంగా పేర్కొంది. దీంతో వీరంతా భారత్ తరపున క్రికెట్ ఆడే అవకాశాన్ని కోల్పోనున్నారు.

అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్..

# మురళి, రవీనా, రోహిత్ స్వర్ణం





**న్యూఢిల్లీ:** అంతర్‌రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీశంకర్ మురళి, రోహిత్ యాదవ్, రవినా గయాక్వాడ్‌లు స్వర్ణ పతకాలు సాధించారు. జాతీయ అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌ల చివరి రోజున ఒలింపియన్ లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్ 8.06 మీటర్ల దూరం దూకి స్వర్ణం సాధించాడు. ఈ ప్రయత్నంతో, శ్రీశంకర్ ఇప్పుడు రోడ్ టు వరల్డ్ ఛాంపియన్‌షిప్ స్టాండింగ్స్‌లో టాప్ 36లోకి ప్రవేశించాడు, గ్లోబల్ ఈవెంట్‌కు అర్హత స్థానాన్ని సంపాదించడానికి దగ్గరగా ఉన్నాడు. ఇక పురుషుల జావెలిన్ త్రో ఫైనల్స్‌లో అత్యంత ఉత్కంఠభరితమైన పోటీలో రోహిత్ యాదవ్ 83.65 మీటర్ల వ్యక్తిగత ప్రయత్నంతో ఉత్తమ ప్రదర్శన చేయడంతో స్వర్ణం సాధించాడు. తన చివరి ప్రయత్నంలో 83.20 మీటర్లు నమోదు చేసిన సచిన్ యాదవ్‌ను ఓడించాడు. పరుగులో మహారాష్ట్రకు చెందిన రవినా గయాక్వాడ్ మహిళల 10,000 మీటర్ల పరుగును 35:09.57 సెకన్లలో గెలుచుకోవడం ద్వారా తొలి స్వర్ణం సాధించింది. ఉత్తరాఖండ్‌కు చెందిన అంకిత మహిళల 3000 మీటర్ల పరుగును 9:44.83 సెకన్లతో దూసుకెళ్లగా, హర్యానాకు చెందిన బాల్కిషన్ పురుషుల టైటిల్‌ను కైవసం చేసుకుంది. రిలేలు నాటకీయత మరియు వేగంతో సాయంత్రం ముగిసింది. మహిళల 4+400 మీటర్లలో, కర్ణాటక, పంజాబ్, తమిళనాడులను ఓడించి ముగింపును అందించింది.



# టెక్ ఏఐకి భారత్ అద్భుత మార్కెట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** టెక్నాలజీ, కృత్రిమ మేధ (ఏఐ)కు భారత్ అద్భుతమైన మార్కెట్ అని మైక్రోసాఫ్ట్ ఇండియా భావిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఏడాది లేదా ఏడాదిన్నరలో నూటికి 82 కంపెనీలు తమ ఉద్యోగులకు ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమవుతుంటే, భారత్‌లో మాత్రం 93 శాతం కంపెనీలు ఇందుకు సిద్ధంగా ఉన్నట్టు సంస్థ ప్రెసిడెంట్ పునీత్ చందోక్ చెప్పారు. ఈ గిరాకీని తట్టుకునేందుకు పెద్దసంఖ్యలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, అప్లికేషన్స్ ఇంజనీర్లు అవసరమవుతారన్నారు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ కోడింగ్‌లో 30 శాతం ఏఐ ద్వారానే రాస్తున్నట్టు తెలిపారు. భారత్‌లో తమ వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉన్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐలో 300 కోట్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్టు తెలిపారు. ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయాలను చందోక్ తోసిపుచ్చారు. కొన్ని ఉద్యోగాలు పోయినా, ఏఐ ఆర్కెస్ట్రేటర్, ఏఐ ఏజెంట్ మేనేజర్, ఏజెంట్ బాస్, ప్రాంప్ట్ ఇంజనీర్ వంటి అనేక కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయన్నారు. అయితే ఇందుకు అవసరమైన పూర్తి స్థాయి ఏఐ నైపుణ్యాలను యువత అలవర్చుకోక తప్పదన్నారు. ట్రంప్ టారిఫల ప్రభావంపై అడిగిన ప్రశ్నకు మాత్రం చందోక్ నేరుగా సమాధానం ఇవ్వలేదు. అయితే ఆర్థిక సంబంధాలు ప్రపంచ పురోగతికి దోహదం చేస్తాయన్నారు. ఐదేళ్లలో భారత్‌లో కోటి మందికి ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వాలనే లక్ష్యానికి మైక్రోసాఫ్ట్ ఇండియా కట్టుబడి ఉన్నట్టు తెలిపారు.

# గేమింగ్ పేరుతో భారీ నష్టం

## యేడాదిలో రూ.20 వేల కోట్లు నష్టపోయిన 45 కోట్ల ఇండియన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** దేశంలో ఆన్‌లైన్ గేమింగ్ విపరీతంగా పెరిగిపోయింది. ఇదే సమయంలో గేమింగ్ గురించి షాకింగ్ నివేదిక వెలుగులోకి వచ్చింది. దాదాపు 45 కోట్ల మంది భారతీయులు ఏటా రూ.20 లక్షల కోట్లు రియల్ మనీ గేమ్స్ ద్వారా పోగొట్టుకుంటున్నారని ప్రభుత్వం అంచనా వేసింది. గేమ్ ఆడితే టైమ్ పాస్ అవుతుందని చాలా మంది యువత రియల్ మనీ గేమ్స్ ఆడారు. కానీ ఇది కేవలం ఆట మాత్రమే కాదని, వాస్తవంగా ఇదొక ఫైనాన్షియల్ ట్రాప్ అని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల గవర్నమెంట్ అంచనాల ప్రకారం, దేశంలో దాదాపు 45 కోట్ల మంది భారతీయులు రియల్ మనీ గేమింగ్ ద్వారా ఏడాదికి రూ.20 వేల కోట్లు నష్టపోయారు. ఈ భారీ నష్టాలు వాటి వెనక ఉన్న విషాద సంఘటనలు చూసిన ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 2025లో ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్ చట్టంగా మారింది. ఈ చట్టం హానికరమైన రియల్‌మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ, ఇ-స్పోర్ట్స్, విద్య పరమైన గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లను ప్రోత్సహిస్తోంది. లక్ష్యం ఏంటంటే, కుటుంబాలను ఆర్థిక సంక్షోభం, బానిసత్వం నుంచి కాపాడడం, అదే సమయంలో గేమింగ్ రంగంలో ఉద్యోగాలు, పెట్టుబడులు, గ్లోబల్ ఇ-స్పోర్ట్స్ మ్యాప్‌లో భారత్‌ను నిలబెట్టడం.కాగా, ఈ గేమింగ్ నష్టాల వెనక యువత అప్పుల్లో కూరుకుపోవడం, కుటుంబాలు నాశనం కావడం, కొన్ని చోట్ల ఆత్మహత్యలు కూడా జరిగాయి. కర్ణాటకలో గత మూడేళ్లలో 18 మంది ఆన్‌లైన్ మనీ గేమ్స్ వల్ల ఆత్మహత్య చేసుకున్నారు. మైసూరులో ఒక కుటుంబం రూ.80 లక్షలు పోగొట్టుకుని ముగ్గురూ ఆత్మహత్య చేసుకున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్‌లలోనూ ఇలాంటి ఘటనలు నమోదయ్యాయి. ఈ సమస్య ఎంత విస్తృతంగా ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.



అయితే, గేమింగ్ రంగంలో అంతా చెడు కాదు. ఇ-స్పోర్ట్స్ ఒక అద్భుతమైన అవకాశంగా మారుతోంది. ఇప్పటికే ఈ రంగం 1.5 లక్షల డైరెక్ట్ ఉద్యోగాలను సృష్టించింది. 2030 నాటికి ఈ సంఖ్య రెట్టింపు అవుతుందని అంచనా. ప్రతి డైరెక్ట్ ఉద్యోగానికి, లాజిస్టిక్స్, కంటెంట్, ఎనలిటిక్స్‌లో మరో రెండు మూడు ఉద్యోగాలు వస్తున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, దాదాపు 40 గేమర్స్ టైర్2, టైర్3 నగరాల నుంచి వస్తున్నారు. అంటే, గేమింగ్ అవకాశాలు మెట్రోలకు మాత్రమే పరిమితం కాకుండా, చిన్న పట్టణాలకూ విస్తరిస్తున్నాయి. ఈ కొత్త చట్టం గ్యాంబ్లింగ్ రకం మనీ గేమ్స్‌ను, నిజమైన స్కిల్-బేస్డ్ ఇ-స్పోర్ట్స్‌ను స్పష్టంగా వేరు చేస్తుంది. ఈ చట్టం రూపొందించడానికి ప్రభుత్వం మంత్రిత్వ శాఖలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, బ్యాంకులు, తల్లిదండ్రులు, గేమింగ్ ఇండస్ట్రీతో సుదీర్ఘ సంప్రదింపులు జరిపింది. ఈ చట్టం హానికరమైన గేమ్స్‌ను నియంత్రిస్తూ, నిజమైన గేమింగ్ ఔత్సాహికులకు మద్దతు ఇస్తుంది.



ఫార్మా ఎగుమతుల్లో

# 5శాతం వృద్ధి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** అనిశ్చిత పరిస్థితుల్లోనూ భారత ఫార్మా ఎగుమతులు పెరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో భారత్ నుంచి 757 కోట్ల డాలర్ల (సుమారు రూ.65,860 కోట్లు) విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 5.21 శాతం ఎక్కువగా నమోదైంది. ఫార్ములేషన్లు, బయోలాజిక్స్ విభాగాలు ఎగుమతులు పెరిగేందుకు బాగా దోహదం చేశాయి. కాగా ఇదే కాలంలో విదేశాల నుంచి మన దేశానికి దిగుమతయ్యే ఫార్మా ఉత్పత్తులు 4.21 శాతం పెరిగి 78.6 కోట్ల డాలర్లకు చేరినట్టు ఫార్మెగ్జిల్ చైర్మన్ నమిత్ జోషి చెప్పారు. జూన్ త్రైమాసికంలో భారత్‌కు దిగుమతైన ఫార్మా ఉత్పత్తుల్లో 46 శాతం బల్క్ డ్రగ్స్, ఇంటర్మీడియరీలు ఉన్నాయి. అమెరికా మార్కెట్లో ధరల ఒత్తిడి, టారిఫ్ సమస్యలు ఉన్నా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగతా త్రైమాసికాల్లోనూ ఎగుమతుల వృద్ధి రేటు కొనసాగుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) లో భారత్ నుంచి 3,047 కోట్ల డాలర్ల (సుమారు రూ.2.65 లక్షల కోట్లు) విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 9.39 శాతం ఎక్కువగా నమోదైంది.

# లాభాలతో ముగిసిన సూచీలు

## సెన్సెక్స్ 300 పాయింట్లు జంప్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, ఐటీ షేర్లపై మదుపర్లు ఆసక్తి కారణంగా దేశీయ సూచీలు లాభాలను ఆర్జించాయి. అయితే బ్యాంకింగ్ రంగం మాత్రం స్వల్ప నష్టాలను నమోదు చేసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత ఉంటుందని అంచనాలు వెలువడడం సూచీలకు సానుకూలంగా మారింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి గత శుక్రవారం ముగింపు (81, 306)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 200 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 500 పాయింట్లు ఎగబాకి 81, 799 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. అయితే చివర్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగారు. దీంతో చివరకు సెన్సెక్స్ 329 పాయింట్ల లాభంతో 81, 635 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 97 పాయింట్ల లాభంతో 24, 9673 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో వొడాఫోన్ ఐడియా, జుబిలెంట్ ఫుడ్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, జైడుస్ లైఫ్, ఇన్ఫోసిస్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఏంజెల్ వన్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, సీడీఎస్ఎల్, ఫోర్టిస్ హెల్త్, మ్యాన్‌కైండ్ ఫార్మా షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 71 పాయింట్లు అర్జించింది. బ్యాంక్ నిఫ్టీ 10 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రూ.87.58గా ఉంది.

# 19 నుంచి విజయవాడలో నారెడ్కో ప్రాపర్టీ ఫెస్టివల్

## 60కి పైగా హౌసింగ్ ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ సంస్థలు పాల్గొంటున్న మెగాషో

**విజయవాడ, ఆగస్టు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నారెడ్కో సెంట్రల్ జోన్ 11వ అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్‌ను విజయవాడసి ఏ కన్వెన్షన్‌లో సెప్టెంబర్ 19 నుండి 21 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. సోమవారం నగరంలోని మాలక్ష్మి ఛాంబర్స్‌లో నిర్వహించిన మీడియాకు సమావేశంలో వివరాలను ప్రకటించారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రాపర్టీ ఎక్స్‌పో గృహ కొనుగోలుదారులు, స్థిరాస్తి వ్యాపార రంగానికి చెందిన వారికి సంయుక్త వేదికగా నిలవనుంది. ఈ ఫెస్టివల్‌లో 60కుపైగా ఎగ్జిబిటర్స్ పాల్గొనబోతున్నారు. వీరిలో విశ్వసనీయ రియల్ ఎస్టేట్ డెవలపర్లు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు, ఇంటీరియర్స్, బిల్డింగ్ మెటీరియల్ బ్రాండ్లు, ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెంట్లు, బ్యాంకులు ఇతర అనుబంధ సేవల విభాగాలు ఉంటాయి. ఈ ఎక్స్‌పో ద్వారా విజయవాడ, ప్రజా రాజధాని అమరావతి పరిసర ప్రాంత ప్రజలు తమ బడ్జెట్‌కు అనుగుణంగా అన్ని రకాల ఆమోదం పొందిన రెసిడెన్షియల్ ప్రాజెక్టులను సరిచూసుకుని ఎంచుకునే అవకాశం ఉంది. బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ భాగస్వాములతో నేరుగా చర్చించి తక్షణ సలహాలు పొందవచ్చు. ఇంటీరియర్ సొల్యూషన్స్, హోమ్ ఇంప్రూవ్‌మెంట్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉండనుండగా, నగర వాసులు తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకోవచ్చు. ఈ సందర్భంగా నారెడ్కో సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ మాట్లాడుతూ నారెడ్కో 11వ అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ ద్వారా పారదర్శకత, ప్రాక్టికల్ ఫైనాన్స్ సపోర్ట్ ఆలంబనగా గృహ కొనుగోలుదారులను క్రమబద్ధమైన మార్గదర్శకత్వం అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. విశ్వసనీయ డెవలపర్లు, స్పష్టమైన ప్రాజెక్ట్ ఆప్షన్లు, తక్షణ ఫైనాన్షియల్ సహాయం అన్నింటినీ ఒకే గొడుగు కిందకి తీసుకురావటం ప్రాపర్టీ షో ప్రత్యేకత అన్నారు. విజయవాడఅమరావతి రియల్ ఎస్టేట్ రంగం తదుపరి వృద్ధి దశలోకి అడుగిడుతోందని, ప్రజలు ధైర్యంగా, తగిన సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఇది సరైన సమయం అని సందీప్ మండవ పేర్కొన్నారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పరుచూరి మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పాలసీ స్పష్టత, మౌలిక వసతుల అభివృద్ధి తద్వారా ప్రాజెక్టుల సమయానుకూల నిర్మాణంతో కొనుగోలుదారుల నమ్మకానికి అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. టైటిల్ స్పాన్సర్ ఎస్ఎల్వి డెవలపర్స్ చైర్మన్ పెన్మత్స శ్రీనివాస రాజు మాట్లాడుతూ హోమ్ బయ్యర్స్‌కు నేరుగా సేవలందించే ఈ ఈవెంట్‌లో భాగస్వామ్యం కావటం గర్వంగా ఉందని, మా ప్రీమియమ్ కమ్యూనిటీలను ఈ ఫెస్టివల్‌లో ప్రదర్శించి, ప్రత్యేక మార్గదర్శకతను అందిస్తామని తెలిపారు. నారెడ్కో సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ హరి ప్రసాద్ వేదిక వద్ద ఉండే వినియోగదారులకు అందుబాటులో ఉండే సౌకర్యాలను వివరించారు. ఇందులో ప్రాజెక్ట్ జోన్లు, బ్యాంకులు, ఫైనాన్షియర్ డెస్క్‌లు, ఇంటీరియర్స్ ఎగ్జిబిషన్, కొనుగోలు దారుల సలహా కౌంటర్లు, రిజిస్ట్రేషన్ వంటి సదుపాయాలు ఉంటాయన్నారు. ప్రాపర్టీ షోకు ఉచిత ప్రవేశం కల్పించామని, కన్వెన్షన్ వద్ద తక్షణ రిజిస్ట్రేషన్ సదుపాయం అందుబాటులో ఉందని నిర్వాహకులు ప్రకటించారు. కార్యక్రమంలో నారెడ్కో రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.